నమస్తే తెలంగాణ

వాతావరణం
గరిష్ఠం 31°
కనిష్ఠం 16°

నాగర్‌కర్నూల్

బుధవారం 3, జనవరి 2018 | ntnews.com | ntngkl.com | పేజీలు : 16



పనులను.. వేగవంతం చేయాలి

- శ్రీవారి సముద్రం కట్టపై జాతి నేతల విగ్రహాల ఏర్పాటుకు చర్యలు తీసుకోవాలి
- స్వామి వారి బ్రహ్మోత్సవాల్లోపు ఏర్పాట్లు పూర్తి చేయాలి
- మంత్రి జూపల్లి కృష్ణారావు ఆదేశం

16

సింగవట్నం గ్రామంలోని శ్రీవారి సముద్రం రిజర్వాయర్‌ను మినీ ట్యాంక్‌బండ్‌గా తీర్చిదిద్దేందుకు అన్ని విధాలుగా చర్యలు తీసుకోవాలని పంచాయతీరాజ్ శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు ఆదేశించారు. మంగళ వారం కొల్లాపూర్ మండలం సింగవట్నం శ్రీవారి సముద్రాన్ని ఆయన పరిశీలించారు. నిర్మాణ పనులకు సంబంధించి తీసుకోవాల్సిన వివిధ మార్పుల గురించి మంత్రి అధికారులకు సూచనలు చేశారు.

- కొల్లాపూర్‌టౌన్



సింగవట్నంలో పర్యాటక రంగ అభివృద్ధి పనులను పరిశీలిస్తున్న మంత్రి జూపల్లి



ఇంటి వద్దకే.. వైద్యం

- ఏఎన్‌ఎంలకు ద్విచక్ర వాహనాలు
- 'రెక్కలు' పథకం ద్వారా పంపిణీ
- ఉత్తర్వులు జారీ చేసిన వైద్య,ఆరోగ్యశాఖ కమిషనర్
- ఒక్కొక్కరికీ రూ.10వేల సబ్సిడీ
- జిల్లా వ్యాప్తంగా 178 సబ్‌సెంటర్లు
- 202 మంది ఏఎన్‌ఎంలకు లబ్ధి
- ఈ నెలలో వాహనాలు పంపిణీకి శ్రీకారం
- గ్రామీణ ప్రాంతాల్లో మెరుగుపడనున్న వైద్య సేవలు

సెంటర్ స్ప్రెడ్ లో..

గ్రామీణ ప్రాంతాల్లో ప్రజలకు మరింత మెరుగైన వైద్య సేవలందించేందుకు ప్రభుత్వం చర్యలు తీసుకుంటోంది. ఇప్పటికే దవాఖానల స్థాయిని పెంచడంతోపాటు కేసీఆర్ కిట్‌తో ప్రభుత్వ దవాఖానల్లో ప్రసవాల సంఖ్య పెరిగింది. ప్రభుత్వం మరో అడుగు ముందుకేసి ప్రజలకు తక్షణ వైద్య సేవల నిమిత్తం ఏఎన్‌ఎంలకు ద్విచక్ర వాహనాలు అందివ్వనుంది. 'రెక్కలు' అనే పేరుతో కొత్త పథకానికి శ్రీకారం చుట్టింది. ఈ పథకం కింద రూ.10వేల సబ్సిడీతో వాహనాలు అందించనుంది. అత్యవసర సమయాల్లో ఏఎన్‌ఎం లు గ్రామీణ ప్రాంతాలకు సకాలంలో చేరుకోలేని పరిస్థితులను అధిగమించేందుకు కొత్త పథకానికి రూపకల్పన చేసింది. జిల్లాలో 178 సబ్‌సెంటర్లు ఉండగా, 202 మంది ఏఎన్‌ఎంలు పనిచేస్తున్నారు. వారందరికి వాహనాలు అందించేందుకు జిల్లా వైద్య,ఆరోగ్య శాఖ నుంచి దరఖాస్తులు తీసుకున్నారు. ఇదే నెలలో వాహనాలు పంపిణీ చేసేందుకు అధికారులు చర్యలు తీసుకుంటున్నారు.

- అచ్చంపేట, నమస్తే తెలంగాణ



అన్నదాతల.. ఆనందం

- సాగుకు 24 గంటల విద్యుత్
- నూతన సంవత్సర కానుకగా ప్రభుత్వ ప్రకటన
- విజయవంతంగా కొనసాగుతున్న సరఫరా
- అన్నదాతల జీవితాల్లో వెలుగులు నింపిన సీఎం కేసీఆర్
- హర్షం వ్యక్తం చేస్తున్న రైతన్నలు

14

" కరెంటు ఎప్పుడొస్తదో.. ఎప్పుడు పోతదో తెల్వని పరిస్థితి ఉండేది.. కండ్లు కాయలు కాయంగా తెల్లార్లు చేనుకాడనే కంటికి కునుకు లేకుండా కాపలా కాసేటోళ్లం.. ఒకయాలా కరెంటు వొచ్చినా అప్పడే పోతుండె.. మళ్లా కరెంటు వచ్చేదాంక ఎదురుసూసేటోళ్లం.. ఇలా పొలానికి నీళ్లు పారీయనీకె పొద్దస్తమానం చేను కాడనే కాపుకాసేటోళ్లం.. చానాసార్లు పాముకాట్లకు, విద్యుత్ ప్రమాదాలకు కూడా గురైనం..మా బాధలు గుర్తించిన సీఎం సారు కరెంట్ కష్టాలు లేకుండా చేసిండు.. ఇప్పడు 24గంటల కరెంట్ వస్తుంది.. కేసీఆర్ సార్‌కు రుణపడి ఉంటాం.. " అంటూ రైతులు తమ అభిప్రాయాలను 'నమస్తే తెలంగాణ'తో పంచుకున్నారు.

-నెట్‌వర్క్, నమస్తే తెలంగాణ





ప్రతి శనివారం.. వాటరింగ్ డే

- నర్సరీలలో 1.46 కోట్ల మొక్కలను విత్తడానికి చర్యలు
- కలెక్టర్ శ్రీధర్
- జిల్లా అధికారులతో సమీక్ష

16

Find the value of 13_{c_r}?



10th Class MATHS SPECIAL

BINOMIAL THEOREM

Introduction: -

→ n is a positive integer than $(x+a)^n = n_{c_0}x^n + n_{c_1}x^{x-1}a + n_{c_2}x^{x-2}.a^2 + \cdots \ldots\ldots nc_r x^{x-2}\cdot a^2 + \cdots + n_{c_n}a^2$

→ The expansion of $(x+a)^n$ contains $(x+1)$ terms

→ In the expansion the coefficients $n_{c_0}, n_{c_1}, n_{c_2} \ldots x_{c_n}$ are called binomial coefficients and these are simply denoted by $c_0, c_1, c_2 \ldots\ldots c_n$

→ $T_{r+1} = n_{c_r} x^{n-r} a^r$

→ Middle terms in the expansion of $(x+a)^n$:

→ If n is even then $\left(\frac{n}{2}+1\right)^{th}$ the term is middle term

→ If n is added then $\left(\frac{n+1}{2}\right)^{th}$ and $\left(\frac{n+3}{2}\right)^{th}$ terms are middle terms

→ If $|x| < 1$ then

(i) $(1+x)^{-1} = 1 - x + x^2 - x^3 - x^4 + \ldots + (-1)^r x^r + \ldots$

(ii) $(1-x)^{-1} = 1 + x + x^2 + x^3 + \ldots + x^r$

(iii) $(1+x)^{-2} = 1 - 2x + 3x^2 - 4x^3 + \ldots + (-1)^r (r+1)x^r \ldots$

(iv) $(1-x)^{-2} = 1 + 2x + 3x^2 + 4x^3 + \ldots (r+1)x^r + \ldots$

→ If x is real number such a that $-|x| < 1$ and p q are positive integers then

(i) $(1+x)^{\frac{p}{q}} = 1 + \frac{p}{1!}\cdot\left(\frac{x}{q}\right) + \frac{p(p-q)}{2!}\left(\frac{x}{q}\right)^2 + \cdots + p(p-q)\ldots\ldots(p-(r-1)q)\left(\frac{x}{q}\right)^r + \cdots \infty$

(ii) $(1-x)^{\frac{p}{q}} = 1 - \frac{p}{1!}\left(\frac{x}{q}\right) + \frac{p(p-q)}{2!}\left(\frac{x}{q}\right)^2 + \ldots \frac{(-1)^r p(p-q)}{r!} \ldots \frac{(p-(r-1)q)}{r1}\left(\frac{x}{q}\right)^r \ldots\ldots \infty$

(iii) $(1+x)^{\frac{-p}{q}} = 1 + \frac{p}{1!}\left(\frac{x}{q}\right) + p\frac{(p+q)}{2!}\left(\frac{x}{q}\right)^2 + \cdots \infty$

(iv) $(1+x)^{\frac{-p}{q}} = 1 + \frac{p}{1!}\left(\frac{x}{q}\right) + \frac{p(p+q)}{2!}\left(\frac{x}{q}\right)^2 + \cdots + \frac{p(p+q)\ldots(p+(r-1)q)}{r!}\left(\frac{x}{q}\right)^2 + \cdots \infty$

2 Marks

1) If 22_{c_r} is the largest binomial coefficient in the expansion of $(1+x)^{22}$. Find the value of 13_{c_r}

Sol: - n = 22 or an even number

[largest binomial coefficient is $n_{c_{\frac{n}{2}}}$]

i.e., $22_c = 22_{c_r}$

$\frac{22^{11}}{2_1}$

$22_{c_{11}} = 22_{c_r}$

$[n_{c_r} = n_{c_s}$ then $[r = s]]$ $\boxed{11 = r}$

∴ value of $13_{c_{11}} = 13_{c_2} = \frac{13 \times 12^6}{2_1 \times 1} = 78$

Value of $13_{c_{11}} = 78$

2) Find the no of terms in the expansion of $(2x+3y+z)^7$

Sol: The no of terms in expansion

$(2x+3y+z)^7 = \frac{(n+1)(n+2)}{2} = \frac{(7+1)(7+2)}{2} = 4 \times 9 = 36$

∵The no of terms is $(x+y+z)$ is $\frac{(n+1)(n+2)}{2}$

3) Find the set of values of x for which (i) $(2+3x)^{\frac{-2}{3}}$ is valid

Sol: - Given $(2+3x)^{\frac{-2}{3}} = 2^{\frac{-2}{3}}\left[1 + \frac{3n}{2}\right]^{\frac{-3}{2}}$ here $x = \frac{3x}{2}$

[Binomial expansion is valid $|x| < 1$]

∴ $\left|\frac{3x}{2}\right| < \Rightarrow |x| < \frac{2}{3} \Rightarrow -\frac{2}{3} < x < \frac{2}{3}$

∴ For $x \in \left(-\frac{2}{3}, \frac{2}{3}\right)$ the given expansion is valid

4) Find the middle terms in the expansion of $\left(\frac{3x}{7} - 2y\right)^{10}$

Sol: Given $\left(\frac{3x}{7} - 2y\right)^{10}$ n = 10

If n is even middle term is $\frac{T_n+2}{2} = \frac{T_{10}+2}{2} = \frac{l_{12}}{2}T_6$

$T_{r+1} = n\left(r^{x^{n-2}}a^r\right) = T_6 = T_5 + 1$

$= {}^{10}C_5\left[\frac{3x}{7}\right]^{10-5}(-2y)^5 = {}^{10}C_5\left(\frac{3x}{7}\right)^5(-2)^5y^5$

$= {}^{10}C_5\left(\frac{3}{7}\right)^5(-2)x^5y^5$

5) Find the term independent in x in the expansion of $\left(\frac{2x}{5}\right)^2 + \left(\frac{2x^2}{5} + \frac{15}{4x}\right)^9$

Sol: Given $\left(\frac{2x^2}{5} + \frac{15}{4x}\right)^9$

Here $n = 9, p = 2, q = 1 \Rightarrow r = \frac{(9)(2)}{2+1} = 6$

$T_{r+1} = T_{6+1} = 9_{C_6}\left(\frac{2}{5}\right)^3\left(\frac{15}{4}\right)^6$

$T_{r+1} = T_{6+1} = T_7$ is the term independent of x

6) Prove that $C_9 + 2C_1 + \Delta C_2 + 8C_3 + \ldots + 2nc_n = 3^n$

Sol: We have $(1+x) = C_9 + C_1x + C_2x^2 + \ldots + C_nx^n$

Put $x = 2$

$(1+2)^n = C_0 + C_12 + C_22^2 + \ldots\ldots + C_n2^n$

∴ $C_0 + 2C_1 + 4C_2 + \ldots\ldots + 2nC_n = 3^n$



7) If $(1 + x + x2)^n = a_0 + a_1x + a_2x^2 + \ldots + a_{2n}x^{2n}$ Then find the value of $a_0 + a_2 + a_4 + \cdots + a_{2n}$

Sol: Let $(1 + x + x^2)^n = a_0 + a_1x + a_2x^2 + \ldots + a_{2n}x^{2n}$ .... (1)

Put $(x-1)$ in equal (1) we get

$3^n = a_0 + a_1 + a_2 + \ldots + a_{2n} \ldots\ldots\ldots (2)$

Put $x = -1$ in equation (1) we get

$1 = a_u - a_1 - a_3 + \ldots + a_{2n} \ldots\ldots (3)$

Adding 2 and 3 we get $3^n + 1 = 2(a_0 + a_2 + \cdots + a_{2n})$

∴ $a_0 + a_2 + \cdots + a_2 = \frac{3^n+1}{2}$

8) Find the remainder when $2^{\cdot 2013}$ is divided by 17

Sol: $2^{2013} = (2^4)^{503} \cdot 2$

$= (17-1)^n \cdot 2$ where n = 503

$= ({}^nC_0 17^n - {}^nC_1 17^{n-1} + {}^nC_2 17^{n-2} \ldots\ldots + {}^nC_{n-1} 17 - 1) \cdot 2$

$= 2[{}^nC_0 17^n - {}^nC_1 17^{n-1} + {}^nC_2 17^{n-2} - \ldots\ldots + {}^nC_{n-1} 17^1) - 2$

$= 17[2({}^nC_0 \cdot 17^{n-1} - {}^nC_1 17^{n-2} \ldots\ldots + {}^nC_{n-1} 17)] - 2$

= 17q - 2 where q is integer

= 17q - 17 + 17 - 2 = 17 (q - 1) + 15

∴ Remainder = 15

9) If the coefficient of $(2r+4)^{th}$ term and $(3r+4)^{th}$ term in expansion of $(1+x)^{21}$ are equal then find r

Sol: Given expansion is $(1+x)^{21}$

Coefficient of T_{r+1} is 21_{C_r} Now the coefficient of $(2r+4)^{th}$ term $21 C_{2r} + 3$. Now the coefficient of $(3r+4)^{th}$ term $21 C_{3r} + 3$ given coefficient are casual

→ ${}^{21}C_{22} = 21 C_{3r} + 3$

2r + 3 = 3r + 3 (or) (2r + 3) + (3r + 3) = 21

r = 0 (or) 5r = 5

r = 3 ∴ r = 3

7 Marks

1) If $x = \frac{5}{(2!)3} + \frac{5.7}{(3!)3^2} + \frac{5.7.9}{(4!)3^3} + \ldots\ldots$ then find the value of $x^2 + 4x$

Sol: Given that $x = \frac{5}{(2!)3} + \frac{5.7}{(3!)3^2} + \frac{5.7.9}{(4!)3^3} + \ldots\ldots$

multiplying with s on both sides we get

$3x = \frac{3.5}{2!3} + \frac{3.5.7}{3!3^2} + \frac{3.5.7.9}{4!3^3} + \ldots\ldots$

$x = \frac{3.5}{2!3} + \frac{3.5.7}{3!3^3} + \frac{3.5.7.9}{4!3^4}$

$x = \frac{3.5}{2!} + \frac{3.5.7}{3!}\left(\frac{1}{3}\right)^3 + \frac{3.5.7.9}{4!}\left(\frac{1}{3}\right)^4 + \cdots$

Adding $1 + \frac{3}{11}$ on both sides we get

$1 + \frac{3}{11} + x = 1 + \frac{3}{2!}\left(\frac{1}{3}\right) + \frac{3.5.7}{3!}\left(\frac{1}{3}\right)^3 + \frac{3.5.7.9}{4!}\left(\frac{1}{3}\right)^4 + \cdots \ldots\ldots \infty$

R.H.S is compared with $1 + \frac{P}{1!}\left(\frac{x}{q}\right) + \frac{P(P+q)}{2!}\left(\frac{r}{q}\right) + \cdots$

Where P = 3 +q =5 → q = 2 and $\frac{x}{q} = \frac{1}{3} \to x = \frac{2}{3}$

$\because 1 + \left(\frac{px}{q}\right)\frac{p}{1!} + \frac{P(P+q)}{2!}\left(\frac{x}{q}\right)^2 + \cdots (1+x)^{\frac{-P}{q}}$

$\therefore 1 + \frac{3}{1!} + x = \left(1 - \frac{-2}{3}\right)^{-3/2} = \left(\frac{1}{3}\right)^{-3/2} = (3)^{3/2}$

2) If $x = \frac{1}{5} + \frac{1.3}{5.10} + \frac{1.3.5}{5.10.15} + \cdots \infty$ then find $3x^2 + 6x$

Sol: Given $x = \frac{1}{5} + \frac{1.3}{5.10} + \frac{1.3.5}{5.10.15} + \cdots \infty$

Adding 1 on both sides

$\to 1 + x = 1 + \frac{1}{5} + \frac{1.3}{5.10} + \frac{1.3.5}{5.10.15} + \cdots$

$\to 1 + x = 1 + \frac{1}{1}\left(\frac{1}{5}\right) + \frac{1.3}{2!}\left(\frac{1}{5}\right)^2 + \cdots$

$\to 1 + \frac{1}{1!}\left(\frac{1}{5}\right) + \frac{1.3}{2!}\left(\frac{1}{5}\right) + \cdots$

RHS is compared with $1 + \frac{P}{1!}\cdot\left(\frac{x}{q}\right) + \frac{P(P+Q)}{2!}\left(\frac{x}{q}\right)^2 + \cdots$

Where P = 1, P + q = 3, → q=2 and $\frac{x}{q} = \frac{1}{5} \to x = \frac{2}{5}$

$\because 1 + \frac{P}{1!}\left(\frac{x}{q}\right) + \frac{P(P+q)}{2!}\left(\frac{x}{q}\right)^2 + \cdots = (1-x)^{\frac{-P}{q}}$

$\therefore 1 + \frac{P}{1!}x = \left(1 - \frac{2}{5}\right)^{\frac{-1}{2}} = \left(\frac{3}{5}\right)^{\frac{-1}{2}}$

$1 + x = \frac{5}{3}$ Now squaring on both sides

$\to (1+x)^2 = \left(\left(\frac{5}{3}\right)^{\frac{1}{2}}\right) \to 1 + x^2 + 2x = \frac{5}{3}$

$\to x^2 + 2x = \frac{5}{3} - 1 \to x^2 + 2x = \frac{2}{3}$

$\to 3x^2 + 6x = 2$

3) Find the sum of the infinite series $\frac{7}{5}\left[1 + \frac{1}{10^2} + \frac{1.3}{1.2}\left(\frac{1}{104}\right) + \frac{1.3.5}{1.2.3}\left(\frac{1}{10}\right) + \cdots\right]$

Sol: $1 + \frac{1}{10^2} + \frac{1.3}{1.2}\left(\frac{1}{104}\right) + \frac{1.3.5}{1.2.3}\left(\frac{1}{10}\right) + \cdots = 1 + \frac{1}{1!}\left[\frac{1}{100}\right] + \frac{1.3}{2!}\left[\frac{1}{100}\right]^2 + \cdots$

RHS is compared with $1 + \frac{P}{1!}\left(\frac{x}{q}\right) + \frac{P(P+q)}{2!}\left(\frac{x}{q}\right)^2 + \cdots$

Where P = 1 , p+q =3, q= 2 and $\frac{x}{q} = \frac{1}{100}$

$\to x = \frac{9}{100} = \frac{2}{100}$

$\because 1 + \frac{P}{1!}\left(\frac{x}{q}\right) + \frac{P(P+q)}{2!}\left(\frac{x}{q}\right)^2 + \cdots = (1-x)^{\frac{-D}{q}}$

$1 + \frac{1}{10^2} + \frac{1.3}{1.2}\cdot\frac{1}{10^4} + \frac{1.3.5}{1.2.3}\cdot\frac{1}{10^6} + \cdots = \left[1 - \frac{2}{100}\right]^{\frac{-1}{2}}$

$= \left[\frac{98}{200}\right]^{\frac{-1}{2}} = \left[\frac{49}{50}\right]^{\frac{-1}{2}} = \left[\frac{50}{49}\right]^{\frac{1}{2}} = \frac{5\sqrt{3}}{7}$

$\therefore \frac{1}{5}\left[1 + \frac{1}{10^2} + \frac{1.3}{1.2}\cdot\frac{1}{10^4} + \frac{1.3.5}{1.2.3}\cdot\frac{1}{10^6} + \cdots\right] = \frac{7}{5}\cdot\frac{5\sqrt{2}}{7} = \sqrt{2}$

4) If the coefficients are 4 consecutive terms in expansion of $(1+x)^n$ are a_1, a_2, a_3, a_4 respectively then show that $\frac{a_1}{a_1+a_2} + \frac{a_3}{a_3+a_4} = \frac{2a_2}{a_2+a_3}$

Sol: Let $T_r\ T_{r+1}\ T_{r+2}\ T_{r+3}$ are 4 consecutive terms in expansion of $(1+x)^n$

Given a_1, a_2, a_3, a_4 are coefficients of 4 consecutive terms in $(1+x)^n$ respectively

Let $a_1 = {}^nC_r, a_2 = {}^nC_r, a_3 = {}^nC_{r+1}, a_4 = C_{r+2}$

LHS $= \frac{a_1}{a_1+a_2} + \frac{a_3}{a_3+a_4}$

$\frac{a_1}{a_1\left[1+\frac{a_2}{a_1}\right]} + \frac{a_3}{a_3\left(1+\frac{a_4}{a_3}\right)} = \frac{1}{1+\frac{{}^nC_{r+2}}{{}^nC_{r+1}}} = \frac{1}{\frac{1+n-x+1}{2}} =$

K. Kumar
Sr. Faculty,
Hyd
94929 56214



$\frac{1}{\frac{1+n-(x+2)+1}{x+2}}$

$\frac{1}{\left[\frac{r+n-r+1}{r}\right]} + \frac{1}{\left[\frac{(r+2)+n-(r+2)+1}{r+2}\right]} = \frac{r}{n+1} + \frac{r+2}{n+1} = \frac{r+r+2}{n+1}$

$= \frac{2r+2}{n+1} = \frac{2(r+1)}{n+1}$

R.H.S $= \frac{2a_2}{a_2+a_3} = \frac{2a_2}{a_2\left[1+\frac{a_3}{a_2}\right]} = \frac{2}{1+\frac{{}^nc_r+1}{{}^nc_r}} = \frac{2}{1+\frac{n-(r+1)+1}{r+1}}$

$= \frac{2}{\frac{r+1+n-r-1+1}{r+1}} = \frac{2(r+1)}{n+1} = LHS$

$\therefore \frac{a_1}{a_1+a_2} + \frac{a_3}{a_3+a_4} = \frac{2a_2}{a_2+a_3}$

5) If the 2[nd] and 4[th] terms is the expansion of $(a+x)^n$ are respectively 240, 720, 1080 find a, x, n

Sol: Given expansion = $(a+x)^n$ general term is $T_{r+1} = {}^nC_r a^{n-r} x^x$

2[nd] term $= T_2 = T_{1+1} = {}^nC_1 a^{(n-1)} x^x = 240$ ....(1)

3[rd] term $= T_3 = T_{2+1} = {}^nC_2 (a)^{n-2} (x)^2 = 720$ ....(2)

4[th] term $= T_4 = T_{3-1} = {}^nC_3 (a)^{n-3} (x)^3 = 1080$ ....(3)

Now $\frac{(ii)}{(i)} \to \frac{n_{c_2}}{n_{c_1}} \times \frac{a^{n-2}}{a^{n-1}x} = \frac{720}{240} = 3$

$\to \frac{n-1}{2} \times a^{-1} \times x = 3\left[\frac{n-1}{2}\right]\left(\frac{r}{a}\right) = 3$

$\to \frac{x}{a} = \frac{6}{n-1} \ldots (iv).\ \frac{{}^nc_r}{{}^nc_{r-1}} = \frac{n-r+1}{r}$

Now $\left(\frac{iii}{ii}\right) \Rightarrow \frac{n_{c_3}a^{n-3}}{n_{c_2}a^{n-2}} = \frac{1080}{720} = \frac{3}{2} \Rightarrow \frac{n-2}{3} \times a^1$

$xx = \frac{3}{2} \Rightarrow \left[\frac{n-2}{3}\right] \times \left[\frac{x}{a}\right] = \frac{3}{2}$

$\frac{x}{a} = \frac{9}{2(n-2)} \ldots\ldots (v)$

Equating both values (iv)and (v)

$\frac{6}{n-1} = \frac{a}{2(n-2)} \Rightarrow \frac{2}{n-1} = \frac{s}{2(n-2)} \Rightarrow 7n - 8 - 3 \Rightarrow n - 5$

From (iv) $\frac{-x}{a} = \frac{6}{5-1} \Rightarrow \frac{x}{a} = \frac{6}{4} = \frac{3}{2} \Rightarrow x = \frac{3a}{2} \ldots (vi)$

Substitute x values in equally (i)

$S_{C_1}(a)57\left[\frac{39}{2}\right] = 240$

$a^5 = 32 \Rightarrow a^5 = 2^5$

$\therefore a = 2$

Substitute $a = 2$ in equation (vi)

$\Rightarrow x = \frac{6}{2} = 3$ $\therefore a = 2, x = 3, n = 5$

Practice questions:

6) The coefficient of r[th], (r+1)[th] and (r+2)[rd] term is the expansion of $(1+x)^n$ are in A.P then ST $n^2 - (4r+1)n + 4r^2 - 2 = 0$

7) If n is positive integer prove that $\sum_{r=1}^{n} r^3\left(\frac{n_{c_r}}{n_{c_{r-1}}}\right)^2 = \frac{n(n-1)^2(x+2)}{12}$

8) If the coefficient of x^{10} in the expansion of $\left(ax^2 + \frac{1}{bx}\right)^{11}$ is equal to the coefficient of x^{-10} in the expansion of $\left(ax - \frac{1}{bx^2}\right)^{11}$ and the relation between a and b are real numbers

విద్యారంగాభివృద్ధికి.. తోడ్పాటునందించాలి

- ప్రతి పాఠశాలలో వందశాతం ఉత్తీర్ణత సాధనకు కృషి చేయాలి
- పాఠశాలల అభివృద్ధికి అవసరమైన చర్యలు తీసుకుంటాం
- 5న విద్యా ప్రేరణ సదస్సు
- పంచాయతీరాజ్ శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు



సమావేశంలో మాట్లాడుతున్న మంత్రి జూపల్లి

కొల్లాపూర్ టౌన్ : విద్యారంగాభివృద్ధికి ఉపాధ్యాయులు తమవంతు తోడ్పాటునందించాలని పంచాయతీరాజ్ శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు కోరారు. మంగళవారం ఉదయం స్థానిక ఎంజీకేఎల్ఐ అతిథి గృహంలో ఉపాధ్యాయ సంఘాల నాయకులు, ఉపాధ్యాయులతో ఆయన ప్రత్యేక సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ.. తెలంగాణ ప్రభుత్వం ఏర్పడ్డ అనంతరం విద్యారంగాభివృద్ధికి సీఎం కేసీఆర్ అన్ని విధాలుగా చర్యలు తీసుకుంటున్నారన్నారు. ప్రతి మండల కేంద్రంలో గురుకుల పాఠశాలలు, జూనియర్ కాలేజీలు ఏర్పాటు చేయడంతో పాటు పీజీ ఉన్నత విద్యను నియోజకవర్గ కేంద్రాలకు అందుబాటులోకి తీసుకొచ్చారన్నారు. విద్యార్థులు విద్యారంగంలో రాణించే విధంగా ఉపాధ్యాయులు తమవంతు పాత్ర పోషిస్తూ తీర్చిదిద్దాలన్నారు. పాఠశాలల్లో మౌళిక వసతుల కల్పన కోసం అన్ని విధాలుగా నిధులు మంజూరు చేస్తూ అవసరమైన ఏర్పాట్లు చేస్తున్నామన్నారు. కానీ వేలాది రూపాయలు వెచ్చించి ఆర్థిక వ్యయ ప్రయాసాలకు ఓర్చి ప్రైవేట్ విద్య సంస్థలను నేటికీ ఇంకా ఆశ్రయించడం ఎంతవరకు సమంజసమని ఆయన ప్రశ్నించారు. ఈనెల 5న కొల్లాపూర్, పెంట్లవెల్లి మండలాల పరిధిలోని అన్ని ప్రభుత్వ, ప్రైవేట్ ఉన్నత పాఠశాలలకు సంబంధించిన పదోతరగతి విద్యార్థులకు జూనియర్, డిగ్రీ, పీజీ కాలేజీ విద్యార్థులకు పట్టణంలోని ఎస్ఎం ఫంక్షన్‌హాల్‌లో విద్యాప్రేరణ సదస్సును నిర్వహించనున్నట్లు ఆయన తెలిపారు. అదేవిధంగా ఉపాధ్యాయ సంఘాల నాయకులు పలు సమస్యలను మంత్రి దృష్టికి తీసుకువచ్చారు. గురుకుల పాఠశాలల్లో లక్కీడిప్ ద్వారా విద్యార్థుల ప్రవేశ ప్రక్రియను చేపట్టాలని వారు కోరారు. మంత్రి జూపల్లి స్పందిస్తూ అన్ని విషయాలు మరో పర్యాయం సమావేశమై చర్చించి పరిష్కారం కోసం అవసరమైన నిర్ణయాలు తీసుకుందామన్నారు. సమావేశంలో ఉపాధ్యాయ సంఘాల నాయకులు రాంచందర్‌రావు, చెన్నయ్య, సతీష్, నరేందర్‌రెడ్డి, వెంకటస్వామిగౌడ్, మహేంద్రనాథ్, అర్జున్ గౌడ్, రాంప్రసాద్, శ్రీకాంత్, శ్రీరామ్‌నాయక్, బషీర్, తిరుపతిరెడ్డి, సత్యనారాయణతో పాటు జడ్పీటీసీ హన్మంత్‌నాయక్, ఉమ్మడి మండల టీఆర్ఎస్ అధ్యక్షుడు రాజేష్, మాజీ సర్పంచ్ బాలస్వామి, మార్కెట్ వైస్ చైర్మన్ ఎక్బాల్, మహేష్ పాల్గొన్నారు.

అనవసర రాద్ధాంతాలు సృష్టించొద్దు..

గ్రామాల్లో ఎవరు కూడా అనవసర రాద్ధాంతాలు సృష్టించొద్దని మంత్రి జూపల్లి కృష్ణారావు అన్నారు. మంగళవారం ఉదయం ఎంజీకేఎల్ఐ అతిథి గృహం వద్ద సోమశీల తదితర గ్రామాలకు చెందిన పలువురు ప్రజాప్రతినిధులు, నాయకులు మంత్రి జూపల్లిని కలిసి పలు సమస్యలు విన్నవించారు. తెలంగాణ ప్రభుత్వం, సీఎం కేసీఆర్ హాయంలో అన్ని రంగాల్లో ప్రజలకు అభివృద్ధి ఫథకాల ఫలాలు అందజేయాలని దృఢ నిశ్చయంతో ముందుకు సాగుతుందని కానీ నాయకులు, ప్రజాప్రతినిధులు వ్యక్తిగత విబేధాలతో ఎలాంటి అనవసర రాద్ధాంతాలు చోటు చేసుకోనీయొద్దన్నారు. సోమశీల ఫీల్డ్ అసిస్టెంట్‌ను తొలగించాలని కొందరు, కొనసాగించాలని కొందరు పేర్కొనడం సమంజసం కాదని, ఏ విషయమైనా తాను గ్రామానికి వచ్చి ప్రజల సమక్షంలో అన్ని విషయాలు తెలుసుకుంటానన్నారు.



సిబ్బందితో అడవి స్థితిని తెలుసుకుంటున్న ఎఫ్‌డీవో

అడవుల సంరక్షణ అందరి బాధ్యత

- పులుల గణనకు అడవులను సిద్ధం చేస్తున్నాం
- అమ్రాబాద్ టైగర్ రిజర్వు ఫారెస్ట్ ఫీల్డ్ డైరెక్టర్ వినోద్‌కుమార్

అమ్రాబాద్ : అడవుల సంరక్షణ అందరి బాధ్యత అని అమ్రాబాద్ టైగర్ ఫారెస్ట్ ఫీల్డ్ డైరెక్టర్ వినోద్‌కుమార్ అన్నారు. ఫీల్డ్ డైరెక్టర్‌గా బాధ్యతలు చేపట్టిన అనంతరం మొదటిసారిగా అమ్రాబాద్, మద్దిమడుగు రేంజ్‌లను ఆయన మంగళవారం పరిశీలించారు. ఈ సందర్భంగా అమ్రాబాద్ రేంజ్ కార్యాలయంలో ప్రాంత అడవుల విస్తీరణం, వణ్యప్రాణుల వివరాలను సిబ్బందిని అడిగి తెలుసుకున్నారు. మరో నెల వ్యవధిలో జరిగే పులుల గణనకు అడవులను సిద్ధం చేస్తున్నామని ఇందుకు జంతువుల కదలికలను తెలుసుకొనేందుకు ట్రాయ్‌పాత్ పనులు వేగవంతంగా చేస్తున్నట్లు ఆయన తెలిపారు. భారతదేశంలోనే పేరుగాంచిన పులుల అరణ్యంగా ఉన్న ఈ టైగర్‌జోన్ పరిధిలో పులుల సంరక్షణే ధ్యేయంగా సిబ్బంది పనిచేయాలన్నారు. అడవులపై ప్రజలు పూర్తి అవగాహన కలిగి ఉండాలని అడవులను ధ్వంసం చేయడం, కాల్చడం వంటి చట్టవ్యతిరేఖ చర్యలకు పాల్పిడితే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. అనంతరం మద్దిమడుగు రేంజ్ పరిధిలో పనులను పరిశీలించారు. కార్యక్రమంలో ఎఫ్‌డీవో వెంకటేశ్వర్లు, రేంజ్ అధికారి ప్రభాకర్, డీఆర్వో లక్ష్మికాంత్, బీట్ అధికారి నాగేష్, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

సంక్షేమ పథకాలను.. సద్వినియోగం చేసుకోవాలి

- మంత్రి జూపల్లి కృష్ణారావు

కొల్లాపూర్ టౌన్ : రైతులు, వ్యవసాయ కూలీలు తెలంగాణ ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ ఫథకాలను అందిపుచ్చుకోవాలని మంత్రి జూపల్లి కృష్ణారావు అన్నారు. మంగళవారం నియోజకవర్గంలోని వివిధ ప్రాంతాల్లో ఆయన పర్యటించారు. ఈ సందర్భంగా మహ్మదాపూర్ గ్రామ శివారులో వ్యవసాయ కూలీలు వేరుశనగ పంట పెరికే పనిలో నిమగ్నమై ఉన్నారు. ఈ సందర్భంగా గమనించిన మంత్రి తన కాన్వాయ్‌ను ఆపి కూలీల వద్దకు చేరుకొని కూలీలతో ముచ్చటించారు. అనంతరం మంత్రి మాట్లాడుతూ.. తెలంగాణ రాష్ట్రాన్ని సాధించుకున్న తర్వాత సీఎం కేసీఆర్ ప్రభుత్వ హాయంలో రైతుల వ్యవసాయ రంగాభివృద్ధి కోసం సాగు, తాగునీరు, విద్యా, ఉద్యోగాలు అందించడంతో పాటు పింఛన్లు, సబండ వర్ణాల సంక్షేమ పథకాలను అమలు చేస్తున్న విషయాన్ని ఆయన వివరించారు. ఆయా పథకాలను సద్వినియోగం చేసుకోవాలని కోరారు. అదేవిధంగా రెండో పంటగా వ్యవసాయ పొలాల్లో మినుముల పంటను సాగు చేయాలన్నారు. కృష్ణానది బ్యాక్ వాటర్‌లో నీరు ఉన్నంత కాలం వ్యవసాయ పొలాలకు విధిగా సాగునీటి సౌకర్యం, ఎంజీకేఎల్ఐ, భీమా, జూరాల ప్రాజెక్ట్‌ల నుంచి ప్రతిసెంటుకు సాగునీటి సౌకర్యం అందిస్తామని భరోసా వ్యక్తం చేశారు. ఉపాధిహామీ పథకం కింద అన్ని విధాలుగా కూలీలను ఆదుకునేందుకు ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందని ఆయన పేర్కొన్నారు.



వేరుశనగ కాయలను తింటున్న మంత్రి జూపల్లి



రైతు కూలీలతో ముచ్చటిస్తున్న మంత్రి జూపల్లి కృష్ణారావు

పేద విద్యార్థులకు చేయూతనివ్వాలి

- అచ్చంపేట నగర పంచాయతీ వైస్ చైర్మన్ బందం రాజు



అచ్చంపేటటౌన్ : క్యాలెండర్‌ను ఆవిష్కరిస్తున్న నేతలు

అచ్చంపేట టౌన్ : పేదరికంతో చదువుకు దూరమై ఇబ్బందులు పడుతున్న పేదవిద్యార్థులకు చేయూత నిచ్చేందుకు సమాజంలోని ప్రతి ఒక్కరూ కృషి చేయాలని అచ్చంపేట నగర పంచాయతీ వైస్ చైర్మన్ బందం రాజు కోరారు. ఆవోపా (ఆర్యవైశ్య అఫిషియల్స్ అండ్ ప్రొఫెషినల్స్ అసోసియేషన్) నూతన క్యాలెండర్లను వైస్ చైర్మన్ బందం రాజు, ఉమామహేశ్వర ఆలయ కమిటీ చైర్మన్ కందూరు సుధాకర్ శుక్రవారం ఆవిష్కరించారు. కార్యక్రమంలో అచ్చంపేట మాజీ సర్పంచ్ సుదర్శన్, ఆర్య వైశ్య సంఘం అధ్యక్షుడు చంద్రకుమార్, నర్సింహ్మ, వాసవీక్లబ్ ప్రెసిడెంట్ వెంకటేష్, ఆర్యవైశ్య యువజన సంఘం అధ్యక్షుడు నరేష్, ఆర్యవైశ్య మహిళా సంఘం అధ్యక్షురాలు సౌజన్య పాల్గొన్నారు.


ఉప్పునుంతల : పీఆర్టీయూ క్యాలెండర్ ఆవిష్కరిస్తున్న దృశ్యం

పీఆర్టీయూ క్యాలెండర్ ఆవిష్కరణ..

ఉప్పునుంతల : స్థానిక ఎమ్మార్సీ ఆవరణలో మంగళవారం పీఆర్టీయూ మండల శాఖ ఆధ్వర్యంలో నూతన సంవత్సరం 2018 క్యాలెండర్‌ను ఎంఈవో బాల్‌జంగయ్య ఆవిష్కరించారు. అనంతరం ఏర్పాటు చేసిన సమావేశంలో పీఆర్టీయూ రాష్ట్ర ఉపాధ్యక్షుడు మల్లిఖార్జున్ మాట్లాడుతూ ప్రధానంగా ఉపాధ్యాయ బదిలీలు, అంతర్‌జిల్లా బదిలీలు, సీపీఎస్ రద్దు, 398 వారికి నోషన్ ఇంక్రిమెంట్లు, పదోన్నతులు, రేషనలైజేషన్ తదితర సమస్యలను పరిష్కరించాలన్నారు. కార్యక్రమంలో పీఆర్టీయూ మండల అధ్యక్ష, కార్యదర్శులు విజయ్‌కుమార్, నర్సింహారెడ్డి, రాష్ట్ర బాధ్యులు మల్లిఖార్జున్, పురుశోత్తం, వెంకటేశ్వర్‌రావు, జిల్లా అసోషియేట్ అధ్యక్షుడు జగదీశ్వర్‌రెడ్డి, శ్రీనివాస్, మహిళా ఉపాధ్యక్షురాలు సుమిత్రాబాయి పాల్గొన్నారు.

టీమాస్ కమిటీ ఎన్నిక

బల్మూరు : మండలంలోని అనంతవరంలో టీమాస్ కమిటీని మండల నాయకులు శ్రావణ్‌కుమార్, లాలప్పుడ్, శ్రీను ఆధ్వర్యంలో మంగళవారం ఎన్నుకున్నారు. అధ్యక్షుడిగా వెంకటస్వామి, సభ్యులు గా చెన్నయ్య, బాలస్వామి, వెంకటస్వామి, బాషాను ఎన్నుకున్నారు.

నేటి నుంచి విద్యావలంటీర్లు.. విధులకు హాజరుకావాలి

లింగాల : నేటి నుంచి విద్యావలంటీర్లు విధులకు హాజరుకావాలని ఎంఈవో పాండు మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. గతంలో మండలంలో 25 మంది విద్యావలంటర్లుగా పనిచేసి రాజీనామా చేయడంతో వారి స్థానంలో నూతనంగా 25మందిని ఎంపిక చేశామని ఈనెల 3నుంచి వారికి కేటాయించిన పాఠశాలలో విధులకు హాజరుకావాలన్నారు.

పదిలో వందశాతం.. ఉత్తీర్ణత సాధించాలి

అమ్రాబాద్ : పది పరీక్షల్లో ఈ విద్యాసంవత్సరం విద్యార్థులు వందశాతం ఉత్తీర్ణత సాధించేలా.. వసతి గృహాల వార్డెన్లు పనిచేయాలని డీటీడీవో మంగ్యానాయక్ కోరారు. మంగళవారం మండలకేంద్రంలో గల ఎస్టీ వసతి గృహాన్ని ఆయన తనిఖీ చేశారు. ఈ సందర్భంగా విద్యార్థుల హాజరుశాతం, విద్యా ప్రమాణాలతో పాటు నాణ్యమైన భోజనం పలు అంశాలపై విద్యార్థులను అడిగి తెలుసుకున్నారు. వసతి గృహం శిథిలావస్థలో ఉందని గతంలో ప్రభుత్వానికి నివేదించడంతో మండల కేంద్రంలో నిరుపయోగంగా ఉన్న మహిళా వసతి గృహ సముదాయానికి మార్చేందుకు అన్ని అనుమతులు వచ్చాయన్నారు. కార్యక్రమంలో వార్డెన్ కాశన్న పాల్గొన్నారు.

చికిత్స పొందుతూ మహిళ మృతి

లింగాల : మండలంలోని అవుసలికుంటకు చెందిన మద్దెల అంజలి (30)అనే వివాహిత మహిళ చికిత్స పొం దుతూ మృతి చెందిన సంఘటన సోమవారం రాత్రి చోటు చేసుకుంది. వివరాల్లోకి వెళ్తే.. డిసెంబర్ 27న ఇంట్లో భార్యభర్తలు గొడవ పడగా.. అంజలి ఒంటిపై కిరోసిన్ పోసుకొని నిప్పంటించుకుంది. గమనించిన కుటుంబ సభ్యులు చికిత్స నిమిత్తం అచ్చంపేట ప్రభుత్వ దవాఖానకు అక్కడి నుంచి హైదరాబాద్ ఉస్మానియా దవాఖానకు తరలించారు. అక్కడ చికిత్స పొందుతూ సోమవారం రాత్రి మృతి చెం దింది. మృతురాలికి భర్త కృష్ణ, ఇద్దరు కుమార్తెలు ఉన్నారు. ఈ విషయంపై ఎస్‌ఐ విష్ణును వివరణ కోరగా.. కేసు నమోదు చేసుకొని దర్యాప్తు జరుపుతున్నట్లు తెలిపారు.

పట్టణాన్ని సుందరంగా తీర్చిదిద్దుకుందాం


అవగాహన సమావేశంలో మాట్లాడుతున్న కౌన్సిలర్

అచ్చంపేట, నమస్తే తెలంగాణ : పట్టణాన్ని సుందరంగా తీర్చిదిద్దేందుకు అందరం బాధ్యతగా పనిచేయాలని 17వ వార్డు కౌన్సిలర్ భీమారాణి అన్నారు. మంగళవారం పట్టణంలోని మాతృభూమి స్వచ్ఛంద్ధ సంస్థ కార్యాలయంలో స్వచ్ఛ సర్వేక్షణ్-2018లో భాగంగా అవగాహన సమావేశం నిర్వహించారు. స్వచ్ఛ తెలంగాణ - స్వచ్ఛ అచ్చంపేట కార్యక్రమంలో కౌన్సిలర్ పాల్గొని మాట్లాడారు. పరిశుభ్రత వైపు దృష్టిపెట్టి ఎవరికి వారు తమ పరిధిలో ప్రజలను చైతన్యం చేయాలన్నారు. కార్యక్రమంలో టౌన్ ప్లానింగ్ అధికారి మనోజ, మాతృభూమి వ్యవస్థాపకులు మంజుల, రమాకాంత్ పాల్గొన్నారు.

ఘనంగా అయ్యప్ప పడిపూజ


అయ్యప్ప పూజ నిర్వహిస్తున్న దృశ్యం

ఉప్పునుంతల : మండల పరిధిలోని మర్రిపల్లిలో గురుస్వామి రామచంద్రయ్య ఇంట్లో మంగళవారం అయ్యప్ప పడిపూజను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆ ప్రాంతమంతా అయ్యప్ప నామస్మరణతో మార్మోగింది. ఈ సందర్భంగా రామచంద్రయ్యను అచ్చంపేట అయ్యప్ప దేవాలయ సేవా సంఘం ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించారు. అనంతరం భక్తులకు భిక్ష ఏర్పాటు చేశారు. కార్యక్రమంలో గురుస్వాములు యాదగిరి, రమేష్, కేవీఆర్, మనోహర్, కిషోర్ పాల్గొన్నారు.

నష్ట పరిహారం అందజేత

దోమలపెంట : వటువర్లపల్లికి చెందిన శ్రీను అనే రైతుకు చెందిన ఆవు అక్టోబర్‌లో పెద్దపులి దాడిలో మృతి చెందింది. కాగా స్థానిక అటవీశాఖ అధికారులు నష్ట పరిహారంగా రూ.8వేల చెక్కను మంగళవారం యజమానికి అందజేశారు. కార్యక్రమంలో డిప్యూటీ రెంజ్ అధికారిణి వాణికుమారి, బీట్ అధికారులు గురువయ్య, బాలయ్య తదితరులు పాల్గొన్నారు.

టీమాస్ యాత్రను జయప్రదం చేయండి

లింగాల : గ్రామాల్లో నెలకొన్న సమస్యలపై నేటి నుంచి 10వరకు నిర్వహించే టీమాస్ అధ్యాయన యాత్రను జయప్రదం చేయాలని టీమాస్ జిల్లా కన్వీనర్ దేశ్యానాయక్ అన్నారు. మంగళవారం స్థానిక గ్రామ పంచాయతీ కార్యాలయంలో టీమాస్ యాత్రపై సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. గ్రామాల్లో నెలకొన్న పలు సమస్యలపై ప్రజలతో వ్యక్తి గత విచారణ చేయడమే అధ్యాయన యాత్ర ఉద్దేశమన్నారు. సమావేశంలో టీమాస్ మండలాధ్యక్షుడు రఘుపతిరాథోడ్, కేవీపీఎస్ జిల్లా ఉపాధ్యక్షుడు రాజు, మండల చైర్మన్ అరుణ్‌కుమార్, నాయకులు పాల్గొన్నారు.

దళితులపై దాడి సరికాదు

అచ్చంపేట రూరల్ : గుంటూరు జిల్లా పత్తిపాడులో దళితులపై అగ్ర వర్ణాలు దాడి చేయడం సరైందికాదని అంబేద్కర్ జాతర కమిటీ జిల్లా కార్యదర్శి మహేంద్రనాథ్ మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. దాడికి పాల్పడిన వారిపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.

5 నుంచి మడేలయ బ్రహ్మోత్సవాలు

అచ్చంపేట టౌన్ : పట్టణంలోని సాయినగర్ కాలనీలో ఉన్న రజకుల ఆరాధ్య దైవం మడేలయ స్వామి బ్రహ్మోత్సవాలు ఈనెల 5 నుంచి నిర్వహించనున్నట్లు అచ్చంపేట రజక సేవా సంఘం అధ్యక్షుడు లింగం, పర్వతాలు, శ్రీను, అంజనేయులు, వెంకటస్వామి మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. 5న ఊరేగింపు అనంతరం ఆలయంలో పూజా కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు తెలిపారు.

8న ఐనోలులో క్రికెట్ టోర్నమెంట్

అచ్చంపేట రూరల్ : మండలంలోని ఐనోలు గ్రామంలో ఈనెల 8న క్రికెట్ టోర్నమెంట్ నిర్వహించనున్నట్లు నిర్వాహకులు ప్రకాష్, వంశీనాయక్, కిరణ్ మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. అచ్చంపేట పాలఉత్పత్తి దారుల సంఘం చైర్మన్ సీఎం రెడ్డి సహకారంతో పోటీలు ఏర్పాటు చేసినట్లు తెలిపారు. మొదటి బహుమతి రూ.10వేలు సీఎంరెడ్డి, ద్వితీయ బహుమతి రూ.5వేలు ప్రకాష్‌నాయక్ అందజేయనున్నట్లు తెలిపారు. పోటీలో పాల్గొనే జట్లు తమ పేర్లను నమోదు చేసుకోవాలన్నారు. వివరాలకు 8501940670, 966703094, 8096966806 సంప్రదించాలన్నారు.

ధర్మదీక్ష పోస్టర్ల విడుదల

అమ్రాబాద్ : కాంట్రిబ్యూటరీ పెన్షన్ విధానాన్ని రద్దుచేసి పాతపెన్షన్ విధానాన్ని అమలు చేయాలని కోరుతూ.. జనవరి 7న సిద్దిపేట జిల్లా గజ్వేల్‌లో జరిగే ధర్మదీక్ష సభను విజయవతం చేయాలని ఆ సంఘం జిల్లా నాయకుడు దశరథం పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో పోస్టర్లను విడుదల చేశారు. కార్యక్రమంలో నాయకులు పాండు, శ్రీనివాస్‌గౌడ్, లింగారెడ్డి, గోపాల్, గోపిసింగ్, పూమ్యా, తుకారాం, కౌసల్య, ఉమాశంకర్ పాల్గొన్నారు.

వాలీబాల్ టోర్నమెంట్‌కు స్థల పరిశీలన


స్థలాన్ని పరిశీలిస్తున్న టీఆర్‌ఎస్ నాయకులు

పదర : జీబీఆర్ యువసేన ఆధ్వర్యంలో ఈనెల 11 నుంచి ప్రారంభయ్యే జిల్లా వాలీబాల్ టోర్నమెంటు నిమిత్తం మంగళవారం మండలకేంద్రంలో టీఆర్‌ఎస్ మండలాధ్యక్షుడు రాంబాబునాయక్ ఆట స్థలాన్ని పరిశీలించాడు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. వాలీబాల్ టోర్నమెంట్ ప్రారంభానికి ఎస్పీ సన్‌ప్రీత్‌సింగ్, ఎమ్మెల్యే గువ్వల బాలరాజు హాజరవుతున్నారన్నారు. మొదటి బహుమతి రూ. 25వేలు ఎమ్మెల్యే అందజేస్తారన్నారు. కార్యక్రమంలో గ్రామ అధ్యక్షుడు తిరుపతయ్య, ఎస్‌ఎంసీ చైర్మన్ లింగయ్య, యాదవ మండలాధ్యక్షుడు వెంకటయ్య, మాజీ ఎంపీటీసీ ముత్యాలు, జీబీఆర్ కమిటీ సభ్యులు ఉన్నారు.

అనాథ బాలికలకు దుస్తుల పంపిణీ


దుస్తులు అందజేస్తున్న జాగృతి జిల్లా కన్వీనర్ పావని

అచ్చంపేట, నమస్తే తెలంగాణ : పట్టణంలోని ఇందిరానగర్ కాలనీలో మంగళవారం తెలంగాణ జాగృతి ఆధ్వర్యంలో జిల్లా కన్వీనర్ పావని నలుగురు అనాథ బాలికలకు దుస్తులు పంపిణీ చేశారు. తల్లి దండ్రులు మృతి చెందడంతో నలుగురు బాలికలు అనాథలుగా మారడం బాధాకరమన్నారు. అమ్మాయిలను ఆదుకునేందుకు తనవంతు చేయూత అందిస్తానన్నారు. కార్యక్రమంలో జాగృతి మహిళ జిల్లా కో కన్వీనర్ సుమలత, కృష్ణ, విజయలక్ష్మీ, భారతి, సత్యం, హైమావతి పాల్గొన్నారు.

ముమ్మరంగా.. డబుల్ రోడ్డు పనులు

- మంత్రి జూపల్లి చొరవతో రోడ్డు పనులు
- సింగవట్నం పుణ్యక్షేత్రం వరకు రోడ్డు
- హర్షం వ్యక్తం చేస్తున్న ప్రజలు, భక్తులు

కొల్లాపూర్‌టౌన్ : మండలంలోని సింగవట్నం పుణ్యక్షేత్రంలో సీసీ డబుల్ రోడ్డు నిర్మాణ పనులు ముమ్మరంగా కొనసాగుతున్నాయి. సింగవట్నం పుణ్యక్షేత్రంలో ఈనెల 15వ తేదీ నుంచి లక్ష్మీనర్సింహస్వామి బ్రహ్మోత్సవాలు ప్రారంభమవుతాయి. బ్రహ్మోత్సవాలను దృష్టిలో ఉంచుకొని గత నెల చివరి వారంలో సింగవట్నాన్ని సందర్శించిన మంత్రి జూపల్లి కృష్ణారావు లక్ష్మీనర్సింహస్వామి దేవస్థానం నుంచి రత్నగిరి కొండ వరకు డబుల్ సీసీరోడ్డు నిర్మాణాన్ని చేపట్టాలని ఆదేశించారు. ఈ రహదారి గుండా స్వామివారి బ్రహ్మోత్సవాల రథోత్సవం కొనసాగుతుంది. అయితే రోడ్డుకు ఇరువైపులా వివిధ వస్తువుల అమ్మకాల గుడారాలు ఏర్పాటు చేస్తారు. భక్తుల రాకపోకలకు ఎలాంటి ఇబ్బందులు జరగకుండా ముందు జాగ్రత్తగా డబుల్ సీసీ రోడ్డు నిర్మాణం చేపట్టాలని మంత్రి ఆదేశించిన విషయం విధితమే. ఈ మేరకు బీఎస్ఆర్ ఇన్‌ఫ్రా కంపెనీ ఆధ్వర్యంలో ఒక లేయర్ డబుల్ సీసీరోడ్డు నిర్మాణం పూర్తయింది. రోడ్డుకు ఇరువైపులా సైడ్ పంప్స్ మొరం తోలే పని మంగళవారం చురుకుగా కొనసాగింది. త్వరలోనే డబుల్ సీసీరోడ్డు నిర్మాణ పనులు పూర్తయ్యేలా నాగర్‌కర్నూల్ పంచాయతీరాజ్ శాఖ ఈఈ సుధాకర్‌రెడ్డి పనులు పర్యవేక్షిస్తూ పనులను ముమ్మరంగా చేపట్టారు. సింగవట్నం పుణ్యక్షేత్రం వరకు రోడ్డు పనులు ముమ్మరంగా జరుగుతుండడంతో ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారు. రోడ్డు పనుల కోసం చర్యలు తీసుకున్న మంత్రి జూపల్లి కృష్ణారావుకు కృతజ్ఞతలు తెలుపుతున్నారు.


సింగవట్నం పుణ్యక్షేత్రం వద్ద జరుగుతున్న సీసీ డబుల్ రోడ్డు నిర్మాణ పనులు


క్యాలెండర్‌ను ఆవిష్కరిస్తున్న యాదవ సంఘం నాయకులు

ప్రతి గ్రామంలో యాదవ భవనం నిర్మించాలి

కొల్లాపూర్, నమస్తే తెలంగాణ : ప్రతి గ్రామంలో యాదవ సంఘానికి కమిటీ భవనం మంజూరు చేయాలని మురళికృష్ణ యాదవ సంఘం అధ్యక్షుడు సాంబశివుడు ప్రభుత్వాన్ని కోరారు. మంగళవారం పట్టణంలోని మాధవస్వామి ఆలయంలో మురళికృష్ణ యాదవ సంఘం సభ్యులు సమావేశమై 2018 సంవత్సరం నూతన క్యాలెండర్‌ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా సాంబశివుడు మాట్లాడుతూ మున్సిపాల్టీ, నగర పంచాయతీ అనే ప్రాంతీయ బేధాలు లేకుండా అందరికీ గొర్రెల యూనిట్లను పంపిణీ చేయాలని కోరారు. కార్యక్రమంలో ఆ సంఘం కార్యదర్శి రవి, పెంటయ్య, రామయ్య, పాండు, కృష్ణ, చిన్న రాజు, రాజు, మాధవులు, నాగరాజు, ఖాదర్, కుర్మయ్య, గోపియాదవ్, నిరంజన్, కుర్మయ్య పాల్గొన్నారు.

విశ్రాంత ఉద్యోగులు లైఫ్ సర్టిఫికెట్లు అందించాలి

కొల్లాపూర్, నమస్తే తెలంగాణ : ప్రభుత్వ విశ్రాంత ఉద్యోగులు 2017-18 సంవత్సరానికి సంబంధించిన లైఫ్ సర్టిఫికెట్లను కొల్లాపూర్ ప్రభుత్వ ఖజానా(ఎస్టీవో)లో సమర్పించాలని తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విశ్రాంత ఉద్యోగుల సంఘం కార్యదర్శి సుదర్శన్ కోరారు. లైఫ్ సర్టిఫికేట్‌తో పాటు ఆధార్‌కార్డు, పాన్‌కార్డు జతపర్చాలని తెలిపారు. ఆదాయ పన్ను వివరములు ఫాం నం.16లో ప్రభుత్వ ఖజానా కార్యాలయం కొల్లాపూర్‌లో ఈనెల 20వ తేదీ వరకు సమర్పించాలని ఆయన విజ్ఞప్తి చేశారు.

ఉమ్మడి జిల్లా స్థాయి వాలీబాల్ టోర్నమెంట్

కొల్లాపూర్, నమస్తే తెలంగాణ : దివంగత బీజేపీ నాయకులు మద్దిలేటి, శ్రీనివాస్, ఆంజనేయులు స్మారకార్థం స్వామి వివేకానంద సేవా సంస్థ కొల్లాపూర్ ఆధ్వర్యంలో ఉమ్మడి పాలమూరు జిల్లాస్థాయి వాలీబాల్ పోటీలను నిర్వహిస్తున్నట్లు ఆ సంఘం గౌరవ అధ్యక్షుడు రఘువర్దన్‌రెడ్డి, అధ్యక్షుడు మేకల శ్రీనివాస్‌యాదవ్, ప్రధాన కార్యదర్శులు శేఖర్‌గౌడ్, రమేష్‌లు తెలిపారు. ఈ పోటీలు ఈ నెల 9వ తేదీన పట్టణంలోని స్టేడియంలో ప్రారంభమవుతాయని తెలిపారు. క్రీడాకారులకు భోజన వసతి కల్పించబడుతుందని, ఈ పోటీలో పాల్గొనే వాలీబాల్ జట్లు పేర్లు నమోదు చేసుకొని ఎంట్రి ఫీజు రూ.1000 కమిటీ సభ్యులకు చెల్లించాలని, వివరాలకు 960323932, 9030015999లకు సంప్రదించాలని కోరారు.

వాల్మీకి గ్రామ కమిటీల ఎన్నిక

పెంట్లవెల్లి : మండలంలోని మంచాలకట్ట, ఎంగంపల్లి తండాలలో మంగళవారం వాల్మీకి గ్రామ కమిటీలను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఆ సంఘం నియోజకవర్గ నాయకులు మూగి కుబేరుడు, ధర్మయ్య, బయ్యన్నల ఆధ్వర్యంలో ఈ ఎన్నిక జరిగింది. మంచాలకట్ట గ్రామ అధ్యక్షుడిగా రాజశేఖర్, గౌరవ అధ్యక్షుడిగా బాలకిష్టయ్య, కార్యదర్శిగా బాలరాజులతో పాటు కార్యవర్గ సభ్యులను ఎన్నుకున్నారు. అదేవిధంగా ఎంగంపల్లి తండా గ్రామ అధ్యక్షుడిగా మద్దిలేటి, గౌరవ అధ్యక్షుడిగా శ్రీను, కార్యదర్శిగా కృష్ణమూర్తిలతో పాటు కార్యవర్గ సభ్యులను ఎన్నుకున్నారు. వాల్మీకులను అన్ని రంగాల్లో అభివృద్ధి పరిచేందుకే ఈ కమిటీలను ఎన్నుకోవడం జరుగుతున్నదని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో శ్రీరాములు, కళ్యాణ్, సత్యం, రాజు, మీనిగా వెంకటేశ్వర్లు, రాముడు తదితరులు ఉన్నారు.


మంచాలకట్ట వాల్మీకి గ్రామ కమిటీ

దుండగులను కఠినంగా శిక్షించాలి

పెంట్లవెల్లి : మహబూబ్‌నగర్ జిల్లా బోయపల్లిలో ఆదివారం రాత్రి డాక్టర్ బీఆర్ అంబేద్కర్ విగ్రహాన్ని ధ్వంసం చేసిన గుర్తుతెలియని దుండగులను వెంటనే అరెస్ట్ చేసి కఠినంగా శిక్షించాలని మాల మహానాడు నాయకులు ప్రభుత్వాన్ని కోరారు. మంగళవారం పెంట్లవెల్లి మాల మహానాడు కమిటీ ఆధ్వర్యంలో మండల కేంద్రంలోని గ్రామ పంచాయతీ ఆవరణలో విలేకరులతో మాట్లాడారు. దేశ నాయకుల విగ్రహాల దగ్గర సీసీ కేమరాలను ఏర్పాటు చేసి సెక్యూరిటీ ఏర్పాటు చేయాలని మరోమారు ఇలాంటి సంఘటనలు పునరావృతం కాకుండ చర్యలు తిసుకోవాలని వారు ప్రభుత్వాని కోరారు. ఈ కార్యక్రమంలో మాల మహానాడు మండల అధ్యక్షుడు మూలె రాముడు, ఉపాధ్యక్షుడు మోహన్, పట్టణ అధ్యక్షుడు బిజ్జె రవి, నాయకులు లాలయ్య, రమణ, కృష్ణ, రాజు, సిద్ధయ్య, సుధాకర్ తదితరులు ఉన్నారు.


పెంట్లవెల్లిలో మాట్లాడుతున్న మాల మహానాడు నాయకులు

పెద్దకొత్తపల్లిలో..

మహబూబ్‌నగర్ జిల్లా సమీపంలోని బోయిన్‌పల్లిలో అంబేద్కర్ విగ్రహాన్ని ధ్వంసం చేసిన దుండగులను శిక్షించాలని దళిత సంఘాల నాయకులు కోరారు. మంగళవారం మండల కేంద్రంలోని బస్టాండ్ చౌరస్తాలో దళిత సంఘాల ఆధ్వర్యంలో బీఆర్ అంబేద్కర్‌కు పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో దళిత సంఘాల నాయకులు పాల్గొన్నారు.

ఎద్దుల బండిని ఢీ కొట్టిన బైక్

- ఇద్దరికి తీవ్ర గాయాలు

కొల్లాపూర్, నమస్తే తెలంగాణ : కొల్లాపూర్, రామాపూర్ మధ్య సోమవారం మధ్యరాత్రి 1గంట సమయంలో ఓ ఎద్దుల బండి మోటర్ బైక్‌ను ఢీ కొట్టిన సంఘటనలో పెంట్లవెల్లి మండల కేంద్రానికి చెందిన ఇద్దరు యువకులు తీవ్రంగా గాయపడ్డారు. వీరు ప్రస్తుతం హైదరాబాద్ దవాఖానలో చికిత్స పొందుతున్నారు. కొల్లాపూర్‌లో సెకండ్ షో సినిమా చూసి మధ్యరాత్రి 1గంట సమయంలో పెంట్లవెల్లికి బైక్‌పై వెళ్తున్న అదేగ్రామానికి చెందిన రవితేజ(23), రాజు(24)లు రామాపూర్ సమీపంలో ఈతవనానికి కల్లు తీసుకురావడానికి వెళ్తున్న ఎద్దులబండిని ఢీ కొట్టారు. దీంతో వారికి తీవ్ర గాయాలయ్యాయి. వారికి కొల్లాపూర్ దవాఖానలో ప్రథమ చికిత్స చేసిన అనంతరం పరిస్థితి ఆందోళనకరంగా ఉండడంతో అదే రాత్రి హైదరాబాద్‌కు తరలించారు.

బాలామృతంపై అవగాహన


బాలామృతాన్ని తల్లిదండ్రులకు అందజేస్తున్న దృశ్యం

పెద్దకొత్తపల్లి : మండలంలోని కల్వకోల్ గ్రామ అంగన్‌వాడీలో బాలామృతంపై చిన్నారుల తల్లిదండ్రులకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా సర్పంచ్ విజేయుడు మాట్లాడుతూ చిన్న పిల్లల శరీరం ఎదుగుదల కోసం బాలామృతం ఎంతో ఉపయోగ పడుతుందన్నారు. రాష్ట్ర ప్రభుత్వం అంగన్వాడీ కేంద్రాల్లో చిన్నారుల ఎదుగుదలకు ఉపయోగ పడేందుకు పౌష్టికాహారం అందజేస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ లక్ష్మీనారాయణ, అంగన్‌వాడీ కార్యకర్తలు శ్రీలత, లక్ష్మి, పార్వతమ్మ, పద్మ తదితరులు ఉన్నారు.

చెన్నపురావుపల్లిలో గ్రామ సభ

పెద్దకొత్తపల్లి : మండలంలోని చెన్నపురావుపల్లిలో గ్రామపంచాయతీ ఆధ్వర్యంలో గ్రామసభ నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామానికి సంబంధించిన వివిధ పనులు చేపట్టేందుకు గ్రామసభ ద్వారా పలు తీర్మాణాలు చేశారు. సర్పంచ్ వెంకటస్వామి మాట్లాడుతూ గ్రామాభివృద్ధి కోసం గ్రామ పంచాయతీ నిధుల ద్వారా సీసీరోడ్లు, మురుగుకాలువలు, పైప్‌లైన్ల నిర్మాణాలు చేపట్టేందుకు గ్రామసభ నిర్వహిస్తున్నట్లు తెలిపారు. అదేవిధంగా గ్రామంలో వందశాతం మరుగుదొడ్ల నిర్మాణాలు చేపట్టేందుకు ప్రతి కుటుంబం సహకరించాలన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ కార్యదర్శి కృష్ణయ్య, గ్రామ పెద్దలు ఉన్నారు.

మహాగర్జన సభను విజయవంతం చేయండి

కొల్లాపూర్, నమస్తే తెలంగాణ : ఈనెల 5న రంగారెడ్డి జిల్లా శంషాబాద్‌లో నిర్వహించే మత్స్యకార బహిరంగ మహాగర్జనకు తరలివచ్చి సభను విజయవంతం చేయాలని టీఎంకే ఎంకేఎస్ రాష్ట్ర నాయకుడు సత్తయ్య పిలుపునిచ్చారు. మంగళవారం పట్టణంలో ఆయన విలేకరులతో మాట్లాడారు. శంషాబాద్‌లోని ఆర్‌బీ నగర్ గ్రౌండ్‌లో ఉదయం 10గంటలకు బస్టాండ్ నుంచి ప్రదర్శన ఉంటుందన్నారు. మైదాన ప్రాంత మత్స్య వృత్తి పరిరక్షణ,మత్స్యకారుల సంక్షేమం,అభివృద్ధి చట్టం ఏర్పాటు చేయాలని కోరారు. ఈ సభకు ప్రతి గ్రామం నుంచి ఇంటికో మనిషి, ఊరికో బండి శంషాబాద్‌కు తరలిరావాలని ఆయన మత్స్యకారులకు విజ్ఞప్తి చేశారు. ఈ సమావేశంలో ఆ సంఘం నాయకులు ఉన్నారు.


మాట్లాడుతున్న సత్తయ్య

కొల్లాపూర్‌టౌన్‌లో ఫాగింగ్

కొల్లాపూర్‌టౌన్ : పట్టణంలో దోమల నివారణ చర్యలను నగర పంచాయతీ అధికారులు చేపట్టారు. నగర కమిషనర్ రామలింగం ఆధ్వర్యంలో దోమల నివారణ చర్యల్లో భాగంగా ఆటోల ద్వారా ఫాగింగ్ పొగను వదిలే కార్యక్రమాన్ని మంగళవారం రాత్రి ముమ్మరంగా చేపట్టారు. గత కొంత కాలంగా దోమలు స్వైర విహారం చేయడంతో ఇబ్బందులు పడుతున్నామని పట్టణ వాసులు అధికారులు, ప్రజాప్రతినిధుల దృష్టికి తీసుకువచ్చారు. ఈ మేరకు స్పందించి నగర పంచాయతీ అధికారులు దోమల నివారణ చర్యలు చేపట్టడం పట్ల ప్రజలు హర్షం వ్యక్తం చేశారు.

నేటి నుండి అంతర్ రాష్ట్ర క్రికెట్ పోటీలు

అచ్చంపేట టౌన్ : అచ్చంపేట పట్టణంలోని ఎన్టీఆర్ స్టేడియంలో ప్రొఫెసర్ జయశంకర్ సార్ క్రికెట్ అసోసియేషన్ ఆధ్వర్యంలో జయశంకర్ స్మారక అంతర్ రాష్ట్ర క్రికెట్ టౌర్నమెంట్ బుధవారం నుంచి ప్రారంభం కానున్నట్లు క్రికెట్ అసోసియేషన్ అధ్యక్షుడు నర్సింహాగౌడ్, ఉపాధ్యక్షుడు మంజూర్ ఒక ప్రకటనలో తెలిపారు. పోటీలలో విజేతగా నిలిచే జట్టుకు రూ.లక్షతో పాటు, ట్రోఫీని అచ్చంపేట ఎమ్మెల్యే గువ్వల బాలరాజు అందజేయనుండగా, రన్నర్‌గా నిలిచిన జట్టుకు అచ్చంపేట నగర పంచాయతీ చైర్మన్ తులసీరాం రూ.50వేల ప్రైజ్ మనీతో పాటు ట్రోఫీని అందజేయన్నుట్లు తెలిపారు. బుధవారం ఉదయం 9:30 గంటలకు పాలమూరు పాంటర్స్– కేజీకే వారియర్స్ అచ్చంపేట జట్ల మధ్య పోటీని ఎమ్మెల్యే గువ్వల ప్రారంభించనున్నట్లు నిర్వాహకులు తెలిపారు.

సివిల్ అసిస్టెంట్ సర్జన్ పోస్టులకు.. దరఖాస్తుల ఆహ్వానం

అమ్రాబాద్ రూరల్ : మండలంలోని మన్ననూర్ ఐటీడీఏ పరిధిలో ఆదివాసీ గిరిజనులకు వైద్య సేవలు అందించేందుకు కాంట్రాక్ట్ ప్రాతిపదికన సివిల్ అసిస్టెంట్ సర్జన్‌గా (ఎంబీబీఎస్) పనిచేయుటకు దరఖాస్తు చేసుకోవాలని ఐటీడీఏ పీవో డాక్టర్ వెంకటయ్య మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. మాతా–శిశు ఆరోగ్యం, ఎపిడమిక్ బృందంలో పనిచేసేందుకు రెండు డాక్టర్ పోస్టులు ఉన్నాయన్నారు. వీటిలో వోసీ జనరల్ క్యాటగిరిలో 1, ఎస్సీ మహిళకు కేటాయించామన్నారు. ఎంబీబీఎస్ పూర్తి చేసి మెడికల్ బోర్డులో నమోదైన అభ్యర్థులు అర్హులన్నారు. అర్హులైన అభ్యర్థులు ఈ నెల 10వ తేదీలోగా మన్ననూర్ ఐటీడీఏ కార్యాలయంలో దరఖాస్తు చేసుకోవాలని సూచించారు.

4న లూయిస్ బ్రెయిలీ జయంతి

నాగర్‌కర్నూల్ టౌన్ : ఈ నెల 4వ తేదీన అంధుల పితామహుడు లూయిస్ బ్రెయిలీ 209వ జయంతి వేడుకలను జిల్లా సంక్షేమ శాఖాధికారి, మహిళా శిశు, వికలాంగులు, వయోవృద్ధుల శాఖ కార్యాలయంలో నిర్వహించనున్నట్లు జిల్లా సంక్షేమాధికారి ప్రజ్వల ఒక ప్రకటనలో తెలిపారు. అంధత్వం కలిగి వున్న దివ్యాంగులు పాల్గొని కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని కోరారు.

కృష్ణయ్యకు పోలీసు సేవా పథకం


కృష్ణయ్య

ఉప్పునుంతల : మండల కేంద్రంలోని పోలీస్‌స్టేషన్‌లో పనిచేస్తున్న ఏఎస్ఐ కృష్ణయ్య పోలీసు సేవా పథకానికి ఎంపికయ్యాడు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తనను పోలీసు సేవా పథకం అవార్డుకు ఎంపిక చేసిన ఉన్నతాధికారులకు కృతజ్ఞతలు తెలిపారు. జనవరి 26న గణతంత్ర దినోత్సవ వేడుకల్లో ఈ అవార్డును ప్రదానం చేయనున్నట్లు ఆయన వెల్లడించారు.

ఎంజేఆర్ ట్రస్టు ఆధ్వర్యంలో..
సంక్రాంతి సంబురాలు

- ఈ నెల 4,5,6 తేదీల్లో ముగ్గుల పోటీలు
- 10,11,12 తేదీల్లో కబడ్డీ పోటీల నిర్వహణ
- పాల్గొనే అన్ని టీమ్‌లకు ప్రోత్సాహకాలు
- ఎంజేఆర్ ట్రస్టు డైరెక్టర్ జక్కా రఘునందన్‌రెడ్డి


సమావేశంలో మాట్లాడుతున్న జక్కా రఘునందన్‌రెడ్డి

నాగర్‌కర్నూల్ టౌన్ : ఎంజేఆర్ ట్రస్టు ఆధ్వర్యంలో నియోజకవర్గంలో సంక్రాంతి సంబురాలు ఘనంగా నిర్వహించేందుకు ఏర్పాట్లు చేస్తున్నట్లు ట్రస్టు డైరెక్టర్, టీఆర్ఎస్ రాష్ట్ర నాయకుడు జక్కా రఘునందన్‌రెడ్డి తెలిపారు. మంగళవారం జిల్లా కేంద్రంలోని ఎమ్మెల్యే నివాసంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. ట్రస్టు ఆధ్వర్యంలో గత ఐదేళ్లుగా ఎన్నో సేవా కార్యక్రమాలు చేపడుతున్నామని, అందులో భాగంగా ఈసారి సంక్రాంతి సంబురాలు మరింత ఘనంగా నిర్వహించేందుకు ట్రస్టు డైరెక్టర్ ఎమ్మెల్యే సతీమణి మర్రి జమున ఆధ్వర్యంలో కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు తెలిపారు. సంక్రాంతి, స్వామి వివేకానంద జయంతి సందర్భంగా జాతీయ యువజన దినోత్సవాన్ని పురస్కరించుకొని నియోజకవర్గంలో ట్రస్టు ఆధ్వర్యంలో వివిధ పోటీలు నిర్వహించేందుకు ఎమ్మెల్యే మర్రి జనార్దన్‌రెడ్డి నిర్ణయించడం జరిగిందన్నారు. ఇందులో భాగంగా గ్రామస్థాయిలో, పట్టణంలో వార్డుల వారీగా ఈ నెల 4,5,6 తేదీల్లో ముగ్గుల పోటీలు నిర్వహిస్తామన్నారు. గ్రామీణ క్రీడగా జిల్లా కేంద్రంలోని జడ్పీ మైదానంలో 10,11,12 తేదీల్లో కబడ్డీ పోటీలు నిర్వహించనున్నట్లు తెలిపారు. నియోజకవర్గంలోని 120 గ్రామల్లో ఎన్ని జట్లుగా ఏర్పడినా కబడ్డీ పోటీలు నిర్వహిస్తామని, అందరికీ ప్రోత్సాహక బహుమతులు వుంటాయన్నారు. ముఖ్యంగా మహిళలకు ప్రాధాన్యత ఇవ్వనున్నట్లు తెలిపారు. పార్టీ కార్యాలయాల్లో దరఖాస్తు ఫారాలు ఉన్నాయని, ఈనెల 6వ తేదీలోగా అన్ని మండల కేంద్రాల్లోని టీఆర్ఎస్ పార్టీ కార్యాలయాల్లో దరఖాస్తులను ఇవ్వాలని సూచించారు. విజేతలకు 12న జాతీయ యువజన దినోత్సవం సందర్భంగా బహుమతులు అందజేయడం జరుగుతుందన్నారు. ఇందుకోసం మండలాల వారీగా కమిటీని నియమించామన్నారు. పోటీలకు ముఖ్యఅతిథిగా ఎంజేఆర్ ట్రస్టు డైరెక్టర్ మర్రి జమున పాల్గొంటారన్నారు. మండల స్థాయి ముగ్గుల పోటీలో గెలుపొందిన వారికి రూ.5వేలు, రూ.3వేలు, రూ.1500 విలువచేసే చీరలు, నియోజకవర్గస్థాయిలో ముగ్గుల పోటీల్లో గెలుపొందిన వారికి రూ.10 వేలు, రూ.5వేలు, రూ.3వేలు విలువ చేసే చీరలు అందించడం జరుగుతుందన్నారు. సమావేశంలో మార్కెట్ కమిటీ చైర్మన్ వెంకటయ్య, మండల అధ్యక్షుడు సుబ్బారెడ్డి, వేణుగోపాల్ గౌడ్, రమేష్‌గౌడ్, కౌన్సిలర్ హబీబ్, నాయకులు భాస్కర్‌గౌడ్, తిరుమల్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

కలెక్టర్, జేసీలకు శుభాకాంక్షలు తెలిపిన అధికారులు

నాగర్‌కర్నూల్ టౌన్ : నూతన సంవత్సరం సందర్భంగా పలువులు జిల్లా అధికారులు కలెక్టర్ శ్రీధర్, జేసీ సురేందర్‌కరణ్‌లకు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ నూతన సంవత్సరం సందర్భంగా ఈ ఏడాదంతా మరింత ఉత్సాహంతో ఉద్యోగులు, సిబ్బంది పని చేసి జిల్లా అభివృద్ధికి మరింత కృషి చేయాలని పిలుపునిచ్చారు. శుభాకాంక్షలు తెలిపిన వారిలో డీపీఆర్వో రామ్మోహన్‌రావు, డీఆర్వో మధుసూదన్‌నాయక్, కలెక్టరేట్ సిబ్బంది ఉన్నారు.


కలెక్టర్‌కు శుభాకాంక్షలు తెలుపుతున్న ఉద్యోగినులు


జేసీకి శుభాకాంక్షలు తెలుపుతున్న ఉద్యోగులు

జిజ్ఞాస పోటీల్లో విద్యార్థుల ప్రతిభ


విద్యార్థులను అభినందిస్తున్న ప్రిన్సిపాల్

నాగర్‌కర్నూల్ టౌన్ : జిల్లా స్థాయి జిజ్ఞాస పోటీలలో ప్రతిభ కనబరిచిన ప్రభుత్వ డిగ్రీ కళాశాల విద్యార్థులను ప్రిన్సిపాల్ మధుసూదన్‌శర్మ అభినందించారు. జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో కోఎడ్యుకేషన్‌లో జిల్లా స్థాయి జిజ్ఞాస పోటీల్లో భౌతికశాస్త్రం, చరిత్ర విభాగంలో ప్రథమ స్థానంలో నిలిచి రాష్ట్ర స్థాయికి విద్యార్థులు ఎంపికయ్యారు. వీరికి ప్రోత్సాహకంగా జీకే పుస్తకాలను అందజేశారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ మాట్లాడుతూ రాష్ట్రస్థాయిలో కళాశాలకు మంచి పేరు తీసుకురావాలని కోరారు. కార్యక్రమంలో లెక్చరర్లు కోదండరాములు, కృష్ణయ్య, హిమనేల, విద్యార్థులు సిద్ధార్థ మహజన్ పాల్గొన్నారు.

రాష్ట్ర స్థాయిలో విద్యార్థుల ప్రతిభ

పెద్దకొత్తపల్లి : తెలంగాణ ఎడ్యుకేషన్ డెవలప్‌మెంట్ సొసైటీ ఆధ్వర్యంలో రాష్ట్రంలో ఉన్న ప్రైవేట్ పాఠశాలలకు ఇటీవల నిర్వహించిన రాష్ట్ర స్థాయి క్రీడా పోటీల్లో మండల కేంద్రంలోని ఆల్‌సెయింట్స్ విద్యార్థులు రాష్ట్ర స్థాయి కబడ్డీ పోటీల్లో, పరుగుపందెం, హ్యాండ్ రైటింగ్ పోటీల్లో ప్రతిభ కనబర్చగా, వీరికి హోంమంత్రి నాయిని నర్సింహారెడ్డి బహుమతులు అందజేశారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రిన్సిపాల్ జోసేఫ్, యాజమాన్యం మనోజ్‌కుమార్, విశ్వేశ్వర్‌రెడ్డి, గోపాల్‌రావు అభినందించారు.

ప్రాజెక్టుల భూసేకరణకు..
రూ.330 కోట్లు అవసరం

- జిల్లా కలెక్టర్ శ్రీధర్
- ప్రభుత్వ ప్రత్యేక కార్యదర్శి ఎస్‌కే జోషి వీడియో కాన్ఫరెన్స్


వీ.సీలో పాల్గొన్న కలెక్టర్, జేసీ, నీటిపారుదల శాఖాధికారులు

నాగర్‌కర్నూల్‌టౌన్ : మార్చి చివరి నాటికి ప్రాజెక్టుల భూ సేకరణ కోసం రూ.330 కోట్లు అవసరమని జిల్లా కలెక్టర్ శ్రీధర్ తెలిపారు. మంగళవారం రాష్ట్ర నీటిపారుదలశాఖ కమిషనర్, ప్రత్యేక ప్రభుత్వ కార్యదర్శి ఎస్‌కే జోషి జిల్లా కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా


వీ.సీలో మాట్లాడుతున్న ఎస్.కె.జోషి

ఆయన మాట్లాడుతూ ప్రాజెక్టుల భూసేకరణ ఆర్థిక సంవత్సరం చివరి వరకు ఎంత బడ్జెట్ కావాలో వివరాలు అడిగి తెలుసుకున్నారు. జిల్లా కలెక్టర్ సమాధానమిస్తూ జిల్లాలో ప్రాజెక్టులకు భూసేకరణ కోసం ఇప్పటి వరకు రూ.126.18 కోట్లు విడుదల చేశారని, ఇందులో ఇప్పటికే రూ.125.86 కోట్లు ఖర్చు చేశామన్నారు. ఆర్థిక సంవత్సరం ముగిసే మార్చి చివరికల్లా కొనసాగుతున్న భూసేకరణ కోసం ఇప్పటి వరకు రూ.330.52 కోట్లు అవసరమని తెలిపారు. ఇందులో ఎంజీకేఎల్ఐ, పీఆర్ఎల్ఐ, భీమా, డిం డి బ్యాలెన్సింగ్, ఎత్తిపోతల ప్రాజెక్టులు ఉన్నాయన్నారు. ముఖ్యంగా పీఆర్ఎల్ఐ ప్రాజెక్టుకు 133.83 కోట్లు అవసరమని, ఇందులో ఇప్పటికే రూ.86.0 కోట్లకు అవార్డు పాస్ చేయడం జరిగిందని వివరించారు. ఈ వీసీలో సంయుక్త కలెక్టర్ సురేందర్‌కరణ్, ఆర్డీవో శ్రీనివాసులు, ఎస్‌డీసీ శ్రీరాములు, నీటి పారుదల అధికారులు పాల్గొన్నారు.

కల్వకుర్తి

ntnews.com ntngkl.com



దివ్యాంగులకు ఆర్థిక సాయం అందిస్తున్న విద్యార్థులు

దివ్యాంగులకు ఆర్థిక సాయం

కల్వకుర్తి రూరల్ : కల్వకుర్తి పట్టణంలోని వికాస్ టెక్నో పాఠశాలలో మంగళవారం సోచ్ స్వచ్ఛంద సంస్థకు చెందిన దివ్యాంగులకు పాఠశాల విద్యార్థులు ఆర్థిక సాయం అందించారు. పాఠశాలలో సోచ్ సంస్థకు చెందిన దివ్యాంగులు సంగీత విభావరిని నిర్వహించారు. వారికోసం పాఠశాల విద్యార్థులు, ఉపాధ్యాయులు రూ. ఇరవై వేల రెండు వందల ఎనభై రూపాయలు విరాళాలుగా సేకరించి వారికి అందజేశారు. ఈ సందర్భంగా విద్యార్థులకు సోచ్ సంస్థ సభ్యులు సర్టిఫికెట్లు, మెడల్స్ అందించారు. కార్యక్రమంలో ప్రిన్సిపాల్ ప్రశాంత్, ఉపాధ్యాయులు రాఘవాచారి, రాజేశ్, రాము, విద్యార్థుల తల్లిదండ్రులు ఉన్నారు.

ఎస్టీయూటీఎస్ క్యాలెండర్, డైరీ ఆవిష్కరణ

కల్వకుర్తి రూరల్ : పట్టణంలోని జడ్పీ బాలికల ఉన్నత పాఠశాలలో మంగళవారం ఎస్టీయూటీఎస్ మండలాధ్యక్షుడు ఎం.వెంకటేశం ఆధ్వర్యంలో ఎస్టీయూటీఎస్, ఉపాధ్యాయ సంఘం 2018 డైరీ, క్యాలెండర్ ఆవిష్కరణ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి నగరపంచాయతీ చైర్మన్ రాచోటీ శ్రీశైలం, ఎంఈవో బాసునాయక్ ముఖ్య అతిథులుగా హాజరై క్యాలెండర్, డైరీలను ఆవిష్కరించారు. కార్యక్రమంలో సంఘం ప్రధాన కార్యదర్శి భార్గవి, పాఠశాల హెచ్ఎం శివకుమారి, అనురాధ, రామకృష్ణ, శ్రీను, చెన్నకేశవులు, సంఘం సభ్యులు ఉన్నారు.

గ్రామాల్లో ఆశ వర్కర్లు విధిగా సేవలు అందించాలి

వంగూరు : గ్రామాల్లో ఆశ వర్కర్లు విధిగా సేవలు అందించాలని మండల వైద్యాధికారులు స్వర్ణలత, నాగరాజు కోరారు. మగళవారం మండల కేంద్రంలోని ప్రభుత్వ దవాఖానలో ఆశ వర్కర్లకు నెలవారి సమీక్షను నిర్వహించారు. ఈ సందర్భంగా వైద్యాధికారులు మాట్లాడుతూ గ్రామాల్లో గర్భిణులను గర్తించి వారు ప్రభుత్వ దవాఖానల్లో కాన్పులు జరుపుకునేలా వారిని చైతన్యం చేయాలన్నారు. ప్రభుత్వం అందిస్తున్న పథకాలను వారికి తెలియజేయాలన్నారు. కార్యక్రమంలో సూపర్‌వైజర్లు స్వర్ణలత, విజయలక్ష్మి, నాగరాజు, హెల్త్ అసిస్టెంట్ మేషక్, ఏఎన్ఎంలు పాల్గొన్నారు.

నేడు విద్యార్థులకు వ్యాసరచన పోటీలు

కల్వకుర్తిటౌన్ : సావిత్రీబాయి పూలే జయంతి సందర్భంగా పట్టణంలోని గిరిజన ఆశ్రమ పాఠశాలలో బుధవారం ఉదయం పది గంటలకు వ్యాస రచన పోటీలు నిర్వహిస్తున్నట్లు బీసీ సబ్‌ప్లాన్ తాలూకా కమిటీ అధ్యక్షుడు రాజేందర్ మంగళవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. తెలుగు, ఇంగ్లిషు మీడియం విద్యార్థులకు జూనియర్, సీనియర్‌లుగా విభజించి వేర్వేరుగా పోటీలు నిర్వహిస్తున్నామని తెలిపారు. పాల్గొన్న విద్యార్థులందరికీ సావిత్రీబాయి పూలే చిత్ర పటాలను అందజేయబడునని, పోటీల్లో విద్యార్థులు అధిక సంఖ్యలో పాల్గొని బహుమతులు పొందాలని సూచించారు.

విద్యార్థులకు పరీక్ష ప్యాడ్లు పంపిణీ

వెల్దండ : మండలంలోని రాచూర్ గ్రామంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాల విద్యార్థులకు రాజమౌళి, లక్ష్మి ప్రసన్నలు తన సొంత ఖర్చుతో ప్యాడ్లను అందజేశారు. ఈ సందర్భంగా మంగళవారం పాఠశాలలో సమావేశం నిర్వహించారు. పదో తరగతి చదువుతున్న 25 మంది విద్యార్థులకు ప్యాడ్లు అందజేసినట్లు హెచ్ఎం శ్రీనివాసులు తెలిపారు. విద్యార్థులు లక్ష్యంతో చక్కగా చదివి 100 శాతం మార్కులు సాధించాలన్నారు. ఈ సందర్భంగా రాజమౌళి, లక్ష్మి ప్రసన్నలకు వారు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు ఆనంద్, లక్ష్మణ్, రవి, రాజ్యలక్ష్మి తదితరులు ఉన్నారు.



విద్యార్థులకు ప్యాడ్లు అందజేస్తున్న దృశ్యం

భూ నిర్వాసితులకు న్యాయం చేసేందుకు..

ప్రభుత్వం కృషి

- వెల్దండ తహసీల్దార్ సైదులు
- వినతి పత్రం అందజేసిన గోకారం, ఎర్రపల్లి గ్రామస్తులు



తహసీల్దార్ సైదులుకు వినతి పత్రం అందజేస్తున్న గోకారం, ఎర్రపల్లి భూ నిర్వాసితులు

వెల్దండ : డిండి ఎత్తిపోతల పథకంలో భాగంగా భూములు, ఇళ్లు కోల్పోతున్న రైతులకు ప్రభుత్వం అన్ని విధాల న్యాయం చేస్తుందని వెల్దండ తహసీల్దార్ సైదులు అన్నారు. మంగళవారం వెల్దండ మండలం గోకారం, ఎర్రపల్లి గ్రామాల్లో డిండి ఎత్తిపోతల పథకం రిజర్వాయర్, కాల్వ తవ్వకాల్లో భూములు, ఇళ్లు కొల్పోతున్న రైతులు గోకారం ఎంపీటీసీ లక్ష్మమ్మ ఆధ్వర్యంలో వెల్దండకు చెరుకొని న్యాయం చేయాలని తహసీల్దార్‌కు వినతి పత్రం అందజేశారు. రిజర్వాయర్ కట్టడంతో దాదాపు 120 ఇళ్లు, భూములు కోల్పోతున్నామని తిరిగి ఇళ్లు, భూములు ఇవ్వాలని కోరారు. భూ సేకరణ చట్టం ప్రకారం భూములు, ఇళ్లు కోల్పోయో నిర్వాసితులకు న్యాయం చేసేందుకు ప్రభుత్వం కృషి చేస్తుందన్నారు. దీనిపై ప్రభుత్వాని నివేదిక అందజేస్తానని తహసీల్దార్ తెలిపారు. కార్యక్రమంలో డీసీసీ అధికార ప్రతినిధి విజయ్‌కుమార్‌రెడ్డి, నాయకులు పర్వత్‌రెడ్డి, శ్రీనుయాదవ్, మోతిలాల్,పుల్లయ్య,సర్పంచ్ గోజీ,ఉపసర్పంచ్ భాస్కారాచారి, వార్డు సభ్యుడు,టీఆర్ఎస్ నేత ఎర్రపల్లి శ్రీను, రాంపాల్, కసిని, కొండల్, భాస్కర్‌రెడ్డి, లాలు ఉన్నారు.

గాలి కుంటు నివారణ టీకాల పంపిణీ

కల్వకుర్తి రూరల్ : గ్రామీణ ప్రాంత పాడి పశువులకు తెలంగాణ పశువైద్యశాఖ ఆధ్వర్యంలో ఉచితంగా అందిస్తున్న గాలికుంటు నివారణ మందులను సద్వినియోగం చేసుకోవాలని కల్వకుర్తి మండల పశువైద్యులు పవన్‌కుమార్ పాడిరైతులను కోరారు. మంగళవారం మండలంలోని లింగసానిపల్లి గ్రామంలోని పశువులకు గాలికుంటు వ్యాధి నివారణ మందులను పంపిణీ చేశారు. గ్రామంలో మొత్తం 280పశువులకు ఈ నివారణ టీకాలను వేసినట్లు ఆయన తెలిపారు. ప్రతి పాడి రైతు తమ పశువులకు గాలి కుంటు నివారణ టీకాలను, మందులను అందించాలని, వ్యాధి లక్షణాలను, పాటించాల్సిన అంశాలపైన వివరించారు. ఈ కార్యక్రమంలో పశువైద్యసిబ్బంది రవీందర్ రెడ్డి, లక్ష్మి, ఫణీందర్‌రెడ్డి, మధు, మన్నాన్, వెంకటేశ్ , పాడి రైతులు తదితరులు ఉన్నారు.



గాలి కుంటు మందులను పంపిణీ చేస్తున్న దృశ్యం



ముఖ్యమంత్రి కేసీఆర్‌కు శుభాకాంక్షలు తెలుపుతున్న సుధాకర్

సీఎంకు శుభాకాంక్షలు తెలిపిన ఆర్టీసీ ఉద్యోగి

కల్వకుర్తి, నమస్తే తెలంగాణ : నూతన సంవత్సరాన్ని పురస్కరించుకుని ముఖ్యమంత్రి కేసీఆర్‌కు ఆర్టీసీ ఉద్యోగి వారణాసి సుధాకర్ శుభాకాంక్షలు తెలిపారు. బస్‌భవన్‌లో ఆన్ డ్యూటీపై పనిచేస్తున్న కల్వకుర్తి ఆర్టీసీ డిపోకు చెందిన సుధాకర్ ప్రగతిభవన్‌లో ముఖ్యమంత్రిని కలిసి నూతన సంవత్సర అభినందనలు తెలిపారు. బంగారు తెలంగాణ దిశగా రాష్ట్రాన్ని ముందుకు తీసుకెళ్తున్న ముఖ్యమంత్రి కేసీఆర్‌కు భగవంతుడు ఆయుఃరారోగ్యాలు ప్రసాదించాలని తాను కోరుకున్నట్లు సుధాకర్ తెలిపారు.

బోరు మోటరును ప్రారంభించిన చైర్మన్



బోరు మోటరును ప్రారంభిస్తున్న చైర్మన్ శ్రీశైలం

కల్వకుర్తిటౌన్ : పట్టణ పరిధిలోని సిలార్‌పల్లి రోడ్డులో గల ఈదుల్ చెరువు దగ్గర మంగళవారం నగరపంచాయతీ చైర్మన్ శ్రీశైలం కొబ్బరికాయ కొట్టి బోరు మోటరును ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పట్టణంలో తాగునీటి ఎద్దడి నివారించడానికి కృషి చేస్తున్నామని తెలిపారు. పట్టణంలో నీటి ఎద్దడి ఉన్న కాలనీలకు ట్యాంకర్ల ద్వారా తాగునీటిని సరఫరా చేయనున్నట్లు ఆయన పేర్కొన్నారు. కార్యక్రమంలో నాయకులు పద్మా జగదీష్, పట్టణ వాసులు, నగరపంచాయతీ సిబ్బంది పాల్గొన్నారు.

ముదిరాజ్ సంఘం మండల కన్వీనర్‌గా బండారి నర్సింహ

ఊర్కొండ : మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన ముదిరాజ్ సంఘం సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా ముదిరాజ్ సంఘం అధ్యక్షుడు నిరంజన్ ముదిరాజ్ పాల్గొని మండల ముదిరాజ్ సంఘం కన్వీనర్‌గా బండారి నర్సింహ, కో కన్వీనర్‌గా బండారి ఆశోక్‌లను ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా ఆయన నూతనంగా ఎన్నుకున్న మండల కన్వీనర్, కోకన్వీనర్‌లకు పలు సూచనలు చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ మండలంలోని అన్ని గ్రామాల్లోని ముదిరాజ్ కులస్తులను ఏకతాటిపైకి తేవాలని, గ్రామాల్లో ముదిరాజ్ గ్రామ సంఘాలను ఏర్పాటు చేసిన అనంతరం మండల కమిటీని ఎన్నుకోవడానికి కృషి చేయాలన్నారు. కార్యక్రమంలో మల్లేష్, బాల కృష్టయ్యతో పాటు ముదిరాజ్ కులస్తులు పాల్గొన్నారు.

60ఏళ్ల కాంగ్రెస్ పాలనలో అభివృద్ధి శూన్యం

వెల్దండ : 60 ఏళ్ల కాంగ్రెస్ పాలనలో అభివృద్ధి జరిగింది శూన్యమని బీజేపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఆచారి అన్నారు. మంగళవారం మండలంలోని రాఘాయిపల్లి గ్రామంలో పలువురు కాంగ్రెస్ కార్యకర్తలు, మహిళలు ఆచారి సమక్షంలో బీజేపీలో చేశారు. అంతకముందు బండోనిపల్లిలో స్వచ్ఛ బారత్ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. నియోజకవర్గంలో ప్రజలు అనేక ఇబ్బందులు పడుతుంటే సమస్యలను గాలి కొదిలి ఎమ్మెల్యే వంశీచంద్‌రెడ్డి ఆస్ట్రేలియా విదేశి పర్యనలు చేస్తుండని ఎద్దేవ చేశారు. కేంద్ర ప్రభుత్వ పథకాలను ప్రజలు సద్వినియోగపర్చుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో మండలాధ్యక్షుడు బాలస్వామి, నాయకులు తిర్మల్‌రెడ్డి, మల్లారెడ్డి, శేఖర్‌రెడ్డి, గ్యాస్ శ్రీను, కృష్ణారెడ్డి, మట్టపరమేష్‌గౌడ్, అంజియాదవ్ ఉన్నారు.



మాట్లాడుతున్న ఆచారి

జాతీయ స్థాయిలో ప్రతిభ కనబర్చిన విద్యార్థులకు సన్మానం



సిలాట్ క్రీడాకారులకు సన్మానం చేస్తున్న దృశ్యం

కల్వకుర్తి, నమస్తే తెలంగాణ : ముంబైలో జరిగిన జాతీయ స్థాయి పింకాక్ సిలాట్ పోటీల్లో తెలంగాణ రాష్ట్రం నుంచి ప్రాతినిథ్యం వహించిన కల్వకుర్తికి చెందిన విద్యార్థులు అత్యంత ప్రతిభ కనబర్చారు. మాస్టర్ కిరణ్ నాయక్ ఆధ్వర్యంలో కల్వకుర్తికి చెందిన 6 మంది విద్యార్థులు పోటీలలో పాల్గొనగా, అందులో సతీష్ సిల్వర్ మెడల్ సాధించి థాయిలాండ్‌లో జరిగే అంతర్జాతీయ స్థాయిలో జరిగే సిలాట్ పోటీలకు అర్హత సాధించాడు. అదేవిధంగా అనూష, సురేశ్‌లు జాతీయ స్థాయిలో ప్రశంసా పత్రం సాధించారు. వీరిని కల్వకుర్తిలో వివిధ సంఘాల ప్రతినిధులు సన్మానించారు. కార్యక్రమంలో సదానందం, ఖలీల్, అజ్మల్, ఖుద్ధుస్, సమీ, మంజూ, ఆసీఫ్, సిరాజ్ తదితరులు పాల్గొన్నారు.



మండల కన్వీనర్‌గా నర్సింహను ఎన్నుకుంటున్న దృశ్యం

ఇంటి వద్దకే.. వైద్యం

- ఏఎన్‌ఎంలకు ద్విచక్ర వాహనాలు అందజేత
- 'రెక్కలు' కొత్త పథకం ద్వారా పంపిణీ
- ఉత్తర్వులు జారీ చేసిన వైద్య ఆరోగ్యశాఖ కమిషనర్
- ఒక్కొక్కరికి రూ.10వేల సబ్సిడీ
- జిల్లా వ్యాప్తంగా 178 సబ్‌సెంటర్లు
- 202 మంది ఏఎన్‌ఎంలకు లబ్ధి
- ఈ నెలలో వాహనాలు పంపిణీకి శ్రీకారం
- గ్రామీణ ప్రాంతాలలో మెరుగుపడనున్న వైద్య సేవలు


లింగాలలోని సబ్‌సెంటర్


రోగులకు సేవలు అందిస్తున్న ఏఎన్‌ఎంలు (ఫైల్)


అచ్చంపేటలో శిక్షణ పొందుతున్న ఏఎన్‌ఎంలు (ఫైల్)

అచ్చంపేట, నమస్తే తెలంగాణ: గ్రామీణ పల్లెలు, ప్రాంతాలలో ప్రభుత్వ అత్యవసర వైద్య సేవలు అందుబాటులో ఉంచేందుకు తెలంగాయ సర్కారు అనేక చర్యలు తీసుకుంటోంది. అందులో భాగంగా ప్రభుత్వం మరో ముందడుగు వేసి గ్రామాలకు వెళ్లి ప్రభుత్వ వైద్య సేవలు అందిస్తున్న క్షేత్రస్థాయి సిబ్బందిని మరింత ప్రోత్సహించేందుకు రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖ కమిషనర్ ద్విచక్ర వాహనాలు అందించేందుకు 'రెక్కలు' అనే కొత్త పథకం అమలులోకి తీసుకొచ్చారు. ఈ పథకం కింద రూ. 10వేల సబ్సిడీతో వాహనాలు సమకూర్చనున్నారు. ఏఎన్‌ఎం, రెండవ ఏఎన్‌ఎంలకు ద్విచక్ర వాహనాలు అందించేందుకు శ్రీకారం చుట్టారు. జాతీయ ఆరోగ్య మిషన్ ద్వారా రెక్కల పథకం కింద ద్విచక్ర వాహనాలు అందిస్తున్నది. భారీ సంఖ్యలో వాహనాలు కొనుగోలు చేస్తుండగా సదరు కంపెనీలు వాహనాల రేట్లు రూ. 3వేల నుంచి రూ. 5వేల వరకు తగ్గింపు నిస్తుండగా, మిగతా డబ్బులు నెల నెలా వాయిదాల పద్ధతిలో చెల్లించాల్సి ఉంటుంది. నాగర్‌కర్నూల్ జిల్లా వ్యాప్తంగా 178 సబ్‌సెంటర్లు ఉండగా 202 మంది ఏఎన్‌ఎంలు పనిచేస్తున్నారు. వారందరికి వాహనాలు అందించేందుకు జిల్లా వైద్య ఆరోగ్యశాఖ నుంచి దరఖాస్తులు చేసుకున్నారు. జనవరి నెలలో జిల్లాలో వాహనాలు పంపిణీకి నోచుకోనున్నాయి.

సకాలంలో గ్రామాలకు చేరుకోలేక పోవడంతోనే..

అత్యవసర సమయంలో గ్రామీణ ప్రాంత ప్రజల వద్దకు ఏఎన్‌ఎంలు, రెండో ఏఎన్‌ఎంలు చేరుకోని సకాలంలో వైద్య సేవలు అందించాలంటే రవాణా సదుపాయం అందుబాటులో ఉండాలి. ఏఎన్‌ఎంలు ప్రధానంగా గ్రామాలు, పల్లెలకు వెళ్లి వైద్య సేవలు అందించాల్సి ఉంటుంది. అక్కడకి వెళ్లాలంటే బస్సులు, ఇతర ప్రైవేట్ వాహనాలలో వెళ్తున్నారు. బస్సులు సకాలంలో అందకుంటే అనేక ఇబ్బందులు పడి వెళ్తున్నారు. అలాంటి సందర్భాల్లో విధులకు ఆలస్యంగా వెళ్లడం, అత్యవసర సమయంలో వైద్యసేవలు ఆలస్యం కావడం వల్ల ప్రజల్లో నమ్మకం కోల్పోయే పరిస్థితులు ఉన్నాయి. ఏఎన్‌ఎంలు గ్రామాలలో అనేక సేవలు అందిస్తున్నారు. రవాణా సమస్య మూలంగా ఏఎన్‌ఎంలు అనేక సమస్యలు ఎదుర్కొంటున్నారు. దీంతో రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖ కమిషనర్ కొత్తగా ఆలోచించి గ్రామీణ ప్రజలకు సకాలంలో వైద్య సేవలు అందించేందుకు కొత్త పథకాన్ని తీసుకువచ్చి వైద్య సేవలో మార్పుకు శ్రీకారం చుట్టారు. రవాణా సదుపాయం సమస్యను అధిగమించి గ్రామీణ పేద ప్రజలకు ఇంటివద్దకే వెళ్లి వైద్య సేవలు అందించే విధంగా చర్యలు చేపట్టింది.

జిల్లాలో 178 సబ్‌సెంటర్లు..

జిల్లా వ్యాప్తంగా 178 సబ్‌సెంటర్లు ఉండగా అందులో ఏఎన్‌ఎంలు, రెండవ ఏఎన్‌ఎంలు కలిసి మొత్తం 202 మంది పనిచేస్తున్నారు. ప్రతి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలో 5వేల జనాభాకు ఒకటి చొప్పున ఆరోగ్య ఉప కేంద్రాలు (సబ్‌సెంటర్లు) పనిచేస్తున్నాయి. ఒక్కో సబ్‌సెంటర్ పరిధిలో ఏఎన్‌ఎం, రెండవ ఏఎన్‌ఎంలు పనిచేస్తున్నారు. సంబంధిత ప్రాథమిక ఆరోగ్య కేంద్రం



డాక్టర్ నియంత్రణలో పనిచేస్తారు. ఒక్కొక్క సబ్‌సెంటర్ పరిధిలో రెండు నుంచి నాలుగు గ్రామాల వరకు ఉంటాయి. ఈ గ్రామాలకు నిత్యం వెళ్లి ప్రజలకు కావాల్సిన అత్యవసర వైద్యసేవలు అందిస్తూ ఉంటారు. ప్రతి బుధ, శనివారాల్లో మాత్రం టీకాలు వేయడం జరుగుతుంది. అంటువ్యాధులు ప్రబలకుండా తీసుకోవాల్సిన జాగ్రత్త చర్యలు, బాలింతలు, గర్భిణుల పట్ల ఎప్పటికప్పుడు పర్యవేక్షణ, ఇతర వ్యాధులపై అవగాహన కల్పించడం, పరిధిలోని పాఠశాలలకు వెళ్లి విద్యార్థులకు వైద్య పరీక్షలు నిర్వహించడం, ఆరోగ్య జాగ్రత్తలు చెప్పడం, గ్రామాలలో పారిశుధ్యంపై అవగాహన పెంచడం, స్పెషల్ డ్రైవ్ కార్యక్రమాలు తీసుకోవడం జరుగుతుంది. అంగన్‌వాడీ కేంద్రాలకు వెళ్లి పిల్లల ఆరోగ్యాన్ని తెలుసుకోవడం, గ్రామాలలో ఇతర ఏమైనా వ్యాధులు ప్రబలితే ప్రత్యేక క్యాంపులు, కార్యక్రమాలు చేపట్టడం, బాధితులకు అండగా ఉండి వైద్య సేవలు కొనసాగిస్తున్నారు. గ్రామాలలో ఏవరు వచ్చినా ముందుగా ఏఎన్‌ఎం గురించి వాకాబు చేస్తారు. సంబంధిత పీహెచ్‌సీలకు సమావేశాలకు వెళ్లాల్సి ఉంటుంది. ఈ విధంగా గ్రామాలలో వైద్యపరంగా క్షేత్రస్థాయిలో ప్రధాన భూమిక వహిస్తున్న ఏఎన్‌ఎం, రెండవ ఏఎన్‌ఎంల సేవలను గుర్తించిన ప్రభుత్వం వారికి అండగా నిలబడేందుకు 'రెక్కలు' కొత్త పథకాన్ని తీసుకురావడం జరిగింది.

ఇంటి వద్దకే వైద్య సేవలు

ఏఎన్‌ఎంలకు స్కూటీలు అందించడం ద్వారా మారుమూల గ్రామాలు, పల్లెలలో ఇంటి వద్దకే ప్రభుత్వ వైద్య సేవలు మరింత చేరువ కానున్నాయి. స్కూటీలు అందించడం వల్ల ఏఎన్‌ఎంలు నేరుగా గ్రామాలకు వెళ్లి సకాలంలో వైద్య సేవలు అందించే అవకాశం ఉంటుందని ప్రభుత్వం భావిస్తోంది. ఒక్కో వాహనం కొనుగోలుకు రూ. 10వేలు సబ్సిడీ అందించేందుకు నిర్ణయించింది. జిల్లా వ్యాప్తంగా 202 మంది ఏఎన్‌ఎంలకు ప్రభుత్వం రూ. 20లక్షల సబ్సిడీ భరిస్తున్నది. ప్రభు త్వం ఇచ్చే సబ్సిడీతో పాటు ఆయా వాహన కంపెనీలు ప్రతి వాహనానికి రూ. 3వేల నుంచి రూ. 5వేల వరకు ధర తగ్గించి ఇచ్చేలా చర్యలు చేపట్టింది. స్కూటి వాహనం ధర రూ. 45 వేల నుంచి రూ. 60 వేల వరకు అవుతుండగా సబ్సిడీ పోను మిగిలిన డబ్బులను ఎఫ్‌డీఎఫ్‌సీ బ్యాంకు ద్వారా రుణం ఇప్పించి వాహనం సమకూర్చనున్నారు. మిగిలిన డబ్బులను ప్రతినెల వాయిదాల పద్ధతిలో చెల్లించాల్సి ఉంటుంది. అయితే వాహనాల ఏర్పాటుతో ప్రజలకు సకాలంలో అందడంతో పాటు వైద్య సామగ్రిని మారుమూల గ్రామాలకు తీసుకెళ్లడం కూడా సులభతరమవుతుంది. వాహనాలు సమకూర్చడం వల్ల ఏఎన్‌ఎంలు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

202 ఏఎన్‌ఎంల దరఖాస్తులు పంపించాం



జిల్లాలో 202 ఏఎన్‌ఎంలు ఉన్నారు. వారందరు వాహనాల కోసం దరఖాస్తులు పంపడం జరిగింది. హెచ్‌డీఎఫ్‌సీ బ్యాంకు ద్వారా అందించనున్నారు. అన్ని సిల్వర్ కలర్‌లో వాహనాలు అందించనున్నట్లు తెలిసింది. ఈనెలలో పంపిణి చేసే అవకాశం ఉంది. స్కూటీలు అందించడం వల్ల గ్రామీణ ప్రజలకు మెరుగైన వైద్య సేవలు మరింత సత్వరంగా అందించేందుకు అవకాశం ఉంటుంది. పల్లెలు, గ్రామాలు, తండాలు, గూడెంలలో పర్యటించేందుకు అనుకూలంగా ఉంటుంది. అందరి దరఖాస్తులను పంపడం జరిగింది.

- డాక్టర్ సుధాకర్‌లాల్, ఇన్‌చార్జి డీఎంహెచ్‌వో

జోరుగా వరినాట్లు

- కొల్లాపూర్ నియోజకవర్గంలో జలాశయాలకు జలకళ
- వరిపైనే రైతుల గురి..
- పెరుగనున్న సాగు విస్తీర్ణం
- 42వేల ఎకరాలకు పైగా సాగు
- ముమ్మరంగా వరినాట్లు


కుడికిళ్ల శివారులో చెరువు కింద వేసిన వరినాట్లు


వరితుకాన్ని తొంచుతున్న కూలీలు

కొల్లాపూర్, నమస్తే తెలంగాణ: తెలంగాణ సీఎం కేసీఆర్ రైతుల పాలిట ఆపద్భాంధవుడయ్యారు. పెండింగ్‌లో ఉన్న కల్వకుర్తి ఎత్తిపోతల పథకం పనులను యుద్ధ ప్రాతిపాదికన పూర్తి చేయించి రబీ పంటల సాగుకోసం కృష్ణానది జలాలను నాగర్‌కర్నూల్ జిల్లా ప్రాంతాలకు విడుదల చేశారు. దీంతో రెండవ పంట రబీ సాగుకోసం నాగర్‌కర్నూల్ జిల్లాలోని అచ్చంపేట, నాగర్‌కర్నూల్, కొల్లాపూర్ నియోజకవర్గాల్లోని చెరువులను కృష్ణాజలాలతో నింపారు. దీంతో యాసంగిలో ఆరుతడి పంటగా వేసిన వేరుశనగనే కాకుండా నీటి వనరుల కింద వరి అధిక విస్తీర్ణంలో సాగు చేస్తున్నారు.

ఈ మారు కొత్తగా కల్వకుర్తి నియోజకవర్గంలోని కొంత భాగానికి కృష్ణానది జలాలు కాలువల వెంట పరుగులు పెడుతూ చెరువు, కుంటలు నింపారు. ఆయా నియోజకవర్గాల్లోని చెరువు, కుంటల కింద ఉన్న పొలాలో వరినాట్లు పెడుతున్నారు. కొల్లాపూర్ నియోజకవర్గంలోని ఎల్లూరు, సింగవట్నం రిజర్వాయర్లతో పాటు ఎంజీకేఎల్ఐ రెండవ లిఫ్ట్‌లో భాగంగా జొన్నలబొగుడ, మూడో లిఫ్ట్ గుడిపల్లి రిజర్వాయర్లు నీటి మట్టంతో నిండి ఉండడంతో తద్వారా ఆ నియోజకవర్గాలకు కృష్ణాజలాలు పరుగులు పెడుతున్నాయి. వానాకాలంలో సాగు చేసిన వరిపంటలు గత నెలలో కోతలు పడ్డాయి. ఆ వెంటనే వరిలో స్వల్పకాలిక రకాలైన 1010 రకం వరి తూకాలు పెట్టుకున్న రైతులు తుకాలు ముదరక ముందే రైతులు తమ పొలాలను కరిగెట్లు చేసి కూలీలతో వరినాట్లు పెట్టిస్తున్నారు.

ఇదిలా ఉండగా కొల్లాపూర్ నియోజకవర్గంలోనే అతి పెద్ద రిజర్వాయర్ అయిన శ్రీవారి సముద్రం రిజర్వాయర్ కింద సింగవట్నం, మాచినేనిపల్లి, చౌటబెట్ల, నర్సింహాపూర్, నర్సింగరావుపల్లి, పెంట్లవెల్లి, రామాపూర్, ఎన్మన్‌బెట్ల గ్రామాల శివారులో నాన్ ఆయకట్టు కలుపుకొని మొత్తం పదివేల ఎకరాల విస్తీర్ణంలో, ఎల్లూరు రిజర్వాయర్ కింద 200 ఎకరాల్లో వరిసాగవుతుంది.

కొల్లాపూర్ మండలంలో ఏడు నోటిఫైడ్ చెరువులు, 68 పంచాయతీరాజ్ కుంటలు, బావులు, బోర్ల కింద వరిసాగయ్యేది మొత్తం కలుపుకొని 4800 ఎకరాల్లో వరినాట్లు పడనున్నాయి. బావులు, బోర్లు, చెరువులు, కుంటల కింద కొందరు రైతులు ఇప్పటికే వరినాట్లు పెట్టగా మరి కొన్ని చోట్ల వరినాట్లు పెట్టుట కోసం ట్రాక్టర్లతోనూ, ఎద్దులతోను కరిగెట్లు చేస్తున్నారు. రెండో లిఫ్ట్ జొన్నలబొగుడ రిజర్వాయర్ ద్వారా కోడేరు మండలంలో 9వేల ఎకరాల పై చిలుకు, ఇదే రిజర్వాయర్ ద్వారా పెద్దకొత్తపలి మండలంలోని సాతాపూర్, గంట్రావ్‌పల్లి, నారాయణపల్లి, చెన్నపురావుపల్లి, తీర్నాంపల్లి, కల్వకోల్ గ్రామాల్లోని శివార్ల చెరువు, కుంటల నుంచి మరో మూడువేల ఎకరాల్లో వరి నాట్లు పెట్టేందుకు రైతులు వరి తుకాలను పెట్టారు. అలాగే ఎగువన ఉన్న మూడవ లిఫ్ట్ గుడిపల్లి రిజర్వాయర్ ద్వారా పెద్దకొత్తపల్లి మండలంలోని గ్రామాల శివార్లలోని చెరువు, కుంటలకు సబ్ కెనాల్స్ ద్వారా నీటితో నింపారు. దీంతో మండలంలో నీటి వనరుల కింద 13వేల ఎకరాల పై చిలుకు మాగాని పొలాల్లో వరినాట్లు పడుతున్నట్లు ఆయా మండలాల వ్యవసాయాధికారులు అంచనా వేశారు. అయితే పెద్దకొత్తపల్లి మండలంలోని చెరువు, కుంటల కింద ఈ వానకాలంలో వరిసాగు చేయనందుకు రైతులు అప్రమత్తమై ఈ మారు 20 రోజులు ముందస్తుతో వరినాట్లు రైతులు పెట్టారు. చెరువు, కుంటల్లో నీరు తగ్గిపోతుందన్న ప్రమాదం ఉంటుందన్న ఉద్దేశ్యంతో రైతులు ముందస్తుగా వరి నాట్లు పెట్టగా మరి కొందరు రైతులు ముమ్మరంగా వరినాట్లు పెడుతున్నారు.

ప్రస్తుతం సాగునీటి కాలువల్లో నీటి ప్రవాహం, జలాశయాల్లో ఆశాజనకంగా నీటి మట్టం ఉండడం, దీంతో భూగర్భ జలమట్టం పెరగడంతో ఈ మారు వరిసాగు విస్తీర్ణం పెరగడానికి కారణమవుతుంది. గతేడాది యాసంగిలో కొల్లాపూర్ మండలంతో పాటు కోడేరు, పెద్దకొత్తపల్లి, పెంట్లవెల్లి మండలాల్లో 25వేల ఎకరాలలో వరిసాగు విస్తీర్ణం జరిగింది. అయితే ఈ యాసంగిలో అదనంగా 15వేల ఎకరాల్లో విస్తీర్ణంలో వరిసాగు పెరగనున్నదని వ్యవసాయాధికారులు చెబుతున్నారు.


నీటితో కళకళలాడుతున్న సింగోటం రిజర్వాయర్


అంకిరావుపల్లి వద్ద వరినాట్లు వేసేందుకు సిద్ధంగా ఉన్న వరితుకం

వరిసాగు చేస్తున్నా...



సర్కార్ 24గంటల కరెంట్ ఇస్తుందని చెప్పినందుకు ఎకరా వరిపొలంలో వరినాట్లు పెట్టిస్తున్నా. రైతుకు కావాల్సిన కరెంట్, పండించిన పంటకు గిట్టుబాటు ధర కల్పిస్తే అదే మాకు వరం.

- ఎల్లపోగు ఊషన్న, రైతు, కుడికిళ్ల

మూడు ఎకరాల్లో వేరుశనగ సాగు చేశా..



కృష్ణానది నీరు రావడంతో మూడు ఎకరాల్లో వేరుశనగ సాగు చేశా. ఎంజీకేఎల్ఐ ప్రాజెక్ట్ నీళ్లు వస్తుండడంతో రెండేళ్లుగా రెండో పంట కూడా సాగు చేస్తున్నా. తెలంగాణ సర్కార్ పుణ్యమే ఇది.

- నిరంజన్, రైతు, రామాపూర్


నారుమడి వేసిన దృశ్యం

వరి సాగులో సస్యరక్షణ

- పంటల సాగుపై సూచనలు, సలహాలు పాటించాలి
- వివిధ పంటల తెగుళ్ల నివారణ పాటిస్తే అధిక దిగుబడులు

బిజినేపల్లి: పంటల్లో సస్యరక్షణ చర్యలు తప్పని సరిగా రైతులు పాటించాలని కేవీకే కో ఆర్డినేటర్ జగన్మోహన్‌రెడ్డి రైతులకు సూచిస్తున్నారు. పంటలు పండించడంలో రైతులు శాస్త్రవేత్తల సూచనలు, సలహాలు పాటించాలన్నారు. పంటలను ఆశించే తెగుళ్ల నివారణ పాటిస్తే అధిక దిగుబడులు సాధించవచ్చని పేర్కొన్నారు. తెలంగాణ జిల్లాలో యాసంగి వరి పంట సాధారణ విస్తీర్ణం 6.14 లక్షల హెక్టార్లకు గాను డిసెంబర్ మొదటి పక్షం 15 రోజుల వరకు సుమారు 30,424హెక్టార్లలో నాట్లు వేయడం జరిగినది. ఈ డిసెంబర్ రెండవ పక్షంలో చలి తీవ్రత (ముఖ్యంగా రాత్రి ఉష్ణోగ్రతలు 4 డిగ్రీల సెల్సియస్ నుండి 14 డిగ్రీల సెల్సియస్ నమోదవుతున్నవి) పెరగడం జరిగినది. దీని ఉధృతి ఇంకా 7నుంచి పది రోజుల వరకు కొనసాగే అవకాశం ఉన్నది. దీని వలన రాత్రి వేళలో మంచు పడడం వలన అగ్గి తెగులు సోకే అవకాశం ఉన్నది. దీనికి తోడు ఇంకా నారుమడి దశలో ఉన్న మొక్కలు సరిగ్గా ఎదగక నాట్లు ఆలస్యమయ్యే పరిస్థితి ఉంది. వీటిని దృష్టిలో ఉంచుకొని రైతులు ఈ క్రింది చర్యలు నారుమడిలో మరియు ప్రధాన పొలంలో తప్పకుండా పాటించాలి.

- చలి వలన నారు ఎదుగుదల లోపించటం, నార్లు ఎర్రబడడం సర్వ సాధారణం, కావున చలి నుండి కాపాడటానికి నారు మడులను కప్పటానికి సన్నటి పాలిథిన్ పట్టాను కర్రలతో లేదా ఊచలతో అమర్చాలి.
- రాత్రి వేళలో నారుమడిలో సమృద్ధిగా నీటని ఉంచి మరుసటి రోజు ఉదయాన్నే ఆ నీటిని తీసి వేసి మరళ ఉదయం 10-11 మధ్య నీటిని పెట్టినట్లయితే నారు ఎదుగుదల బాగా ఉంటుంది.
- నారుమడిలో జింక్ లోప లక్షణాలు కన్పించిన వెంటనే జింక్ సల్ఫేట్ 2.0 గ్రాములు లీటరు నీటికి కలిపి అవసరం మేరకు 1-2 సార్లు ఐదు రోజుల వ్యవధిలో పిచుకారి చేయాలి.
- విత్తిన 15 రోజులకు పై పాటుగా వేసే యూరియాతో (2.5 కిలోలు) పాటు కార్బండాజిమ్ 25% + మ్యాంకోజెట్ 50% కలిగిన మిశ్రమ శిలింధ్ర నాశకాన్ని 6.25 గ్రాములు పట్టించి నారుమడిలో వేయాలి. యాసంగిలో కాండం తొలుచు పురుగు ఉధృతి ఎక్కువగా ఉంటుంది. కాబట్టి 15 రోజులకు 2 గంటల నారుమడికి 800ల గ్రాములు కార్బోఫ్యూరాన్ 3 జీ గుళికలు వేసుకోవాలి.
- చలికి నారు ఎదగక ఆలస్యమైతే నాటు వేసే వారం రోజుల ముందు మరొకసారి నారుమడిలో కార్బోఫ్యూరాన్ 3జి గుళికలు వేసుకోవాలి.
- యాసంగి వరి సాగులో రైతులు ఎక్కువగా సాగు చేసే రకాలలో తెలంగాణ సోన (ఆర్.ఎన్.ఆర్ 15048), కునారం సన్నాలు(కె.ఎన్.ఎమ్118), బతుకమ్మ (జె.జి.యల్ 18047), శీతల్ (డబ్ల్యూ.జి.ఎల్ 283), కాటన్ దొర సన్నాలు (ఎం.టి.యు 1010), ఐ.ఆర్ 64, తెల్లహంస, జగిత్యాల సాంబ(జె.జి.ఎల్ 3844) వంటి రకాలు అతి ముఖ్యమైనవి.
- దాదాపు అన్ని రకాలలోను యాసంగిలో ఆశించే కాండం తొలిచే పురుగు వల్ల ప్రతి రైతు ఎకరాకు 3-5 బస్తాల దిగుడి నష్టపోయే అవకాశం ఉంది. వానాకాలం పంట కాలంలో కూడా అనుకూల వాతావరణ పరిస్థితుల వల్ల కాండం తొలిచే పురుగు ఆశించి తెల్ల కంకుల వల్ల రైతులు చాలా నష్టపోయారు. కాబట్టి యాసంగి పంటలో నారు మడి దశ నుండే అప్రమత్తంగా ఉండాలి. ముదురు ఎండుగడ్డి లేదా పసుపు రంగులో ఉండే రెక్కల పురుగులు లేత నారు కొనల మీద గోధుమ రంగు ముద్దల వలె గుడ్లు పెడతాయి. ప్రధాన పొలంలో పిలక దశలో ఆశిస్తే మొవ్వు చనిపోవడం మరియు అంకురం నుంచి చిరుపొట్ట దశలో ఆశిస్తే ఈనిన తర్వాత తెల్లకుంకులు రావడం గమనిస్తూ ఉంటాము.
- ఎకరాకు సరిపడే నారుమడిలో ఒక లింగాకర్షఖ బుట్ట(2-3 గుంటలకు / ఒక బుట్ట) అమర్చి కాండం తొలిచే పురుగు ఉధృతి గమనించాలి. అలాగే ప్రధాన పొలంలో ఎకరాకు మూడు లింగాకర్షక బుట్టలు అమర్చి వారానికి బుట్టకు 25 మగ రెక్కల పురుగులు పడిన వెంటనే పిలక దశలో సస్యరక్షణ చేపట్టాలి.
- ఈ దశలో ఎసిఫెట్ 75 ఎస్.ఇ 1.5 గ్రాములు (300 గ్రాములు ఎకరాకు) లేదా కార్టాప్ హైడ్రోక్లోరైడ్ 50ఎస్.పి 2 గ్రాములు (400 గ్రాములు ఎకరాకు) లైదా క్లోరాంట్రానిలిప్రోల్ 0.4 శాతం గుళికలు 4 కిలోలు ఎకరాకు లేదా కార్టాప్ హైడ్రోక్లోరైడ్ 4జి గుళికలు 8 కిలోలు వాడుకోవాలి.
- అంకురం నుండి చిరు పొట్ట దశలో తప్పనిసరిగ్గా కార్టాప్ హైడ్రోక్లోరైడ్ 50 ఎస్.ఇ 2 గ్రాములు లేదా క్లోరంట్రానిప్రోల్ 0.3 మి.లి లీటరు నీటికి చొప్పున ఎకరాకు 200 లీటర్ల మందు ద్రావణం తయారు చేసుకొని పిచుకారి చేయాలి.
- అగ్గి తెగులు నివారణకు గాను ట్రైసైక్లజోల్ 0.6 గ్రాములు లీటరు లేదా ఇసోప్రోథయోలెన్ 1.5 మి.లి లీటరు నీటికి కలిపి 7-10రోజుల వ్యవధతో వాతవరణ పరిస్థితులను బేరిజు వేసుకొని రెండు సార్లు పిచుకారి చేయాలి.



- ఏఎన్‌ఎంలకు ద్విచక్ర వాహనాలు అందజేత
- 'రెక్కలు' కొత్త పథకం ద్వారా పంపిణీ
- ఉత్తర్వులు జారీ చేసిన వైద్య ఆరోగ్యశాఖ కమిషనర్
- ఒక్కొక్కరికి రూ.10వేల సబ్సిడీ
- జిల్లా వ్యాప్తంగా 178 సబ్‌సెంటర్లు
- 202 మంది ఏఎన్‌ఎంలకు లబ్ధి
- ఈ నెలలో వాహనాలు పంపిణీకి శ్రీకారం
- గ్రామీణ ప్రాంతాలలో మెరుగుపడనున్న వైద్య సేవలు

ఇంటి వద్దకే.. వైద్యం


లింగాలలోని సబ్‌సెంటర్

అచ్చంపేట, నమస్తే తెలంగాణ: గ్రామీణ పల్లెలు, ప్రాంతాలలో ప్రభుత్వ అత్యవసర వైద్య సేవలు అందుబాటులో ఉంచేందుకు తెలంగాయ సర్కారు అనేక చర్యలు తీసుకుంటోంది. అందులో భాగంగా ప్రభుత్వం మరో ముందడుగు వేసి గ్రామాలకు వెళ్లి ప్రభుత్వ వైద్య సేవలు అందిస్తున్న క్షేత్రస్థాయి సిబ్బందిని మరింత ప్రోత్సహించేందుకు రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖ కమిషనర్ ద్విచక్ర వాహనాలు అందించేందుకు 'రెక్కలు' అనే కొత్త పథకం అమలులోకి తీసుకొచ్చారు. ఈ పథకం కింద రూ. 10వేల సబ్సిడీతో వాహనాలు సమకూర్చనున్నారు. ఏఎన్‌ఎం, రెండవ ఏఎన్‌ఎంలకు ద్విచక్ర వాహనాలు అందించేందుకు శ్రీకారం చుట్టారు. జాతీయ ఆరోగ్య మిషన్ ద్వారా రెక్కల పథకం కింద ద్విచక్ర వాహనాలు అందిస్తున్నది. భారీ సంఖ్యలో వాహనాలు కొనుగోలు చేస్తుండగా సదరు కంపెనీలు వాహనాల రేట్లు రూ. 3వేల నుంచి రూ. 5వేల వరకు తగ్గింపు నిస్తుండగా, మిగతా డబ్బులు నెల నెలా వాయిదాల పద్ధతిలో చెల్లించాల్సి ఉంటుంది. నాగర్‌కర్నూల్ జిల్లా వ్యాప్తంగా 178 సబ్‌సెంటర్లు ఉండగా 202 మంది ఏఎన్‌ఎంలు పనిచేస్తున్నారు. వారందరికి వాహనాలు అందించేందుకు జిల్లా వైద్య ఆరోగ్యశాఖ నుంచి దరఖాస్తులు చేసుకున్నారు. జనవరి నెలలో జిల్లాలో వాహనాలు పంపిణీకి నోచుకోనున్నాయి.

సకాలంలో గ్రామాలకు చేరుకోలేక పోవడంతోనే..

అత్యవసర సమయంలో గ్రామీణ ప్రాంత ప్రజల వద్దకు ఏఎన్‌ఎంలు, రెండో ఏఎన్‌ఎంలు చేరుకోని సకాలంలో వైద్య సేవలు అందించాలంటే రవాణా సదుపాయం అందుబాటులో ఉండాలి. ఏఎన్‌ఎంలు ప్రధానంగా గ్రామాలు, పల్లెలకు వెళ్లి వైద్య సేవలు అందించాల్సి ఉంటుంది. అక్కడకి వెళ్లాలంటే బస్సులు, ఇతర ప్రైవేట్ వాహనాలలో వెళ్తున్నారు. బస్సులు సకాలంలో అందకుంటే అనేక ఇబ్బందులు పడి వెళ్తున్నారు. అలాంటి సందర్భాల్లో విధులకు ఆలస్యంగా వెళ్లడం, అత్యవసర సమయంలో వైద్యసేవలు ఆలస్యం కావడం వల్ల ప్రజల్లో నమ్మకం కోల్పోయే పరిస్థితులు ఉన్నాయి. ఏఎన్‌ఎంలు గ్రామాలలో అనేక సేవలు అందిస్తున్నారు. రవాణా సమస్య మూలంగా ఏఎన్‌ఎంలు అనేక సమస్యలు ఎదుర్కొంటున్నారు. దీంతో రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖ కమిషనర్ కొత్తగా ఆలోచించి గ్రామీణ ప్రజలకు సకాలంలో వైద్య సేవలు అందించేందుకు కొత్త పథకాన్ని తీసుకువచ్చి వైద్య సేవలో మార్పుకు శ్రీకారం చుట్టారు. రవాణా సదుపాయం సమస్యను అధిగమించి గ్రామీణ పేద ప్రజలకు ఇంటివద్దకే వెళ్లి వైద్య సేవలు అందించే విధంగా చర్యలు చేపట్టింది.

జిల్లాలో 178 సబ్‌సెంటర్లు..

జిల్లా వ్యాప్తంగా 178 సబ్‌సెంటర్లు ఉండగా అందులో ఏఎన్‌ఎంలు, రెండవ ఏఎన్‌ఎంలు కలిసి మొత్తం 202 మంది పనిచేస్తున్నారు. ప్రతి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలో 5వేల జనాభాకు ఒకటి చొప్పున ఆరోగ్య ఉప కేంద్రాలు (సబ్‌సెంటర్లు) పనిచేస్తున్నాయి. ఒక్కో సబ్‌సెంటర్ పరిధిలో ఏఎన్‌ఎం, రెండవ ఏఎన్‌ఎంలు పనిచేస్తున్నారు. సంబంధిత ప్రాథమిక ఆరోగ్య కేంద్రం డాక్టర్ నియంత్రణలో పనిచేస్తారు. ఒక్కొక్క సబ్‌సెంటర్ పరిధిలో రెండు నుంచి నాలుగు గ్రామాల వరకు ఉంటాయి. ఈ గ్రామాలకు నిత్యం వెళ్లి ప్రజలకు కావాల్సిన అత్యవసర వైద్యసేవలు అందిస్తూ ఉంటారు. ప్రతి బుధ, శనివారాల్లో మాత్రం టీకాలు వేయడం జరుగుతుంది. అంటువ్యాధులు ప్రబలకుండా తీసుకోవాల్సిన జాగ్రత్త చర్యలు, బాలింతలు, గర్భిణుల పట్ల ఎప్పటికప్పుడు పర్యవేక్షణ, ఇతర వ్యాధులపై అవగాహన కల్పించడం, పరిధిలోని పాఠశాలలకు వెళ్లి విద్యార్థులకు వైద్య పరీక్షలు నిర్వహించడం, ఆరోగ్య జాగ్రత్తలు చెప్పడం, గ్రామాలలో పారిశుధ్యంపై అవగాహన పెంచడం, స్పెషల్ డ్రైవ్ కార్యక్రమాలు తీసుకోవడం జరుగుతుంది. అంగన్‌వాడీ కేంద్రాలకు వెళ్లి పిల్లల ఆరోగ్యాన్ని తెలుసుకోవడం, గ్రామాలలో ఇతర ఏమైనా వ్యాధులు ప్రబలితే ప్రత్యేక క్యాంపులు, కార్యక్రమాలు చేపట్టడం, బాధితులకు అండగా ఉండి వైద్య సేవలు కొనసాగిస్తున్నారు. గ్రామాలలో ఏవరు వచ్చినా ముందుగా ఏఎన్‌ఎం గురించి వాకాబు చేస్తారు. సంబంధిత పీహెచ్‌సీలకు సమావేశాలకు వెళ్లాల్సి ఉంటుంది. ఈ విధంగా గ్రామాలలో వైద్యపరంగా క్షేత్రస్థాయిలో ప్రధాన భూమిక వహిస్తున్న ఏఎన్‌ఎం, రెండవ ఏఎన్‌ఎంల సేవలను గుర్తించిన ప్రభుత్వం వారికి అండగా నిలబడేందుకు 'రెక్కలు' కొత్త పథకాన్ని తీసుకురావడం జరిగింది.


రోగులకు సేవలు అందిస్తున్న ఏఎన్‌ఎంలు (ఫైల్)



ఇంటి వద్దకే వైద్య సేవలు

ఏఎన్‌ఎంలకు స్కూటీలు అందించడం ద్వారా మారుమూల గ్రామాలు, పల్లెలలో ఇంటి వద్దకే ప్రభుత్వ వైద్య సేవలు మరింత చేరువ కానున్నాయి. స్కూటీలు అందించడం వల్ల ఏఎన్‌ఎంలు నేరుగా గ్రామాలకు వెళ్లి సకాలంలో వైద్య సేవలు అందించే అవకాశం ఉంటుందని ప్రభుత్వం భావిస్తోంది. ఒక్కో వాహనం కొనుగోలుకు రూ. 10వేలు సబ్సిడీ అందించేందుకు నిర్ణయించింది. జిల్లా వ్యాప్తంగా 202 మంది ఏఎన్‌ఎంలకు ప్రభుత్వం రూ. 20లక్షల సబ్సిడీ భరిస్తున్నది. ప్రభు త్వం ఇచ్చే సబ్సిడీతో పాటు ఆయా వాహన కంపెనీలు ప్రతి వాహనానికి రూ. 3వేల నుంచి రూ. 5వేల వరకు ధర తగ్గించి ఇచ్చేలా చర్యలు చేపట్టింది. స్కూటి వాహనం ధర రూ. 45 వేల నుంచి రూ. 60 వేల వరకు అవుతుండగా సబ్సిడీ పోను మిగిలిన డబ్బులను ఎఫ్‌డీఎఫ్‌సీ బ్యాంకు ద్వారా రుణం ఇప్పించి వాహనం సమకూర్చనున్నారు. మిగిలిన డబ్బులను ప్రతినెల వాయిదాల పద్ధతిలో చెల్లించాల్సి ఉంటుంది. అయితే వాహనాల ఏర్పాటుతో ప్రజలకు సకాలంలో అందడంతో పాటు వైద్య సామగ్రిని మారుమూల గ్రామాలకు తీసుకెళ్లడం కూడా సులభతరమవుతుంది. వాహనాలు సమకూర్చడం వల్ల ఏఎన్‌ఎంలు హర్షం వ్యక్తం చేస్తున్నారు.


అచ్చంపేటలో శిక్షణ పొందుతున్న ఏఎన్‌ఎంలు (ఫైల్)

202 ఏఎన్‌ఎంల దరఖాస్తులు పంపించాం



జిల్లాలో 202 ఏఎన్‌ఎంలు ఉన్నారు. వారందరు వాహనాల కోసం దరఖాస్తులు పంపడం జరిగింది. హెచ్‌డీఎఫ్‌సీ బ్యాంకు ద్వారా అందించనున్నారు. అన్ని సిల్వర్ కలర్‌లో వాహనాలు అందించనున్నట్లు తెలిసింది. ఈనెలలో పంపిణి చేసే అవకాశం ఉంది. స్కూటీలు అందించడం వల్ల గ్రామీణ ప్రజలకు మెరుగైన వైద్య సేవలు మరింత సత్వరంగా అందించేందుకు అవకాశం ఉంటుంది. పల్లెలు, గ్రామాలు, తండాలు, గూడెంలలో పర్యటించేందుకు అనుకూలంగా ఉంటుంది. అందరి దరఖాస్తులను పంపడం జరిగింది.

– డాక్టర్ సుధాకర్‌లాల్, ఇన్‌చార్జి డీఎంహెచ్‌వో

జోరుగా వరినాట్లు

- కొల్లాపూర్ నియోజకవర్గంలో జలాశయాలకు జలకళ
- వరిపైనే రైతుల గురి..
- పెరుగనున్న సాగు విస్తీర్ణం
- 42వేల ఎకరాలకు పైగా సాగు
- ముమ్మరంగా వరినాట్లు

కొల్లాపూర్, నమస్తే తెలంగాణ: తెలంగాణ సీఎం కేసీఆర్ రైతుల పాలిట ఆపద్బాంధవుడయ్యారు. పెండింగ్‌లో ఉన్న కల్వకుర్తి ఎత్తిపోతల పథకం పనులను యుద్ధ ప్రాతిపాదికన పూర్తి చేయించి రబీ పంటల సాగుకోసం కృష్ణానది జలాలను నాగర్‌కర్నూల్ జిల్లా ప్రాంతాలకు విడుదల చేశారు. దీంతో రెండవ పంట రబీ సాగుకోసం నాగర్‌కర్నూల్ జిల్లాలోని అచ్చంపేట, నాగర్‌కర్నూల్, కొల్లాపూర్ నియోజకవర్గాల్లోని చెరువులను కృష్ణాజలాలతో నింపారు. దీంతో యాసంగిలో ఆరుతడి పంటగా వేసిన వేరుశనగనే కాకుండా నీటి వనరుల కింద వరి అధిక విస్తీర్ణంలో సాగు చేస్తున్నారు.

ఈ మారు కొత్తగా కల్వకుర్తి నియోజకవర్గంలోని కొంత భాగానికి కృష్ణానది జలాలు కాలువల వెంట పరుగులు పెడుతూ చెరువు, కుంటలు నింపారు. ఆయా నియోజకవర్గాల్లోని చెరువు, కుంటల కింద ఉన్న పొలాలో వరినాట్లు పెడుతున్నారు. కొల్లాపూర్ నియోజకవర్గంలోని ఎల్లూరు, సింగవట్నం రిజర్వాయర్లతో పాటు ఎంజీకేఎల్ఐ రెండవ లిఫ్ట్‌లో భాగంగా జొన్నలబొగుడ, మూడో లిఫ్ట్ గుడిపల్లి రిజర్వాయర్లు నీటి మట్టంతో నిండి ఉండడంతో తద్వారా ఆ నియోజకవర్గాలకు కృష్ణాజలాలు పరుగులు పెడుతున్నాయి. వానాకాలంలో సాగు చేసిన వరిపంటలు గత నెలలో కోతలు పడ్డాయి. ఆ వెంటనే వరిలో స్వల్పకాలిక రకాలైన 1010 రకం వరి తూకాలు పెట్టుకున్న రైతులు తుకాలు ముదరక ముందే రైతులు తమ పొలాలను కరిగెట్లు చేసి కూలీలతో వరినాట్లు పెట్టిస్తున్నారు.

ఇదిలా ఉండగా కొల్లాపూర్ నియోజకవర్గంలోనే అతి పెద్ద రిజర్వాయర్ అయిన శ్రీవారి సముద్రం రిజర్వాయర్ కింద సింగవట్నం, మాచినేనిపల్లి, చౌటబెట్ల, నర్సింహాపూర్, నర్సింగరావుపల్లి, పెంట్లవెల్లి, రామాపూర్, ఎన్మన్‌బెట్ల గ్రామాల శివారులో నాన్ ఆయకట్టు కలుపుకొని మొత్తం పదివేల ఎకరాల విస్తీర్ణంలో, ఎల్లూరు రిజర్వాయర్ కింద 200 ఎకరాల్లో వరిసాగవుతుంది.

కొల్లాపూర్ మండలంలో ఏడు నోటిఫైడ్ చెరువులు, 68 పంచాయతీరాజ్ కుంటలు, బావులు, బోర్ల కింద వరిసాగయ్యేది మొత్తం కలుపుకొని 4800 ఎకరాల్లో వరినాట్లు పడనున్నాయి. బావులు, బోర్లు, చెరువులు, కుంటల కింద కొందరు రైతులు ఇప్పటికే వరినాట్లు పెట్టగా మరి కొన్ని చోట్ల వరినాట్లు పెట్టుట కోసం ట్రాక్టర్లతోనూ, ఎద్దులతోను కరిగెట్లు చేస్తున్నారు. రెండో లిఫ్ట్ జొన్నలబొగుడ రిజర్వాయర్ ద్వారా కోడేరు మండలంలో 9వేల ఎకరాల పై చిలుకు, ఇదే రిజర్వాయర్ ద్వారా పెద్దకొత్తపలి మండలంలోని సాతాపూర్, గంట్రావ్‌పల్లి, నారాయణపల్లి, చెన్నపురావుపల్లి, తీర్నాంపల్లి, కల్వకోల్ గ్రామాల్లోని శివార్ల చెరువు, కుంటల నుంచి మరో మూడువేల ఎకరాల్లో వరినాట్లు పెట్టేందుకు రైతులు వరి తుకాలను పెట్టారు. అలాగే ఎగువన ఉన్న మూడవ లిఫ్ట్ గుడిపల్లి రిజర్వాయర్ ద్వారా పెద్దకొత్తపల్లి మండలంలోని గ్రామాల శివార్లలోని చెరువు, కుంటలకు సబ్ కెనాల్స్ ద్వారా నీటితో నింపారు. దీంతో మండలంలో నీటి వనరుల కింద 13వేల ఎకరాల పై చిలుకు మాగాని పొలాల్లో వరినాట్లు పడుతున్నట్లు ఆయా మండలాల వ్యవసాయాధికారులు అంచనా వేశారు. అయితే పెద్దకొత్తపల్లి మండలంలోని చెరువు, కుంటల కింద ఈ వానకాలంలో వరిసాగు చేయనందుకు రైతులు అప్రమత్తమై ఈ మారు 20 రోజులు ముందస్తుతో వరినాట్లు రైతులు పెట్టారు. చెరువు, కుంటల్లో నీరు తగ్గిపోతుందన్న ప్రమాదం ఉంటుందన్న ఉద్దేశ్యంతో రైతులు ముందస్తుగా వరినాట్లు పెట్టగా మరి కొందరు రైతులు ముమ్మరంగా వరినాట్లు పెడుతున్నారు.

ప్రస్తుతం సాగునీటి కాలువల్లో నీటి ప్రవాహం, జలాశయాల్లో ఆశాజనకంగా నీటి మట్టం ఉండడం, దీంతో భూగర్భ జలమట్టం పెరగడంతో ఈ మారు వరిసాగు విస్తీర్ణం పెరగడానికి కారణమవుతుంది. గతేడాది యాసంగిలో కొల్లాపూర్ మండలంతో పాటు కోడేరు, పెద్దకొత్తపల్లి, పెంట్లవెల్లి మండలాల్లో 25వేల ఎకరాలలో వరిసాగు విస్తీర్ణం జరిగింది. అయితే ఈ యాసంగిలో అదనంగా 15వేల ఎకరాల్లో విస్తీర్ణంలో వరిసాగు పెరగనున్నదని వ్యవసాయాధికారులు చెబుతున్నారు.


కుడికిళ్ల శివారులో చెరువు కింద వేసిన వరినాట్లు


వరితుకాన్ని తొంచుతున్న కూలీలు


నీటితో కళ కళ లాడుతున్న సింగోటం రిజర్వాయర్


అంకిరావుపల్లి వద్ద వరినాట్లు వేసేందుకు సిద్ధంగా ఉన్న వరితుకం


వరిసాగు చేస్తున్నా...



సర్కార్ 24గంటల కరెంట్ ఇస్తుందని చెప్పినందుకు ఎకరా వరిపొలంలో వరినాట్లు పెట్టిస్తున్నా. రైతుకు కావాల్సిన కరెంట్, పండించిన పంటకు గిట్టుబాటు ధర కల్పిస్తే అదే మాకు వరం.

– ఎల్లపోగు ఊషన్న, రైతు, కుడికిళ్ల

మూడు ఎకరాల్లో వేరుశనగ సాగు చేశా..



కృష్ణానది నీరు రావడంతో మూడు ఎకరాల్లో వేరుశనగ సాగు చేశా. ఎంజీకేఎల్ఐ ప్రాజెక్ట్ నీళ్లు వస్తుండడంతో రెండేళ్లుగా రెండో పంట కూడా సాగు చేస్తున్నా. తెలంగాణ సర్కార్ పుణ్యమే ఇది.

– నిరంజన్, రైతు, రామాపూర్


నారుమడి వేసిన దృశ్యం

వరి సాగులో సస్యరక్షణ

- పంటల సాగుపై సూచనలు, సలహాలు పాటించాలి
- వివిధ పంటల తెగుళ్ల నివారణ పాటిస్తే అధిక దిగుబడులు

బిజినేపల్లి: పంటల్లో సస్యరక్షణ చర్యలు తప్పని సరిగా రైతులు పాటించాలని కేవీకే కో ఆర్డినేటర్ జగన్మోహన్‌రెడ్డి రైతులకు సూచిస్తున్నారు. పంటలు పండించడంలో రైతులు శాస్త్రవేత్తల సూచనలు, సలహాలు పాటించాలన్నారు. పంటలను ఆశించే తెగుళ్ల నివారణ పాటిస్తే అధిక దిగుబడులు సాధించవచ్చని పేర్కొన్నారు. తెలంగాణ జిల్లాలో యాసంగి వరి పంట సాధారణ విస్తీర్ణం 6.14 లక్షల హెక్టార్లకు గాను డిసెంబర్ మొదటి పక్షం 15 రోజుల వరకు సుమారు 30,424హెక్టార్లలో నాట్లు వేయడం జరిగినది. ఈ డిసెంబర్ రెండవ పక్షంలో చలి తీవ్రత (ముఖ్యంగా రాత్రి ఉష్ణోగ్రతలు 4 డిగ్రీల సెల్సియస్ నుండి 14 డిగ్రీల సెల్సియస్ నమోదవుతున్నవి) పెరగడం జరిగినది. దీని ఉధృతి ఇంకా 7నుంచి పది రోజుల వరకు కొనసాగే అవకాశం ఉన్నది. దీని వలన రాత్రి వేళలో మంచు పడడం వలన అగ్గి తెగులు సోకే అవకాశం ఉన్నది. దీనికి తోడు ఇంకా నారుమడి దశలో ఉన్న మొక్కలు సరిగ్గా ఎదగక నాట్లు ఆలస్యమయ్యే పరిస్థితి ఉంది. వీటిని దృష్టిలో ఉంచుకొని రైతులు ఈ క్రింది చర్యలు నారుమడిలో మరియు ప్రధాన పొలంలో తప్పకుండా పాటించాలి.

- చలి వలన నారు ఎదుగుదల లోపించటం, నార్లు ఎర్రబడడం సర్వ సాధారణం, కావున చలి నుండి కాపాడటానికి నారు మడులను కప్పటానికి సన్నటి పాలిథిన్ పట్టాను కర్రలతో లేదా ఊచలతో అమర్చాలి.
- రాత్రి వేళలో నారుమడిలో సమృద్ధిగా నీటని ఉంచి మరుసటి రోజు ఉదయాన్నే ఆ నీటిని తీసి వేసి మరళ ఉదయం 10–11 మధ్య నీటిని పెట్టినట్లయితే నారు ఎదుగుదల బాగా ఉంటుంది.
- నారుమడిలో జింక్ లోప లక్షణాలు కన్పించిన వెంటనే జంక్ సల్ఫేట్ 2.0 గ్రాములు లీటరు నీటికి కలిపి అవసరం మేరకు 1–2 సార్లు ఐదు రోజుల వ్యవధిలో పిచుకారి చేయాలి.
- విత్తిన 15 రోజులకు పై పాటుగా వేసే యూరియాతో (2.5 కిలోలు) పాటు కార్బండాజిమ్ 25% + మ్యాంకోజెట్ 50% కలిగిన మిశ్రమ శిలింధ్ర నాశకాన్ని 6.25 గ్రాములు పట్టించి నారుమడిలో వేయాలి. యాసంగిలో కాండం తొలుచు పురుగు ఉధృతి ఎక్కువగా ఉంటుంది. కాబట్టి 15 రోజులకు 2 గంటల నారుమడికి 800ల గ్రాములు కార్బోఫ్యూరాన్ 3 జీ గుళికలు వేసుకోవాలి.
- చలికి నారు ఎదగక ఆలస్యమైతే నాటు వేసే వారం రోజుల ముందు మరొకసారి నారుమడిలో కార్బోఫ్యూరాన్ 3జి గుళికలు వేసుకోవాలి.
- యాసంగి వరి సాగులో రైతులు ఎక్కువగా సాగు చేసే రకాలలో తెలంగాణ సోన (ఆర్.ఎన్.ఆర్ 15048), కునారం సన్నాలు(కె.ఎన్.ఎమ్118), బతుకమ్మ (జె.జి.యల్ 18047), శీతల్ (డబ్ల్యూ.జి.ఎల్ 283), కాటన్ దొర సన్నాలు (ఎం.టి.యు 1010), ఐ.ఆర్ 64, తెల్లహంస, జగిత్యాల సాంబ(జె.జి.ఎల్ 3844) వంటి రకాలు అతి ముఖ్యమైనవి.
- దాదాపు అన్ని రకాలలోను యాసంగిలో ఆశించే కాండం తొలిచే పురుగు వల్ల ప్రతి రైతు ఎకరాకు 3–5 బస్తాల దిగుడి నష్టపోయే అవకాశం ఉంది. వానాకాలం పంట కాలంలో కూడా అనుకూల వాతావరణ పరిస్థితుల వల్ల కాండం తొలిచే పురుగు ఆశించి తెల్ల కంకుల వల్ల రైతులు చాలా నష్టపోయారు. కాబట్టి యాసంగి పంటలో నారు మడి దశ నుండే అప్రమత్తంగా ఉండాలి. ముదురు ఎండుగడ్డి లేదా పసుపు రంగులో ఉండే రెక్కల పురుగులు లేత నారు కొనల మీద గోధుమ రంగు ముద్దల వలె గుడ్లు పెడతాయి. ప్రధాన పొలంలో పిలక దశలో ఆశిస్తే మొవ్వు చనిపోవడం మరియు అంకురం నుంచి చిరుపొట్ట దశలో ఆశిస్తే ఈనిన తర్వాత తెల్లకుంకులు రావడం గమనిస్తూ ఉంటాము.
- ఎకరాకు సరిపడే నారుమడిలో ఒక లింగాకర్షఖ బుట్ట(2–3 గుంటలకు / ఒక బుట్ట) అమర్చి కాండం తొలిచే పురుగు ఉధృతి గమనించాలి. అలాగే ప్రధాన పొలంలో ఎకరాకు మూడు లింగాకర్షక బుట్టలు అమర్చి వారానికి బుట్టకు 25 మగ రెక్కల పురుగులు పడిన వెంటనే పిలక దశలో సస్యరక్షణ చేపట్టాలి.
- ఈ దశలో ఎసిఫెట్ 75 ఎస్.ఇ 1.5 గ్రాములు (300 గ్రాములు ఎకరాకు) లేదా కార్టాప్ హైడ్రోక్లోరైడ్ 50ఎస్.పి 2 గ్రాములు (400 గ్రాములు ఎకరాకు) లైదా క్లోరంట్రానిలిప్రోల్ 0.4 శాతం గుళికలు 4 కిలోలు ఎకరాకు లేదా కార్టాప్ హైడ్రోక్లోరైడ్ 4జి గుళికలు 8 కిలోలు వాడుకోవాలి.
- అంకురం నుండి చిరు పొట్ట దశలో తప్పనిసరిగ్గా కార్టాప్ హైడ్రోక్లోరైడ్ 50 ఎస్.ఇ 2 గ్రాములు లేదా క్లోరంట్రానిప్రోల్ 0.3 మి.లి లీటరు నీటికి చొప్పున ఎకరాకు 200 లీటర్ల మందు ద్రావణం తయారు చేసుకొని పిచుకారి చేయాలి.
- అగ్గి తెగులు నివారణకు గాను ట్రైసైక్లజోల్ 0.6 గ్రాములు లీటరు లేదా ఇసోప్రోథయోలెన్ 1.5 మి.లి లీటరు నీటికి కలిపి 7–10రోజుల వ్యవధతో వాతవరణ పరిస్థితులను బేరిజు వేసుకొని రెండు సార్లు పిచుకారి చేయాలి.



17. సర్కారియా కమిషన్

- కేంద్రప్రభుత్వం 1983, జూన్ 9న రంజిత్‌సింగ్ సర్కారియా ఆధ్వర్యంలో ఒక ఉన్నతస్థాయి కమిషన్‌ను ఏర్పాటు చేసింది. కేంద్ర, రాష్ర్టాల మధ్య సంబంధాల పునఃపరిశీలన దీని ముఖ్య ఉద్దేశం. ఈ కమిషన్ తన నివేదికను 230 సిఫారసులతో 1987, అక్టోబర్ 27న సమర్పించింది.

18. ఆర్థిక సంఘం

- 280, 281 అధికరణలు ఆర్థిక సంఘం గురించి వివరిస్తున్నాయి. ప్రతి ఐదేండ్లకోసారి రాష్ట్రపతి ఆర్థిక సంఘాన్ని ఏర్పాటు చేస్తారు. ఇది కేంద్ర, రాష్ర్టాల మధ్య ఆదాయ వనరుల పంపిణీ విషయంలో రాష్ట్రపతికి తగిన సిఫారసులు చేస్తుంది.

19. అంతర్రాష్ట్ర మండలి

- నిబంధన 263 ప్రకారం అంతర్రాష్ట్ర మండలి ఏర్పాటయ్యింది. దీన్ని 1990, మే 28న రాష్ట్రపతి ఏర్పాటు చేశారు. రాష్ర్టాల మధ్య సమన్వయం లేదా సమానత్వం సాధించడం దీని లక్ష్యం.

20. నీతి ఆయోగం

- ప్రణాళిక సంఘాన్ని రద్దుచేసి దాని స్థానంలో 'నీతి ఆయోగ్' (NITI Ayog- National Institution of Transforming India Ayog)ను 2015, జనవరి 1 నుంచి అమల్లోకి తెచ్చారు. పేదరిక నిర్మూలన, అసమానతల తొలగింపు దీని లక్ష్యాలు. నీతి ఆయోగ్‌కు చైర్మన్‌గా ప్రధానమంత్రి వ్యవహరిస్తారు.


For Feedback...
vijetha.nt@gmail.com

విజేత

హైకోర్టు నిర్మాణం, విధులను వివరించే అధికరణలు?



ధరావత్ సైదులు నాయక్
జూనియర్ లెక్చరర్
పుల్కల్
సంగారెడ్డి జిల్లా



2 మార్కుల ప్రశ్నలు-జవాబులు

కేంద్రప్రభుత్వం

1. ప్రధాన మంత్రి నియామకం

- లోక్‌సభలో మెజారిటీ పార్టీ లేదా గ్రూపు నాయకుడిని ప్రధానమంత్రిగా రాష్ట్రపతి నియమిస్తారు. కేంద్రప్రభుత్వ వాస్తవ కార్యనిర్వహణ అధిపతి ప్రధానమంత్రి.

2. కేంద్ర మంత్రిమండలి నిర్మాణం గురించి రాయండి?

- కేంద్ర మంత్రిమండలిలో మూడు రకాల మంత్రులు ఉంటారు.
  1) క్యాబినెట్ మంత్రులు
  2) డిప్యూటీ మంత్రులు
  3) స్టేట్ మంత్రులు

3. మంత్రిమండలి అర్హతలు

- మంత్రులుగా నియమితులయ్యేవారు కింది అర్హతలను కలిగి ఉండాలి. అవి..
  1) పార్లమెంట్ ఉభయసభల్లో ఒకదానిలో సభ్యత్వం కలిగి ఉండాలి.
  2) ఒకవేళ సభ్యత్వం లేనట్లయితే కార్యాలయంలో విధులు చేపట్టిన ఆరునెలల్లోపు పార్లమెంట్ ఉభయ సభల్లో ఏదో ఒకదానికి ఎన్నిక కావాలి.

4. సమష్టి బాధ్యత అంటే ఏమిటి?

- పార్లమెంటరీ ప్రభుత్వ లక్షణాల్లో అత్యంత ప్రధానమైనదే సమష్టి బాధ్యత. ఈ నియమాన్ని బ్రిటిష్ రాజ్యాంగం నుంచి స్వీకరించారు. అధికరణ 75(3) ప్రకారం మంత్రిమండలి లోక్‌సభకు సమష్టి బాధ్యత వహిస్తుంది.

5. కోరం అంటే?

- సభ సమావేశాల నిర్వహణకు కావాల్సిన కనీస సభ్యుల హాజరు సంఖ్యయే కోరం. అంటే 1/10వ వంతు అని అర్థం. సభలో కోరం ఉంది/లేనిది నిర్ధారించే అధికారం స్పీకర్ లేదా చైర్మన్‌కు ఉంటుంది.

6. సమావేశాలు

- పార్లమెంట్ సమావేశాల తేదీ, సమయాలు రాష్ట్రపతి ద్వారా నిర్ణయించబడుతాయి. పార్లమెంట్ ఏడాదికి మూడుసార్లు సమావేశమవుతుంది.
  1) ఫిబ్రవరి-మార్చి - బడ్జెట్ సమావేశాలు
  2) నవంబర్-డిసెంబర్ - శీతాకాల సమావేశాలు
  3) జూలై-ఆగస్టు - వర్షాకాల సమావేశాలు

7. స్పీకర్

- స్పీకర్ పదవిని.. బ్రిటిష్ కామన్ సభ స్పీకర్ పదవిని దృష్టిలో ఉంచుకొని ఏర్పాటు చేశారు. లోక్‌సభ సభ్యులు తమలో ఒకరిని స్పీకర్‌గా ఎన్నుకుంటారు. స్పీకర్ గురించి 93-97 అధికరణలు వివరిస్తున్నాయి.

8. రాజ్యసభ నిర్మాణం

- నిబంధన 80 రాజ్యసభ ఏర్పాటు గురించి తెలియజేస్తుంది. రాజ్యసభను ఎగువసభ, పెద్దల సభ, శాశ్వత సభ అని అంటారు. దీని గరిష్ఠ సభ్యుల సంఖ్య 250. ప్రస్తుతం 245 మంది సభ్యులు ఉన్నారు.

9. లోక్‌సభ నిర్మాణం

- ప్రజల సభ అని పిలిచే లోక్‌సభలో గరిష్ఠంగా 552 మంది సభ్యులు ఉంటారు. ప్రస్తుతం 545 మంది సభ్యులు ఉన్నారు. ఆంగ్లో ఇండియన్ తెగకు చెందిన ఇద్దరిని రాష్ట్రపతి నియమిస్తారు.

10. లోక్‌సభ సభ్యుల అర్హతలు

- లోక్‌సభ సభ్యులుగా పోటీచేసే వ్యక్తులు కింద తెలిపిన అర్హతలను కలిగి ఉండాలి.
  1) భారత పౌరుడై ఉండాలి.
  2) 25 ఏండ్ల వయస్సు పూర్తిచేసుకుని ఉండాలి.
  3) పార్లమెంట్ నిర్ణయించిన ఇతర అర్హతలు ఉండాలి.

11. రాజ్యసభ సభ్యుల అర్హతలను తెల్పండి?

  1) భారత పౌరసత్వాన్ని కలిగి ఉండాలి.
  2) 30 ఏండ్లు నిండి ఉండాలి.
  3) పార్లమెంట్ ఎప్పటికప్పుడు నిర్ణయించే ఇతర అర్హతలను కలిగి ఉండాలి.

12. సుప్రీంకోర్టు న్యాయమూర్తుల అర్హతలను గురించి రాయండి?

- సుప్రీంకోర్టు న్యాయమూర్తులకు కావాల్సిన అర్హతలు..
  1) భారత పౌరుడై ఉండాలి.
  2) ఏదైనా హైకోర్టులో ఐదేండ్లు న్యాయమూర్తిగా పనిచేసి ఉండాలి. లేదా
  3) ఏదేని హైకోర్టులో పదేండ్లు న్యాయవాదిగా పనిచేసి ఉండాలి.
  4) రాష్ట్రపతి దృష్టిలో ప్రముఖ ధర్మశాస్త్రవేత్త అయి ఉండాలి.

13. కోర్ట్ ఆఫ్ రికార్డ్

- దేశ అత్యున్నత న్యాయస్థానం కోర్ట్ ఆఫ్ రికార్డ్‌గా పనిచేస్తుంది. అంటే తీర్పులు నమోదు చేయబడి, భద్రపర్చబడతాయి. దీన్నే కోర్ట్ ఆఫ్ రికార్డ్ అంటారు.

INTER SPECIAL
Sr. CIVICS

14. న్యాయ సమీక్షాధికారం అంటే ఏమిటి?

- న్యాయసమీక్షాధికారానికి పుట్టినిల్లు అమెరికా దేశం. శాసన సభలు రూపొందించే చట్టాలు రాజ్యాంగానికి వ్యతిరేకంగా ఉంటే అవి చెల్లవని న్యాయస్థానాలు కొట్టివేయడాన్ని న్యాయ సమీక్షాధికారం అంటారు.

15. హైకోర్టు న్యాయమూర్తుల అర్హతలు

- హైకోర్టు న్యాయమూర్తులుగా నియమించబడేవారు కింది అర్హతలను కలిగి ఉండాలి.
  1) భారత పౌరుడై ఉండాలి.
  2) ఏదైనా ఒక న్యాయ కార్యాలయంలో పదేండ్లు పనిచేసి ఉండాలి.
  3) ఒకటి లేదా అంతకన్నా ఎక్కువ హైకోర్టుల్లో వరుసగా పదేండ్లు న్యాయవాదిగా పనిచేసి ఉండాలి.

16. హైకోర్టుకు ఉన్న ఏవైనా మూడు పరిపాలన విధులను రాయండి?

  1) కింది కోర్టుల సమాచారాన్ని తెప్పించుకోవడం
  2) ఒక కేసుని ఒక కోర్టు నుంచి మరో కోర్టుకు బదిలీ చేయడం
  3) కింది న్యాయస్థానాలకు సంబంధించిన దస్త్రాలు, రికార్డులను పరిశీలించడం

17. హైకోర్టు

- రాష్ట్రస్థాయి న్యాయవ్యవస్థలో హైకోర్టు అత్యున్నతమైనది. 214-231 వరకుగల అధికరణలు హైకోర్టు నిర్మాణం, విధులను గురించి వివరిస్తున్నాయి. ప్రస్తుతం దేశంలో 24 హైకోర్టులు ఉన్నాయి.

రాష్ట్రప్రభుత్వం

1. గవర్నర్ నియామకం గురించి రాయండి?

- రాష్ట్రప్రభుత్వ రాజ్యాంగబద్ధమైన అధిపతి గవర్నర్. 155 అధికరణ ప్రకారం గవర్నర్‌ను రాష్ట్రపతి నియమిస్తాడు. ఈ విషయంలో రాష్ట్రపతి ప్రధానమంత్రి సలహాను పాటిస్తారు.

2. గవర్నర్ విచక్షణాధికారాలు?

  1) ముఖ్యమంత్రిని ఎంపిక చేయడం
  2) రాష్ట్ర మంత్రిమండలిని తొలగించడం
  3) శాసనసభను రద్దుచేయడం
  4) రాష్ట్రపతి పాలన ప్రవేశపెట్టాల్సిందిగా రాష్ట్రపతికి సలహా ఇవ్వడం

3. రాష్ట్ర కార్యనిర్వహణ శాఖ

- రాష్ట్రప్రభుత్వ కార్యనిర్వహణ అధికారాలన్నీ గవర్నర్ ఆధీనంలో ఉంటాయి.
  1) ముఖ్యమంత్రిని నియమిస్తాడు.
  2) ముఖ్యమంత్రి సలహా మేరకు మంత్రులను నియమిస్తాడు.

4. గవర్నర్ శాసననిర్మాణ అధికారాలు ఏవేనా రెండు రాయండి.

  1) గవర్నర్ శాసనసభను సమావేశపరుస్తాడు. వాయిదా వేస్తాడు. శాసనసభను రద్దు చేస్తాడు.
  2) శాసనమండలిలో 1/6వ వంతు సభ్యులను నామినేట్ చేస్తాడు.

5. ముఖ్యమంత్రి

- రాజ్యాంగంలోని 163, 164 అధికరణలు ముఖ్యమంత్రి పదవిని గురించి తెలుపుతాయి. 164 అధికరణ ప్రకారం గవర్నర్ రాష్ట్ర శాసన సభలో మెజార్టీ పార్టీ లేదా గ్రూపు నాయకుడిని ముఖ్యమంత్రిగా నియమిస్తాడు.

6. రాష్ట్ర మంత్రిమండలి నిర్మాణం గురించి రాయండి?

  1) ముఖ్యమంత్రి 2) క్యాబినెట్ మంత్రులు
  3) రాష్ట్రమంత్రులు

7. విధానసభ నిర్మాణాన్ని తెల్పండి?

- విధానసభను అసెంబ్లీ అని అంటారు. ప్రతి రాష్ర్టానికి ఒక విధానసభ ఉంటుంది. విధాన సభ సభ్యుల సంఖ్య కనీసం 60, గరిష్ఠంగా 500కు మించరాదు. తెలంగాణ విధానసభ సభ్యుల సంఖ్య 119. విధానసభ సభ్యులను ఎమ్మెల్యేలు అంటారు.

8. విధానసభ సభ్యుల అర్హతల గురించి రాయండి?

- విధానసభ సభ్యులుగా పోటీచేసే అభ్యర్థి కింద తెలిపిన అర్హతలను కలిగి ఉండాలి.
  1) భారత పౌరుడై ఉండాలి.
  2) 25 ఏండ్ల వయస్సు కలిగి ఉండాలి.
  3) లాభాన్నిచ్చే పదవిలో ఉండరాదు.
  4) పార్లమెంట్ నిర్ణయించే ఇతర అర్హతలను కలిగి ఉండాలి.

నోట్: ఒక వ్యక్తి ఏకకాలంలో పార్లమెంట్ ఉభయసభల్లోనూ లేదా రాష్ట్ర శాసనసభలో సభ్యుడిగా ఉండరాదు.

9. శాసనసభ స్పీకర్

- శాసనసభ కార్యకలాపాల నిర్వహణ కోసం విధానసభ సభ్యులు తమలో ఒకరిని స్పీకర్‌గా ఎన్నుకుంటారు. స్పీకర్ సభను హుందాగా నిర్వహిస్తాడు. శాసనసభ తీర్మానం ద్వారా అతడిని తొలగించవచ్చు.

10. శాసనమండలి/విధాన పరిషత్తు

- విధాన పరిషత్తు అనేది ఎగువ సభ దేశంలో 7 రాష్ర్టాల్లో విధాన మండలి ఉంది. అవి 1) తెలంగాణ 2) బీహార్ 3) ఉత్తరప్రదేశ్ 4) కర్ణాటక 5) మహారాష్ట్ర 6) ఆంధ్రప్రదేశ్ 7) జమ్ముకశ్మీర్

11. విధాన పరిషత్తు సభ్యుల అర్హతలను తెల్పండి?

  1) భారతీయ పౌరసత్వం ఉండాలి.
  2) 30 ఏండ్ల వయస్సు నిండి ఉండాలి.
  3) పార్లమెంట్ కాలానుగుణంగా నిర్ణయించే ఇతర అర్హతలను కలిగి ఉండాలి.

12. విధాన పరిషత్తు నిర్మాణాన్ని తెల్పండి?

  1) 1/3వ వంతు స్థానిక సంస్థల సభ్యులు (ఎంపీటీసీ, జడ్పీటీసీ, కౌన్సిలర్, కార్పొరేటర్)
  2) 1/3వ వంతు శాసనసభ్యులు (ఎమ్మెల్యే)
  3) 1/12వ వంతు ఉపాధ్యాయులు
  4) 1/12వ వంతు పట్టభద్రులు
  5) 1/6వ వంతు గవర్నర్ నామినేట్ చేస్తారు.

13. కేంద్ర జాబితాపై ఒక నోట్ రాయండి?

- జాతీయ ప్రయోజనాలు కలిగిన అంశాలు కేంద్ర జాబితాలో ఉంటాయి. వీటిపై శాసనాలు రూపొందించే అధికారం పార్లమెంట్‌కు ఉంది. రాజ్యాంగం ప్రారంభంలో ఇవి 97 అంశాలు ఉండేవి. ప్రస్తుతం 99 ఉన్నాయి.
  ఉదా: ద్రవ్యం, బ్యాంకింగ్, నాణేలు, రైల్వేలు, తంతితపాలా మొదలైనవి.

14. రాష్ట్ర జాబితా

- ప్రాంతీయ ప్రయోజనాలు కలిగిన అంశాలు రాష్ట్రజాబితాలో ఉంటాయి. వీటిపై శాసనాలను తయారుచేసే అధికారం పార్లమెంట్‌కు, రాష్ట్రశాసనసభలకు ఉంది. ఇవి ప్రారంభంలో 66 అంశాలు ఉండేవి. ప్రస్తుతం 61 ఉన్నాయి.
  ఉదా: వ్యవసాయం, పోలీసు, శాంతిభద్రతలు మొదలైనవి.

15. ఉమ్మడి జాబితా

- ఉమ్మడి జాబితాను రాజ్యాంగ నిర్మాతలు ఆస్ట్రేలియా రాజ్యాంగం నుంచి స్వీకరించారు. కేంద్ర జాబితా, రాష్ట్ర జాబితాల్లో పేర్కొనని అంశాలు ఉమ్మడి జాబితాలో ఉన్నాయి. వీటిపై శాసనాలు రూపొందించే అధికారం పార్లమెంటుకు, రాష్ట్ర శాసనసభలకు ఉంది.
  ఉదా: విద్య, వివాహం, విడాకులు, తూనికలు, కొలతలు మొదలైనవి.

16. అవశిష్ట అంశాలు

- అవశిష్ట అంశాలను కెనడా రాజ్యాంగం నుంచి స్వీకరించారు. ఒక అంశం అవశిష్ట అంశమా! కాదా! అని నిర్ధారించే అధికారం సుప్రీంకోర్టుకు ఉంది. వీటిపై పార్లమెంట్‌కు మాత్రమే శాసన అధికారం ఉంది.
  ఉదా: అంతరిక్ష యానం.


బిజినేపల్లి పీఎస్‌లో సీఐ, ఎస్‌ఐలతో మాట్లాడుతున్న ఎస్పీ సన్‌ప్రీత్‌సింగ్

పోలీస్ స్టేషన్‌ను తనిఖీ చేసిన ఎస్పీ

బిజినేపల్లి : మండల కేంద్రంలోని పోలీస్‌స్టేషన్‌ను ఎస్పీ సన్‌ప్రీత్‌సింగ్ మంగళవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సాధారణ తనిఖీల్లో భాగంగానే పోలీస్‌స్టేషన్‌ను తనిఖీ చేసినట్లు చెప్పారు. పోలీసులు ప్రజలతో ఫ్రెండ్లీగా ఉండాలని, ముఖ్యంగా పోలీస్‌స్టేషన్‌కు వచ్చే ఫిర్యాదులను తక్షణమే పరిష్కరించే విధంగా చూడాలని చెప్పారు. కేసుల విషయంలో ఏలాంటి తారతమ్యాలు లేకుండా వ్యవహరించాలని సూచించారు. కేసు నమోదు చేయడానికి ముందుకు న్యాయబద్ధంగా విచారణ నిర్వహించాలని సూచించారు. అంతకుముందు కార్యాలయ ప్రాంగణాన్ని పరిశీలించారు. అదేవిధంగా పోలీస్‌స్టేషన్‌లో పలు రికార్డులను క్షుణ్ణంగా పరిశీలించారు. ఆయన వెంట సీఐ శ్రీనివాస్‌రెడ్డి, ఎస్‌ఐ ప్రదీప్‌తోపాటు సిబ్బంది ఉన్నారు.

పారిశుద్ధ్య పరిరక్షణకు పాటు పడాలి

బిజినేపల్లి : పారిశుద్ధ్య పరిరక్షణకు ప్రతి ఒక్కరూ పాటు పడాలని ఎంపీడీవో హరినాథ్ సూచించారు. మండలంలోని ఆయా గ్రామాల్లో స్వచ్ఛభారత్‌లో భాగంగా మరుగుదొడ్లను ప్రతి ఒక్కరూ నిర్మించుకునేలా చూడాలన్నారు. ప్రభుత్వం నుంచి రూ.12వేలు మరుగుదొడ్ల నిర్మాణాల కోసం ప్రభుత్వం అంద జేస్తున్నట్లు తెలిపారు. కాబట్టి బహిరంగ మలవిసర్జన జరుగకుండా ప్రతి గ్రామంలో మరుగుదొడ్లను నిర్మించుకునేలా స్థానిక సిబ్బంది అవగాహన కల్పించాలన్నారు. వందశాతం మరుగుదొడ్ల నిర్మాణం జరిగేలా చూడాలని కోరారు.

పశువులకు వ్యాధి నిరోధక టీకాలు పంపిణీ

తిమ్మాజిపేట : మండలంలో మంగళవారం ఇప్పలపల్లి, ఎదిరేపల్లి, మారేపల్లి గ్రామాల్లో 1059 పశువులకు వ్యాధి నిరోధక టీకాలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా పశువైద్యాధికారి శివరాజ్ మాట్లాడుతూ ప్రభుత్వం పశువులకు గాలికుంటు వ్యాధి నివారణ కోసం ఉచితంగా టీకాలు అందజేస్తున్నదని, ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. కార్యక్రమంలో మారేపల్లి సర్పంచ్ రాజేందర్‌రెడ్డి, సిబ్బంది శ్రీనివాసులు, టీఆర్‌ఎస్ నేత శ్రీరాం పాల్గొన్నారు.

255 పశువులకు గాలికుంటు టీకాలు

తాడూరు : మండలంలోని ఆకునెల్లికుదురు, భలాన్‌పల్లి గ్రామాల్లోని పశువులకు మంగళవారం పశువైద్యశాఖ ఆధ్వర్యంలో గాలికుంటు టీకాలను వేసినట్లు పశువైద్య సిబ్బంది తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మొత్తం 255 పశువులకు గాలికుంటు టీకాలు వేయడం జరిగిందన్నారు. ఈ నెల 29నుంచి జనవరి 13వ తేదీ వరకు ఈ టీకాలను పంపిణీ చేస్తున్నట్లు పేర్కొన్నారు. బుధవారం ఎంగంపల్లి, ఐతోల్ గ్రామాల్లో టీకాలు వేస్తున్నామని, ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. కార్యక్రమంలో పశువైద్య సిబ్బంది రాజేష్, రమేష్, మధు, ఆసియాబేగంలు పాల్గొన్నారు.

విద్యావలంటీర్లకు నియామక పత్రాలు అందజేత

తిమ్మాజిపేట : మండలంలో వివిధ పాఠశాలలకు ఎంపికైన విద్యావలంటీర్లకు మండల విద్యాధికారి శ్రీనివాసులు మంగళవారం నియామక పత్రాలను అందించారు. గతంలో ఎంపికైన వారు విధుల్లో చేరక పోవడంతో వారి స్థానాల్లో కొత్త వారిని ఎంపిక చేశారు. బుద్ధ సముద్రం, బావాజీపల్లి, రాళ్ల చెరువుతండా, నేరళ్లపల్లి యూపీఎస్‌లలో ఇద్దరు చొప్పున, ఆర్‌కే గడ్డ, తుమ్మలకుంట, ఎదిరేపల్లిల పీఎస్‌లకు ఒకరు చొప్పున నియమించారు. కార్యక్రమంలో టీటీయూ జిల్లా అధ్యక్షుడు సాయిరెడ్డి, పీఆర్‌టీయూ టీఎస్ రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి ఆశోక్‌రెడ్డి, ఆనంద్, సీఆర్‌పీ మల్లారెడ్డి పాల్గొన్నారు.


అభ్యర్థుల సర్టిఫికెట్లు పరిశీలిస్తున్న ఎంఈవో

నెలాఖరు నాటికి సబ్ స్టేషన్..

పనులు పూర్తి చేయాలి

- టీఆర్‌ఎస్ రాష్ట్ర నాయకుడు జక్కా రఘునందన్‌రెడ్డి
- మేడిపూర్‌లో సబ్ స్టేషన్ పనుల పరిశీలన


మేడిపూర్‌లో సబ్ స్టేషన్ నిర్మాణ పనులను పరిశీలిస్తున్న జక్కా రఘునందన్‌రెడ్డి

తాడూరు : నెలాఖరులోగా సబ్‌స్టేషన్ నిర్మాణ పనులను పూర్తి చేయాలని టీఆర్‌ఎస్ రాష్ట్ర నాయకులు జక్కా రఘునందన్‌రెడ్డి అన్నారు. మంగళవారం మండల పరిధిలోని మేడిపూర్ గ్రామంలో నూతనంగా నిర్మిస్తున్న సబ్ స్టేషన్ నిర్మాణ పనులను ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతులకు 24 గం టల ప్రభుత్వం ఇవ్వాలని ప్రభుత్వం దృఢ నిశ్చయంతో ఉందని, అందుకు అనుగుణంగా ఈ నిర్మాణ పనులను ఈ నెలాఖరులోగా పూర్తి చేయాలని కాంట్రాక్టర్‌ను కోరారు. ఎంగంపల్లి విద్యుత్ సబ్‌స్టేషన్ పరిధిలో ఉన్న గ్రామాల్లో 24 గంటల నిరంతర విద్యుత్ సరఫరా చేయాలంటే ఇబ్బందులవుతాయని ఆ గ్రామాల్లోని రైతులు ఎమ్మెల్యే దృష్టికి తీసుకుపోగా ఆయన వెంటనే స్పందించి విద్యుత్ సమస్య తీర్చాలంటే నూతనంగా కొత్త సబ్‌స్టేషన్ కావాలని గుర్తించిన ఎమ్మెల్యే సమస్య పరిష్కరించేందుకు గాను మేడిపూర్‌కు నూతనంగా సబ్‌స్టేషన్ మంజూరు చేశారన్నారు. ఈ పనులు నెలాఖరు వరకు పూర్తి చేస్తే ఫిబ్రవరి నెలలో ఎమ్మెల్యే మర్రి జనార్దన్‌రెడ్డి చేతుల మీదుగా సబ్‌స్టేషన్ ప్రారంభిస్తారని తెలిపారు. అదేవిధంగా దుందుభీ నది ఒడ్డు నుంచి పెట్రోల్ బంక్ వరకు ప్రధాన రహదారిపై రూ.10లక్షలతో ఎల్‌ఈడీ లైట్లు వేసే పనులు బుధవారం నుంచి ప్రారంభమవుతుండడంతో ఆ పనుల ను జక్కా పరిశీలించారు. బస్టాండ్ ఆవరణలో కూడా నూతనంగా ఎంజేఆర్ ట్రస్ట్ ద్వారా నిర్మిస్తున్న బస్ స్టాప్ నిర్మాణానికి స్థలాన్ని పరిశీలించారు. బస్‌స్టేజ్ నుంచి మేడిపూర్ గ్రామానికి వెళ్లే ప్రధాన రహదారి సీసీ రోడ్డు లేక మిగిలిపోయాయని, ఈ పనులను నెలాఖరులోగా పూర్తి చేయాలని ఆయన సూచించారు.

ఆయన వెంట మండలాధ్యక్షుడు యార రమేష్, నాయకులు గడ్డం మశన్న, యార కృష్ణయ్య, కాశిరెడ్డి, రాములు, వెంకట్‌రెడ్డి, మధుసూదన్ రెడ్డి, వెంకట్రాంరెడ్డి, భాస్కర్‌రెడ్డి, లక్ష్మయ్య, పరమేశ్వర్, రామన్నగౌడ్ తదితరులు ఉన్నారు.

గ్రామాన్ని పరిశుభ్రంగా ఉంచాలి


తెలకపల్లిలో గ్రామసభ నిర్వహిస్తున్న అధికారులు

తెలకపల్లి : గ్రామాన్ని పరిశుభ్రంగా ఉంచేందుకు అందరూ సహకరించాలని ఎంపీడీవో కాళిందిని, సర్పంచ్ నిర్మలా లక్ష్మారెడ్డిలు ప్రజలకు పిలుపునిచ్చారు. మంగళవారం మండల కేంద్రంలో గ్రామసభ నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గ్రామాన్ని పరిశుభ్రంగా ఉంచేందుకు అందరూ ప్రయత్నించాలని, గ్రామంలో ఇప్పటికే మురుగుకాలువలు, వ్యక్తిగత మరుగుదొడ్ల నిర్మాణాలు జరుగుతున్నాయని, ఇంకా ప లు కార్యక్రమాల ద్వారా స్వచ్ఛ గ్రామంగా తీర్చిదిద్దేందుకు ప్రయత్నిస్తున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో ఈవో సాధిక్‌బాబా, వార్డుసభ్యులు పాల్గొన్నారు.

తిమ్మాజిపేటలో గ్రామసభ

తిమ్మాజిపేట : తిమ్మాజిపేట గ్రామ పంచాయతీలో మంగళవారం గ్రామ సభ నిర్వహించారు. సర్పంచ్ కవిత అధ్యక్షతన నిర్వహించిన సభలో గ్రామంలో సంపూర్ణ పారిశుద్ధ్యం కోసం ప్రతి ఒక్కరూ వ్యక్తిగత మరుగుదొడ్లు నిర్మించుకోవాలని, ఇందు కోసం వార్డు సభ్యులు కృషి చేయాలని సర్పంచ్ విజ్ఞప్తి చేశారు. దీంతో పాటు చెత్త ను ఎక్కడపడితే అక్కడ వేయవద్దన్నారు. గ్రామ అభివృద్ధి కోసం ప్రజలు పన్ను లు చెల్లించాలని కోరారు. అనంతరం గ్రామంలో చేపట్టాల్సిన అభివృద్ధి కార్యక్రమాల పై చర్చించారు. కార్యక్రమంలో ఉపసర్పంచ్ స్వామి, పంచాయతీ కార్యదర్శి లక్ష్మీనారాయణ, టీఆర్‌ఎస్ నేత వేణుగోపాల్‌గౌడ్, వార్డు సభ్యులు పాల్గొన్నారు.

4నుంచి ఎంజేఆర్ ట్రస్ట్ ఆధ్వర్యంలో ముగ్గుల పోటీలు



విలేకరులతో మాట్లాడుతున్న జడ్పీటీసీ, సర్పంచులు

తిమ్మాజిపేట : సంక్రాంతి పండగను పురస్కరించుకొని ఎంజేఆర్ ట్రస్ట్ ద్వారా బాలికలు, మహిళలకు ముగ్గుల పోటీలను నిర్వహిస్తున్నట్లు తిమ్మాజిపేట జడ్పీటీసీ గొర్ల సువర్ణ, సర్పంచ్ కవితలు తెలిపారు. మంగళవారం మం డల కేంద్రంలోని టీఆర్‌ఎస్ పార్టీ కార్యాలయంలో వారు విలేకరులతో మాట్లాడారు. 4,5,6, తేదీలలో ప్రతి గ్రామం లో ముగ్గుల పోటీలను నిర్వహిస్తున్నామని, గ్రామాల విజేతల తో ఈ నెల 11న మండల కేంద్రంలో, మండల విజేతలతో 12 నాగర్‌కర్నూల్ మార్కెట్ యార్డులో నియోజకవర్గ స్థాయి పోటీలను నిర్వహిస్తున్నట్లు వారు తెలిపారు. ప్రతి పోటీలో ముగ్గురికి బహుమతులు ఇస్తామన్నారు. 9వ తరగతి ఆపై చదవుతున్న బాలికలు, యువతులు పాల్గొనవచ్చన్నారు. ముగ్గుల పోటీల కోసం గ్రామ పంచాయతీ సర్పంచులు, టీఆర్‌ఎస్ నాయకులు ఏర్పాట్లు చేస్తారని తెలిపారు. గత సంవత్సరం లాగే ఈ పోటీలను విజయవంతం చేయాలని వారు విజ్ఞప్తి చేశారు. సమావేశంలో పార్టీ మండల ప్రధాన కార్యదర్శి జోగు ప్రదీప్, సీనియర్ నేత వేణుగోపాల్‌గౌడ్, వెంకటేష్, జీవన్, శేఖర్ పాల్గొన్నారు.


కాలినడకన పాఠశాలకు వస్తున్న విద్యార్థులు

పర్వతాపూర్‌కు బస్సు నడపాలి

తెలకపల్లి : మండలంలోని పర్వతాపూర్ గ్రామానికి బస్సు నడిపించాలని విద్యార్థుల తల్లిదండ్రులు కోరుతున్నారు. మండల కేంద్రానికి మూడు కిలో మీటర్ల దూరంలో ఉన్న పర్వతాపూర్‌కు బస్సు సౌకర్యం లేక పోవడంతో నిత్యం 24 మంది విద్యార్థులు కాలినడకన పాఠశాలలు, కళాశాలలకు వెళ్తున్నారు. మరికొంత మం ది విద్యార్థులు ప్రైవేట్ ఆటోల్లో వెళ్లి విద్యనభ్యసిస్తున్నారు. దశాబ్ధాల తరబడి ఉన్న ఈ సమస్యను వెంటనే తీర్చాలని గ్రామస్తులు కోరుతున్నారు. గతంలో బీటీ రోడ్డు లేక పోవడంతో ఆర్టీసీ అధికారులు ఎన్ని సార్లు విజ్ఞప్తి చేసినా రోడ్డు బాగలేదని చెప్పారని, ప్రస్తుతం బీటీ రోడ్డు ఏర్పడి రెండేళ్లు కావస్తున్నా ఆర్టీసీ అధికారులు పట్టించుకోవడం లేదని ప్రజలు ఆరోపిస్తున్నారు. ఆర్టీసీ అధికారులు స్పందించి వెంటనే బస్సు సౌకర్యం కల్పించి విద్యార్థుల ఇబ్బందులు తీర్చాలని ప్రజలు కోరుతున్నారు.

19న సహస్ర కలశాభిషేకం

బిజినేపల్లి : పాలెంలోని అలివేలుమంగ సమేత వేంకటేశ్వర స్వామి దేవాలయంలో ఈ నెల 19న సహస్ర కలశాభిషేకం, మహాకుంభ కలశాభిషేక కార్యక్రమాలను నిర్వహిస్తున్నట్లు ఆలయ చైర్మన్ మనుసాని స్వామి మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. 19నుంచి 21వరకు ఆలయంలో మహాకుంభాభిషేకం నిర్వహిస్తున్నట్లు పేర్కొన్నారు. ఈ కార్యక్రమాల్లో భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని వారు కోరారు.

యువకుడికి గాయాలు


తిమ్మాజిపేట : ఆవంచ గ్రామానికి చెందిన యువకునికి మంగళవారం జరిగిన రోడ్డు ప్రమాదంలో గాయాలయ్యాయి. గ్రామస్తుల వివరాల ప్రకారం.. గ్రామానికి చెందిన ఐతోల్ బాలస్వామి అనే యువకుడు గ్రామంలో మోటార్‌సైకిల్‌పై వస్తుండగా అదుపుతప్పడంతో కల్వర్ట్‌లో పడి గాయాలయ్యాయి. కల్వర్ట్‌కు రక్షణ గోడ లేకపోవడంతో అందులో పడినట్లు గ్రామస్తులు తెలిపారు. అతన్ని వెంటనే జడ్చర్ల ప్రభుత్వ దవాఖానాకు తరలించారు. గాయపడిన వ్యక్తిని టీఆర్‌ఎస్ నేతలు సురేందర్‌రెడ్డి తదితరులు పరామర్శించారు.

సేవలు వినియోగించుకోవాలి

తెలకపల్లి : పశువైద్యానికి సంబంధించిన అంబులెన్స్ సేవలు గొర్రెల కాపరులు వినియోగించుకోవాలని మండల గొర్రెల కాపరుల సంక్షేమ సంఘం అధ్యక్షుడు కురుమ నర్సింహ మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. ప్రభుత్వం గొల్లకురుమల ఆర్థిక స్థితి గతులను మార్చడానికి సబ్సిడీ గొర్రెలను అందించడం జరిగిందని, గొర్రెలు వ్యాధుల బారిన పడినప్పుడు సేవలందించడానికి అంబులెన్స్ ఏర్పాటు చేయడం జరిగిందని పేర్కొన్నారు. మండలు కూడా అందుబాటులో ఉన్నట్లు తెలిపారు. ఈ అంబులెన్స్ సేవలను కాపరులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

శ్రీనివాస్ నియామకంపై హర్షం

తెలకపల్లి : రాష్ట్ర ఎస్సీ, ఎస్టీ కమిషన్ చైర్మన్‌గా ఎర్రోళ్ల శ్రీనివాస్‌ను నియమించినందుకు గాను మండల టీఆర్‌ఎస్వీ నాయకులు స్టాలిన్ మంగళవారం ఒక ప్రకటనలో హర్షం వ్యక్తం చేశారు. ఎన్నో ఏళ్లుగా టీఆర్‌ఎస్‌లో కీలకంగా వ్యవహరించిన ఎర్రోళ్ల శ్రీనివాస్ సేవలను గుర్తించి ఆయనను ఎస్సీ, ఎస్టీ చైర్మన్‌గా నియమించడం హర్షణీయం అన్నారు. ఆయనను ఎంపిక చేసిన సీఎం కేసీఆర్‌కు టీఆర్‌ఎస్వీ నేతలు కృతజ్ఞతలు తెలియజేశారు.



గ్రహ గమనాలు

గొల్లపెల్లి సంతోష్ కుమార్ శర్మ



మేషం : ఈ రోజు పని ఒత్తిడి అధికంగా ఉంటుంది. మీ తోబుట్టువుల సహాయ, సహకారాలు అవసరమవుతాయి. ప్రయాణాల్లో జాగ్రత్త అవసరం. మీ తొందరపాటు కారణంగా ఏదైనా వస్తువును పోగొట్టుకునే అవకాశముంది. మానసికంగా కృంగి పోకుండా ధైర్యంగా అడుగేయటం మంచిది. ఉద్యోగంలో ఉన్నతి సాధిస్తారు.



వృషభం : ఈ రోజు వృత్తిపరంగా అనుకూలంగా ఉంటుంది. మీ కోరిక నెరవేరటం, లక్ష్యానికి చేరువవటం జరుగుతుంది. వాయిదా పడుతున్న పనులు పూర్తవుతాయి. ఉద్యోగవిషయంలోవిదేశీయానానికి సంబంధించి శుభవార్త వింటారు. మీ ప్రతిభకు గుర్తింపు లభిస్తుంది. గృహ వ్యవహారాలలో బిజీగా గడుపుతారు.




మిథునం : మీ కుటుంబ సభ్యులతో కానీ, జీవిత భాగస్వామితో కానీ వ్యవహరించేప్పుడు జాగ్రత్త అవసరం. అనవసర వివాదాలకు తావివ్వకండి. ఆరోగ్యం సామాన్యంగా ఉంటుంది. తీసుకునే ఆహారం విషయంలో జాగ్రత్త అవసరం. ఉదర సంబంధ లేదా మూత్ర సంబంధ అనారోగ్యం కారణంగా బాధపడతారు. అనుకున్న లక్ష్యాలను చేరుకోవడానికి చేసే ప్రయత్నాలు ఫలిస్తాయి.



కర్కాటకం : మీ పై అధికారులతో కానీ, సహోద్యోగుల తో కానీ, స్నేహ పూర్వకంగా మెలగటం మంచిది. అనుకోని వివాదాలు జరిగే అవకాశముంటుంది. కోపానికి, ఆవేశానికి తావివ్వకండి. వాద వివాదాలకు దూరంగా ఉండండి. శివారాధన మేలు చేస్తుంది. ఆహార విషయంలో జాగ్రత్త అవస ం.



సింహం : మీ జీవిత భాగస్వామితో ఆనందంగా గడుపుతారు. మీ పిల్లలు మీ ఆనందాన్ని రెట్టింపు చేస్తారు. ప్రయాణం కానీ, దేవాలయ సందర్శన కానీ చేస్తారు. మీ ప్రతిభకు గుర్తింపు లభిస్తుంది. వ్యాపారంలో అనుకూల ఫలితాలుంటాయి.



కన్య : ఈ రోజు చాలా కాలం నుంచి వాయిదా పడుతున్న పనులు చేయటానికి అనుకూలంగా ఉంటుంది. వాటిని విజయవంతంగా పూర్తి చేయగలుగుతారు. అలాగే ఉద్యోగంలో మీ పనికి మంచి గుర్తింపు వస్తుంది. ప్రయాణాలకు సాధారణ దినం.



తుల : డబ్బు విషయంలో సామాన్యంగా ఉం టుంది. అవసరానికి తగిన డబ్బు లభించక పోవటం కానీ, పెట్టుబడుల కారణంగా నష్టపోవటం కానీ జరగవచ్చు. ఆర్థిక వ్యవహారాల్లో జాగ్రత్త అవసరం. వ్యాపార లావాదేవీలకు అనువైన దినం కాదు. ఏ నిర్ణయమైనా ఆలోచించి తీసుకోవడం మంచిది.



వృశ్చికం : ఆరోగ్యం సామాన్యంగా ఉంటుంది. ఉదర లేదా ఛాతి సంబంధ సమస్యలు ఉండే అవకాశముంది. అలాగే మీ కుటుంబ సభ్యుల లేదా బంధువుల ఆరోగ్యం కూడా మీ ఆందోళనకు కారణమవుతుంది. నీరు, ఆహారం విషయంలో జాగ్రత్త అవసరం. గర్వానికి, అహంకారానికి తావివ్వకండి




ధనుస్సు : ఆర్థికంగా చాలా అనుకూలంచే దినం. రావలసిన బకాయిలు రావటమే కాకుండా మీరు తీర్చవలసిన బాకీలు కూడా తీర్చగలుగుతారు. అనుకొనీ డబ్బు కానీ, చేపట్టిన పనిలో విజయం కానీ వరిస్తుంది. ఉద్యోగ విషయంలో శుభవార్త విం టారు. అలాగే ఇతరులతో వ్యవహరించేప్పుడు జాగ్రత్త అవసరం.



మకరం : చేపట్టిన పనులు వాయిదా పడటం కానీ, అనుకోని అడ్డంకులు రావటం కానీ జరగవచ్చు. ఇది కేవలం తాత్కాలికమే కాబట్టి పట్టువదలక ప్రయత్నించండి.. విజయం మీ స్వంతమవుతుంది. పని ఒత్తిడి కారణంగా స్వల్ప అనారోగ్యానికి గురయ్యే అవకాశముంటుంది. తగిన విశ్రాంతి తీసుకోవటం మంచిది. కుటుంబ సభ్యుల కోసం డబ్బు ఖర్చు చేస్తారు.



కుంభం : ఈ రోజు దూర ప్రదేశం నుంచి ఒక శుభ వార్త వింటారు. మీరు చేసిన పనికి మంచి గుర్తింపు లభిస్తుంది. పై అధికారుల నుంచి ప్రశంసలు అందుకుంటారు. ప్రయాణం చేసే అవకాశముంటుంది. బంధువులను కలుసుకుంటారు.



మీనం : ఈ రోజు ఆరోగ్యం విషయంలో కొంచెం శ్రద్ధ అవసరం. నేత్ర సంబంధ మైన సమస్యలు కానీ, ఎలర్జీ బారిన కానీ పడే అవకాశముంటుంది. అలాగే మానసికంగా ఏదో తెలియని ఒత్తిడిని ఫీల్ అవుతారు. ఆర్థిక విషయాలలో కూడా కొంత జాగ్రత్త అవసరం. డబ్బు ఎక్కువ దగ్గర పెట్టుకుని ప్రయాణం చేయకండి.

సలహాలు సూచనల కోసం.. onlinejyotish.comని చూడండి

సేంద్రియం దిశగా అడుగులు

- **గో-ఆధారిత వ్యవసాయంతో రైతులకు మేలు**
- **రెండు సంవత్సరాలుగా ప్రకృతి సాగుపై దృష్టి**
- **పలువురికి ఆదర్శంగా నిలుస్తున్న సంకాపురం రైతు సత్యనారాయణ**



సేంద్రియ ఎరువుతో సాగుచేసిన కంది పైరును చూపుతున్న రైతు సత్యనారాయణ

అయిజ రూరల్ : రైతులు రసాయన, క్రిమిసంహారక మందులు వాడడం వల్ల పంటల సాగు వ్యయం పెరిగి భూసారం తగ్గి నానాటికి పంట దిగుబడి తగ్గుతుంది. ఫలితంగా రైతులు కష్టాల కడలిలో కొట్టుమిట్టాడుతున్నారు. రసాయన ఎరువులు వాడరాదని శాస్త్రవేత్తలు చెబుతున్నా విధిలేని పరిస్థితిలో రైతులు వాటినే వాడి ఒకవైపు పంటల వ్యయం పెరిగి మరోవైపు భూములు చౌడుబారి పోతున్నాయి. కొద్దిమంది రైతులు మాత్రం ఇటీవల కాలంలో రసాయన ఎరువుల వాడకాన్ని తగ్గించి సేంద్రియ ఎరువుల వాడకం దిశగా అడుగులు వేస్తున్నారు. అలాంటి వారిలో మండల పరిధిలోని సంకాపురం గ్రామానికి చెందిన రైతు సత్యనారాయణ ఒకరు. 2013 అక్టోబర్ నెలలో ఆత్మ సంస్థ ఆధ్వర్యంలో మహబూబ్‌నగర్ పట్టణంలో సుభాస్ పాలెకర్ శాస్త్రవేత్త రైతులకు మూడు రోజుల పాటు గో-ఆధారిత ప్రకృతి వ్యవసాయంపై అవగాహన సదస్సు నిర్వహించారు. ఇందులో పాల్గొన్న సత్యనారాయణ ఆనాటి నుంచి తన రెండు ఎకరాలలో ఇంటికి అవసరమయ్యే కూరగాయలు, పప్పు దినుసులు సాగు చేస్తున్నాడు. ఈ రెండు ఎకరాలకు తన సొంత గోవుల నుంచి సేకరించిన మూత్రం, పేడ, వేపకషాయం తదితర వాటితో సేంద్రియ ఎరువును తయారు చేసుకొని పంటలపై పిచికారి చేసి అధిక దిగుబడి పొందుతున్నాడు. అయితే ఈ ఏడాది సాగు విస్తీర్ణాన్ని మరింత పెంచి సేంద్రియ ఎరువుల ఆధారంగా ఒక ఎకరా కందిపైరును సాగు చేశాడు. ప్రస్తుతం అది కోత దశలో ఉండగా మంచి దిగుబడి ఇస్తుందన్న నమ్మకంతో రైతు సత్యనారాయణ ఉన్నాడు. అలాగే గ్రామంలోని మిగతా రైతులు కూడా సేంద్రియ వ్యవసాయం సాగుచేయాలని చెబుతున్నాడు.

గోమూత్ర పిచికారితో అద్భు త ఫలితాలు..

విత్తనశుద్ధి మొదలుకొని చీడపీడల నివారణ వరకు సాధారణ ఎరువులపై ఆధారపడకుండా గోవుమూత్రం, పేడతో తయారైన పదార్థంతో అధిక దిడుబడి పొందే వీలుంది. పైర్లు సాగుచేసే ముందు పదికిలోల ఆవుపేడ, పదిలీటర్ల గోవుమూత్రం, రెండు కేజీల బెల్లం, రెండు కేజీల పప్పుధాన్యాన్ని ఒక చోట కలిపి మూడురోజులు నిల్వ ఉంచి పంట సాగు చేసే సమయంలో చల్లితే భూమి సారవంతమై మొలకలు ఏపుగా పెరుగుతాయి. పెరిగిన మొలకలపై నెల రోజుల తర్వాత ఐదు కేజీల సీతాఫలం ఆకులను నూర్పిడి చేసి పది లీటర్ల గోవు మూత్రాన్ని కలిపి మరగించి పంటపై పిచికారి చేస్తే సత్ఫలితాలు పొందే వీలుంది.

నిమాస్త్రంతో చీడపీడల నివారణ

చీడపీడల నివారణకు క్రిమిసంహారక మందులకు స్వస్తి పలికి వంద లీటర్ల నీటిలో ఒక కేజీ ఆవుపేడ, ఐదు లీటర్ల గోవుమూత్రం, ఐదు కేజీల వేపగింజల పిండి బాగా కలియతిప్పి 24గంటల పాటు నానబెట్టాలి. ఈ ద్రావణాన్ని వారం రోజుల్లోపు పంటలపై పిచికారి చేసుకుంటే చీడపీడలు పైరు దరి చేరవు. నిమాస్త్రంను ఆరు నెలలపాటు నిల్వ ఉంచుకోవచ్చు. నిల్వ ఉంచుకునే మందును తయారు చేసుకునేందుకు రెండు కేజీల సీతాఫలం ఆకులు, రెండు కేజీల పల్లెరాకులు, రెండు కేజీల వేపాకు తీసుకొని వేరువేరుగా నూర్పిడి చేసుకోవాలి. 20లీటర్ల గోవు మూత్రంలో వేసి బాగా ఉడికించాలి. తదనంతరం 24గంటల పాటు చల్లారనివ్వాలి. తర్వాత వడబోసి నిల్వచేసుకోవాలి. అలా తయారు చేసుకున్న బ్రహ్మాస్త్రం ఆరు నెలలపాటు నిల్వ ఉంచుకోవచ్చు. దీంతో ప్రధానంగా పైర్లపై వచ్చే ఆకుముడత, కాండం, కాయతొలుచు, వేరుకుళ్లు తదితర తెగుళ్ల నివారణకు తోడ్పడుతుంది.

జీవామృతంతో పైర్లకు మరింత జీవం

జీవామృతం తయారీకి ఐదు లీటర్ల గోవుమూత్రం, రెండు కిలోల బెల్లం, రెండు కిలోల శనగలు, ఉలువలు, పెసర్లు, మినుములు పిండిగా నూర్పిడి చేసుకొని గట్టునుంచి సేకరించిన కొంత మట్టిని కలిపి 48గంటల పాటు నానబెట్టి వంద కిలోల ఆవుపేడతో కలిపి స్ప్రే చేసుకోవాలి. దీంతో పైర్లకు మరింత జీవం వస్తుంది. ఫలితంగా సత్ఫలితాలు పొందవచ్చు.

తక్కువ పెట్టుబడితో అధిక దిగుబడి ..

సేంద్రియ ఎరువుల వాడకం వల్ల పెట్టుబడులు తగ్గడంతోపాటు భూసారం పెరిగి అధిక దిగుబడి పొందే అవకాశం ఉంది. రసాయన ఎరువులతో ఒక ఎకరా విస్తీర్ణంలో పంటను సాగుచేస్తే పదివేల రూపాయల వరకు ఖర్చు అవుతుంది. అదే సేంద్రియ ఎరువులతో సాగు చేస్తే మూడువేల రూపాయలు మాత్రమే ఖర్చు అవుతుంది. ఇన్ని విధాలుగా లాభాలు ఉన్న సేంద్రియ వ్యవసాయంపై రైతులందరూ దృష్టి సారించాల్సిన అవసరం ఎంతైన ఉంది.

ప్రతి ఇంట్లో గోవు ఉండాలి : సత్యనారాయణ, రైతు

రైతు ఇంట్లో గోవు ఉంటే పాడితోపాటు సేంద్రియ వ్యవసాయం చేసుకునే అవకాశం ఉంది. సకల దేవతలకు నిలయమైన గోవును పెంచడం వల్ల మనకు ప్రాణవాయువుతోపాటు అత్యంత పోషక విలువలున్న పాలు, పెరుగు, వెన్న, నెయ్యి లభిస్తాయి. అలాగే గోవు మూత్రం, పేడతో తయారు చేసుకున్న మిశ్రమాలు సేంద్రియ వ్యవసాయంలో రైతులకు ఎంతగానో ఉపయోగపడుతాయి. ప్రతి రైతు గోవును పెంచి సేంద్రియం దిశగా అడుగులు వేసి కలుషితం లేని ఆహార ఉత్పత్తులను పండించి అందరికీ ఆదర్శంగా నిలవాలి.





అన్నదాతల.. ఆనందం

- సాగుకు 24 గంటల విద్యుత్
- నూతన సంవత్సర కానుకగా ప్రభుత్వ ప్రకటన
- విజయవంతంగా కొనసాగుతున్న సరఫరా
- అన్నదాతలకు తప్పిన తిప్పలు
- రైతుల జీవితాల్లో వెలుగులు నింపిన సీఎం కేసీఆర్
- హర్షం వ్యక్తం చేస్తున్న రైతన్నలు

"కరెంటు ఎప్పడొస్తదో.. ఎప్పడు పోతదో తెల్వని పరిస్థితి ఉండేది.. కండ్లు కాయలు కాయంగా తెల్లార్లు చేనుకాడనే కంటికి కునుకు లేకుండా కాపలా కాసేటోళ్లం.. ఒకయాలా కరెంటు వొచ్చినా అప్పడే పోతుండె.. మళ్లా కరెంటు వచ్చేదాంక ఎదురుసూసేటోళ్లం.. ఇలా పొలానికి నీళ్లు పారీయనీకె పొద్దస్తమానం చేను కాడనే కాపుకాసేటోళ్లం.. చానాసార్లు పాముకాట్లకు, విద్యుత్ ప్రమాదాలకు కూడా గురైనం..మా బాధలు గుర్తించిన సీఎం సారు కరెంట్ కష్టాలు లేకుండా చేసిండు.. ఇప్పడు 24గంటల కరెంట్ వస్తుంది.. కేసీఆర్ సార్‌కు రుణపడి ఉంటాం.." అంటూ రైతులు తమ అభిప్రాయాలను 'నమస్తే తెలంగాణ'తో పంచుకున్నారు.

గత సీమాంధ్ర ప్రభుత్వాల హయాంలో కరెంట్ కష్టాలతో అన్నదాతలు నానా అవస్థలు పడ్డారు. కానీ నేడు అందుకు పూర్తిభిన్నంగా తెలంగాణ ప్రభుత్వం రైతుల జీవితాల్లో నూతన సవత్సర కానుకగా సరికొత్త వెలుగులు తీసుకొచ్చింది. ఒకప్పడు తెలంగాణ రాష్ట్రం అంధకారమవుతుందన్న వారికి చెంపపెట్టులా.. రైతుల బాధలు స్వయంగా తెలిసిన సీఎం కేసీఆర్ నిరంతర విద్యుత్‌కు శ్రీకారం చుట్టి రైతు బాంధవుడిలా నిలిచారు..

- నెట్‌వర్క్, నమస్తే తెలంగాణ

ఎంతో సంతోషంగా ఉంది..



తెలంగాణ ప్రభుత్వం రైతులకు ఎంతో మేలు చేకూరుస్తుంది. 24 గంటలు నిరంతరం విద్యుత్ సరఫరా చేయడం ఎంతో సంతోషంగా ఉంది. గత ప్రభుత్వాలు ఏవీ రైతులను పట్టించుకోలేదు. వానాకాలం పంటలు సాగుచేయాలంటేనే చాలా భయంగా ఉండేది. ప్రస్తుతం ఆ బాధలన్నీ తొలగిపోయాయి. సీఎం కేసీఆర్‌కు రుణపడి ఉంటాం.

- బొజ్జన్న, రైతు, పసుపుల గ్రామం, కోడేరు మండలం

ఇక కరెంటు పాట్లు లేవు..



తెల్లవార్లు కరెంటు ఎప్పుడొస్తదనే ధ్యాస ఉండేది. కానీ నేడు ఆ పరిస్థితులు లేవు. తెలంగాణ ప్రభుత్వం రైతులకు ఇబ్బందులు లేకుండా నిరంతరం విద్యుత్ సరఫరా చేయడం ఎంతో అభినందనీయం. చెరువు, కుంటలకు నీళ్లు రావడం.. నిరంతరం విద్యుత్ సరఫరా చేయడంతో రైతుల కష్టాలు తొలగిపోయాయి.

- వెంకటయ్య, రైతు, కోడేరు

రైతు ప్రభుత్వం..



రైతుల సంక్షేమం కోసం తెలంగాణ ప్రభుత్వం ఎంతో కృషి చేస్తుంది. నిరంతరం విద్యుత్ సరఫరా చేయడం ఎంతో అభినందనీయం. పొలాల వద్ద రాత్రింబవళ్లు కాపలా కాసే రోజులు పోయాయి. సాగు కూడా చాలా పెరిగింది. సీఎం కేసీఆర్‌కు ప్రత్యేక ధన్యవాదాలు.

- నర్సింహా, రైతు, రామాపురం, పెంట్లవెల్లి మండలం


సీఎం రుణం తీర్చుకోలేనిది..



రైతును రాజు చేయాలనే సంకల్పంతో ముఖ్యమంత్రి కేసీఆర్ రైతు సంక్షేమానికి ఎంతో కృషి చేస్తున్నారు. 24 గంటలు విద్యుత్ సరఫరా చేయడం దేశ చరిత్రలో నిలిచిపోతుంది. రైతు బాధలు తెలిసిన కేసీఆర్ ముఖ్యమంత్రిగా ఉండడం రాష్ట్ర ప్రజల అదృష్టం.

- శేఖర్, రైతు, మల్లేశ్వరం, పెంట్లవెల్లి మండలం

24గంటల కరెంటు హర్షణీయం..



తెలంగాణ ప్రభుత్వం రైతుకు 24 గంటల పాటు నిరంతరం విద్యుత్ సరఫరా చేయడం ఎంతో హర్షణీయం. ఇన్నాళ్లు కరెంటు సరిగా లేక ఎన్నో ఇబ్బందులు ఎదుర్కొన్నాం. కాల్వల ద్వారా నీళ్లు ఇవ్వడమే కాకుండా చెరువు, కుంటలను నింపి సాగుపై భరోసా కల్పించారు. సీఎం కేసీఆర్‌కు రుణపడి ఉంటాం.

- నర్సింహా, రైతు, అనంతవరం, బల్మూరు మండలం

గత ప్రభుత్వాలు పట్టించుకోలేదు..



గత ప్రభుత్వాలు ఏనాడు కూడా రైతుల కష్టాలను పట్టించుకోలేదు. రైతుల కష్టాలు తెలిసిన సీఎం కేసీఆర్ రైతుల అభివృద్ధికి ఎంతో కృషి చేస్తున్నారు. 24 గంటల పాటు విద్యుత్‌ను సరఫరా చేయడం ఎంతో అభినందనీయం.

- రాజశేఖర్‌రావు, రైతు, కొండనాగుల, బల్మూరు మండలం

మా కష్టాలు తీర్చారు..



కరెంటు కోసం అష్టకష్టాలు పడుతున్న తమను కరెంటు కష్టాల నుంచి సీఎం కేసీఆర్ దూరం చేశారు. పంటలను కాపాడుకునేందుకు రాత్రి వేళల్లో పొలాలకు వెళ్లి చలికి, విషసర్పాల బారిన పడి ఎందరో రైతులు మృతిచెందారు. రైతుల కష్టాలు తెలుసుకొని 24 గంటలు కరెంటు సరఫరా చేసిన ముఖ్య మంత్రి కేసీఆర్‌కు ఎల్లప్పుడూ రుణపడి ఉంటాం.

- ఎర్రమోని లింగమయ్య, రైతు, లింగోటం, అచ్చంపేట మండలం

మాట నిలబెట్టకున్న సీఎం..



ముఖ్యమంత్రి కేసీఆర్ ఎన్నికల మెనిఫెస్టోలో ఇచ్చిన మాట ప్రకారం రైతులకు 24 గంటల విద్యుత్ అందిస్తానని చెప్పి అమలు చేసిన ఘనత ముఖ్యమంత్రి కేసీఆర్‌కుకే దక్కుతుంది. దేశంలో ఎక్కడా లేనివిధంగా 24 గంటలు కరెంట్ ఇవ్వడం చారిత్రాత్మకమైనది.

- రాములు, రైతు జిల్లెల, కల్వకుర్తి మండలం

24 గంటల కరెంట్ హర్షణీయం..



ప్రభుత్వం వ్యవసాయానికి 24 గంటల నిరంతర కరెంట్ ఇవ్వడం హర్షణీయం. ఇన్నాళ్లు ఎన్నో కష్టాలు ఎదుర్కొన్నాం. ఇప్పుడు ఎప్పుడైనా పొలం వద్దకు వెళ్లి నీళ్లు పారించుకోవచ్చు. నిరంతరం విద్యుత్ అందించాలని నిర్ణయం తీసుకున్న సీఎం కేసీఆర్‌కు కృతజ్ఞతలు.

- బిట్ల ధర్మారెడ్డి, రైతు, మర్రిపల్లి, చారకొండ మండలం

రైతు పక్షపాతి సీఎం కేసీఆర్..



ముఖ్యమంత్రి కేసీఆర్ రైతు పక్షపాతి. దేశంలో ఎక్కడా లేని విధంగా వ్యవసాయానికి 24 గంటల కరెంట్ సరఫరా చారిత్రత్మకం. విద్యుత్ సరఫరాతో వ్యవసాయాన్ని సుసంపన్నం చేశారు. రైతుల సక్షేమాభివృద్ధే సీఎం ప్రధాన లక్ష్యం. ప్రభుత్వానికి తెలంగాణ రైతాంగం రుణపడి ఉంటుంది.

- నారాయణ, రైతు సమన్వయ సమితి కన్వీనర్, చెర్కూర్, వెల్దండ మండలం

సీఎం కేసీఆర్ చిత్రపటానికి పాలాభిషేకం

అచ్చంపేట, నమస్తే తెలంగాణ : ప్రభుత్వం వ్యవసాయానికి నిరంతరం 24 గంటల కరెంటు ఇవ్వడంపై రైతులు హర్షం వ్యక్తం చేశారు. అచ్చంపేట మండలంలోని సింగారం గ్రామానికి చెందిన రైతులు సీఎం కేసిఆర్, ఎమ్మెల్యే బాలరాజు చిత్రపటాలకు పాలభిషేకం చేశారు. కార్యక్రమంలో గ్రామ రైతు సమన్వయ సమితి కో ఆర్డినేటర్ అంజియాదవ్, రైతులు లక్ష్మయ్య, గాంస్య, తిరుపతయ్య పాల్గొన్నారు.

పదరలో..

మండల కేంద్రంలో సీఎం కేసీఆర్, ఎమ్మెల్యే గువ్వల బాలరాజు చిత్రపటాలకు స్థానిక వివేకానంద చౌరస్తా వద్ద రైతులు, టీఆర్ఎస్ నాయకులు పాలాభిషేకం చేశారు. కార్యక్రమంలో టీఆర్ఎస్ రైతు మండల అధ్యక్షుడు ముడిగ శంకర్ యాదవ్, మండల అధ్యక్షుడు రాంబాబు, గ్రామ అధ్యక్షుడు ముచ్చపోతు తిరుపతయ్య, నీలంరాజు తదితరులు పాల్గొన్నారు.



పదర : సీఎం కేసీఆర్ చిత్రపటానికి పాలాభిషేకం చేస్తున్న దృశ్యం

మహిళ అదృశ్యం


అదృశ్యమైన కవిత

కల్వకుర్తి రూరల్ : పట్టణంలోని ఇందిరానగర్ కాలనీకి చెందిన మహిళ గజ్జ కవిత గత నాలుగు రోజులుగా కనిపించడం లేదని ఆమె భర్త ఫిర్యాదు చేసినట్లు కల్వకుర్తి ఎస్సై రాఘవేందర్‌రెడ్డి మంగళవారం తెలిపారు. పట్టణంలోని ఇందిరానగర్ కాలనీకి చెందిన గజ్జ శేఖర్, కవితలు దంపతులు. కవిత గత నాలుగు రోజులుగా ఇంట్లో నుంచి వెళ్లి పోవడంతో ఆమె భర్త సమీప బంధువుల ఇళ్లలో వెతికినా ప్రయోజనం లేకపోవంతో పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేశాడు. ఈ మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్‌ఐ పేర్కొన్నారు.

పనులు వేగవంతం చేయండి



శ్రీవారి సముద్రం మినీ ట్యాంక్‌బండ్ పనులు పరిశీలిస్తున్న మంత్రి జూపల్లి కృష్ణారావు

- మినీ ట్యాంక్‌బండ్‌పై జాతీయ నేతల విగ్రహాలు ఏర్పాటు చేయాలి
- స్వామి వారి బ్రహ్మోత్సవాల్లోపు అన్ని ఏర్పాట్లు పూర్తి చేయాలి
- పంచాయతీరాజ్ శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు
- శ్రీవారి సముద్రం పనులు పరిశీలించిన మంత్రి

కొల్లాపూర్‌టౌన్ : సింగవట్నంలోని శ్రీవారి సముద్రం రిజర్వాయర్‌ను మినీ ట్యాంక్‌బండ్‌గా తీర్చి దిద్దేందుకు అన్ని విధాలా చర్యలు తీసుకోవాలని పంచాయతీరాజ్, పర్యాటక శాఖాధికారులను మంత్రి జూపల్లి కృష్ణారావు ఆదేశించారు. మంగళవారం ఉదయం శ్రీవారి సముద్రం వద్ద జరుగుతున్న మినీ ట్యాంక్‌బండ్ పనులను ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా సీసీ నిర్మాణ పనులు, స్టేజ్ థియేటర్, కాటేజీల నిర్మాణ పనులకు సంబంధించి తీసుకోవాల్సిన మార్పులపై అధికారులకు పలు సూచనలు చేశారు. అదే విధంగా ట్యాంక్‌బండ్‌పై మహాత్మాగాంధీ, అంబేద్కర్, జ్యోతిరావుపూలేతోపాటు తెలంగాణ తల్లి, ప్రొఫెసర్ జయశంకర్‌సార్ తదితర 20 విగ్రహాలు నెలకొల్పేందుకు వెంటనే మార్కౌట్ ఇచ్చి పది రోజుల్లోనే నెలకొల్పే విధంగా చర్యలు తీసుకోవాలని ఈఈ సుధాకర్‌రెడ్డికి సూచించారు. అదే విధంగా సింగోటం చౌరస్తా నుంచి కొల్లాపూర్ టౌన్ వరకు త్వరలో నిర్మాణం కాబోతున్న ఫోర్‌లైన్ రోడ్డు డివైడర్‌పై కొల్లాపూర్ నియోజకవర్గానికి ప్రాతినిధ్యం వహించి స్వర్గస్తులైన మాజీ ఎమ్మెల్యేల విగ్రహాలను నెలకొల్పేందుకు అవసరమైన చర్యలు తీసుకోవాలని మంత్రి జూపల్లి అధికారులను ఆదేశించారు. సింగవట్నం శ్రీవారి సముద్రం రిజర్వాయర్ కట్టపై 50 అడుగుల కొలతల్లో జాతి నేతల విగ్రహాలను నెలకొల్పి ప్లీనరీ, లైటింగ్ తదితర నిర్మాణాలను వెను వెంటనే చేపట్టాలని, లక్ష్మీనర్సింహస్వామి బ్రహ్మోత్సవాల ఆరంభం రోజే విగ్రహాల ఆవిష్కరణ కార్యక్రమాన్ని చేపట్టేందుకు వీలుగా పనులు చేపట్టాలని ఆదేశించారు. అనంతరం శ్రీవారి సముద్రం నుంచి పాదుగుల గుట్ట వద్ద గల వివిధ చిత్రాలను ఆయన పరిశీలించారు. శ్రీవారి సముద్రంలో పర్యాటకులు విహరించేందుకు గాను అవసరమైన లాంచీలను కూడా ఏర్పాటు చేసే దిశగా చర్యలు చేపడుతామని మంత్రి జూపల్లి పేర్కొన్నారు. అక్కడే ప్రజాప్రతినిధులు, అధికారులు, నాయకులతో ఆయన మాట్లాడుతూ సింగవట్నం శ్రీవారి సముద్రం రిజర్వాయర్‌ను పర్యాటక రంగ కేంద్రంగా అభివృద్ధి చేసేందుకు తీసుకోవాల్సిన చర్యలపై వాకబ్ చేశారు. అంతకు ముందు ఈఈ సుధాకర్‌రెడ్డి పట్టణంలోని ఎంజీకేఎల్‌ఐ అతిథి గృహంలో మంత్రిని కలిసి పూలబొకే అందజేసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు. ఆయన వెంట జడ్పీటీసీ హన్మంత్‌నాయక్, ఉమ్మడి మండలాధ్యక్షులు రాజేష్, నియోజకవర్గ ప్రత్యేకాధికారి కృష్ణయ్య, మంత్రి రాజకీయ కార్యదర్శి రాజశేఖర్‌రావు, టీఆర్‌ఎస్ నాయకులు రాజగోపాల్‌యాదవ్, సింగవట్నం గ్రామ నాయకులు లాలి, కృష్ణయ్య, మండల కో ఆప్షన్ మెంబర్ గౌస్, మాజీ ఎంపీటీసీ వేముల వెంకట్ పాల్గొన్నారు.



సమావేశంలో అధికారులతో మాట్లాడుతున్న కలెక్టర్ శ్రీధర్

ప్రతి శనివారం వాటరింగ్ డే

- నర్సరీలలో 1.46 కోట్ల మొక్కలను విత్తడానికి చర్యలు
- జిల్లా అధికారుల సమావేశంలో జిల్లా కలెక్టర్ శ్రీధర్

నాగర్‌కర్నూల్‌టౌన్ : హరితహారంలో నాటిన మొక్కలను సంరక్షించే కార్యక్రమంలో భాగంగా ప్రతి శనివారం మొక్కలకు నీరందించే వాటరింగ్ డే నిర్వహించాలని జిల్లా కలెక్టర్ శ్రీధర్ అధికారులను ఆదేశించారు. మంగళవారం క్యాంపు కార్యాలయంలో జిల్లా అధికారులతో తెలంగాణకు హరితహారం, గణతంత్ర దినోత్సవ నిర్వహణపై సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ హరితహారంలో నాటిన మొక్కలను బతికించ డానికి ప్రతి శనివారం విధిగా నీరు పోసే మాస్ కార్యక్రమం నిర్వహించాలని తెలిపారు. జిల్లాలో అన్ని డిగ్రీ, జూనియర్ కళాశాలలు, పాఠశాలల స్థాయి విద్యా సంస్థలు, ప్రభుత్వ కార్యాలయాలు, ప్రైవేట్ సంస్థల ఆధ్వర్యంలో నాటిన మొక్కలకు నీరందించే ఈ కార్యక్రమంలో భాగస్వాములు కావాలని ఆయన కో రారు. వచ్చే వానాకాలంలో హరితహారంలో 1. 35 కోట్ల మొక్కలను నాటనున్నందున అందుకు అనుగుణంగా నర్సరీలలో 1.46 కోట్ల మొక్కలను విత్త డానికి చర్యలు తీసుకోవాలన్నారు. వచ్చే వారం నిర్వహించే సమావేశంలో గ్రామం వారీగా, రోజు వారీగా ఎన్ని మొక్కలు నాటుతారో ప్రణాళికలు అందజేయాలని ఆదేశించారు. గొర్రెలకు ఆహారంగా ఉపయోగపడే తుమ్మ మొక్కలను 2.5 లక్షలు చెరువు గట్ల వెంట నాటడానికి ఇప్పటి నుండే ప్రణాళికలు సిద్ధం చేసుకోవాలన్నారు.

గణతంత్ర దినోత్సవానికి ఏర్పాట్లు

జనవరి 26న నిర్వహించే గణతంత్ర దినోత్సవానికి సంబంధిత శాఖలు అవసరమైన ఏర్పాట్లు చేసుకోవాలన్నారు. ఉద్యోగులకు అందించే ప్రశంసా పత్రాల విషయంలో కచ్చితంగా ప్రశంసా పూర్వకంగా విధులు నిర్వహించిన వారినే జనవరి 15 సిఫారసు చేయాలన్నారు. అదే విధంగా ప్రసంగానికి సంబంధించిన నివేదికలు అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలపై ఒక పేజీకి మించకుండా ముఖ్య ప్రణాళిక అధికారికి 7వ తేదీలోగా అందించాలని ఆదేశించారు. సమావేశంలో జేసీ సురేందర్‌కరణ్, డీఆర్‌డీవో సుధాకర్, డీఎఫ్‌వో జోజి, ఆయా శాఖల అధికారులు పాల్గొన్నారు.

ఈడీఎంను అభినందించిన కలెక్టర్

నాగర్‌కర్నూల్‌టౌన్ : నాగర్‌కర్నూల్ జిల్లా ఈ-డిస్ట్రిక్(ఈడీఎం) మేనేజర్ నరేష్‌ను కలెక్టర్ శ్రీధర్ మంగళవారం అభినందించారు. టీ-వాలెట్‌లో 100K digithon కార్యక్రమంలో భాగంగా నాగర్‌కర్నూల్ జిల్లాను తెలంగాణ రాష్ట్రంలో 5వ స్థానంలో నిలపడం పట్ల అభినందనీయమన్నారు. ఈ మేరకు గత శనివారం హైదరాబాద్‌లోని జెఎన్‌టీయూలో మీసేవ కమిషనర్ జీబీ వెం కటేష్‌రావు చేతుల మీదుగా ప్రశంసను అందుకున్నారు. టీ-వాలెట్ పట్ల విస్తృతంగా ప్రచారం చేసి ప్రజలకు అవగాహన కల్పించడం పట్ల చేసిన కృషికి ఈ అవార్డుకు ఎంపికైనట్లు నరేష్ తెలిపారు. ఈ సందర్భంగా నరేష్ మాట్లాడుతూ జిల్లా కలెక్టర్ ఆదేశానుసారం జిల్లాను ప్రథమ స్థానంలో నిలిపేందుకు కృషి చేస్తానన్నారు.

ప్రభుత్వ పాఠశాలల్లోనే మెరుగైన విద్య

- ఉపాధ్యాయులు అంకిత భావంతో పని చేయాలి
- పీఆర్‌టీయూ క్యాలెండర్ ఆవిష్కరణలో మంత్రి లక్ష్మారెడ్డి



పీఆర్‌టీయూటీఎస్ క్యాలెండర్ ఆవిష్కరిస్తున్న మంత్రి లక్ష్మారెడ్డి

ఊర్కొండ : గ్రామీణ ప్రాంత విద్యార్థులకు ప్రభుత్వ పాఠశాలల్లోనే మెరుగైన విద్య అందుతోందని రాష్ట్ర వైద్య, ఆరోగ్య శాఖ మంత్రి డాక్టర్ సీ లక్ష్మారెడ్డి అన్నారు. మండల రీసోర్స్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన పీఆర్‌టీయూటీఎస్ క్యాలెండర్లను విడుదల చేశారు. అంతకు ముందు కార్యాలయంలో నూతన సంవత్సరాన్ని పురస్కరించుకొని మంత్రి కేక్ కట్ చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ప్రజల భాగస్వామ్యంతో పాఠశాలను బలోపేతం చేయాలని, ఉపాధ్యాయులు అంకిత భా వంతో పనిచేసి ప్రభుత్వ పాఠశాలలపై నమ్మకాన్ని పెంచాలని సూచించారు. కార్యక్రమంలో డీఎస్పీ ఎస్‌సీ నాయక్, ఎంపీపీ దీపాగోపాల్‌రెడ్డి, జడ్పీటీసీ హైమావతి, తహసీల్దార్ రాంరెడ్డి, ఎంపీడీవో కుమారస్వామి, పీఆర్‌టీయూ రాష్ట్ర ఉపాధ్యక్షుడు శ్రావణ్, మండల అధ్యక్షుడు చంద్రశేఖ, జిల్లా ఉపాధ్యక్షుడు జోసెఫ్, మండల అసోసియేట్ అధ్యక్షుడు కిషన్‌రెడ్డి, మహిళా ఉపాధ్యక్షురాలు మాధవి, కార్యదర్శి ప్రవీణ్, నాయకులు సరళాభాయి, శ్రీదేవి, ప్రకాష్, సత్యనారాయణ, తావేటి నాయుడు, నబ్యానాయక్‌తోపాటు ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

టీఎస్ కాప్‌పై ప్రతి పోలీస్‌కు శిక్షణ

- ఆధునిక సాంకేతికతలో నేరాల అదుపు
- జిల్లా ఎస్పీ సన్‌ప్రీత్ సింగ్



తిమ్మాజిపేటలో ఎస్‌ఐలతో మాట్లాడుతున్న ఎస్పీ సన్‌ప్రీత్‌సింగ్

తిమ్మాజిపేట : నేరాల అదుపు కోసం నూతన సంవత్సరంలో రాష్ట్రం అమలు చేస్తున్న టీఎస్ కాప్‌పై జిల్లాలో ప్రతి పోలీస్‌కు శిక్షణ ఇవ్వనున్నట్లు జిల్లా ఎస్పీ సన్‌ప్రీత్ సింగ్ తెలిపారు. మంగళవారం మండల కేంద్రంలోని పోలీస్ స్టేషన్‌ను తనిఖీ చేసి ఆయన విలేకరులతో మాట్లాడారు. కాప్‌పై హోం గార్డ్‌తో సహా ప్రతి కానిస్టేబుల్‌కు శిక్షణ ఇస్తామన్నారు. దీంతో పాటు వారి ప్రతిభ ఆధారంగా విధులు కేటాయిస్తామన్నారు. నేరాల అదుపునకు సాంకేతిక పరిజ్ఞానాన్ని ఉపయోగించుకుంటామన్నారు. అవసరమైన ప్రతి చోట స్థానిక కమ్యూనిటీల సహకారంతో సీసీ కెమెరాలు ఏర్పాటు చేస్తామన్నారు. నేరాల అదుపు కోసం గ్రామస్తులకు అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తామని, ఈ మేరకు త్వరలోనే గ్రామసభలు ఏర్పా టు చేయనున్నట్లు వెల్లడించారు. జిల్లాలో శాంతి భద్రతలు పూర్తిగా అదుపులో ఉన్నాయని ఆయన వివరించారు. అనంతరం రికార్డులను పరిశీలించి సిబ్బందితో సమావేశం అయ్యాయి. ఈ సందర్భంగా ఆయన సిబ్బందిని ఉద్దేశించి మాట్లాడు తూ పోలీసులు ప్రజలతో మమేకం కావాలని, అప్పుడే నేరాల రేటు తగ్గిపోవడంతో పాటు పోలీసులకు ప్రజలు కూడా స హకరిస్తారని ఆయన వివరించారు. ఆయ న వెంట నాగర్‌కర్నూల్ సీఐ శ్రీనివాస్‌రెడ్డి, ఏఎస్‌ఐ వెంకటయ్య, హెడ్ కానిస్టేబుల్ నారాయణ తదితరులు ఉన్నారు.